


ఆంధ్ర సచిత్ర
23-4-71
40 పైసలు

రౌడీరాణీని మించిన
జయలలితను
జగత్ జెట్టీలను మించిన -
జగత్ కంత్రీలని

తప్పక చూడండి!





MRA ప్రొడక్షన్స్ వారి

జగత్ కంత్రీలు

నిర్మాత
కృష్ణవేణి

దర్శకత్వం
రామన్న

రమా ఫిల్మ్స్ ద్వారా

ఈస్ట్‌మన్ కలర్

"GEMS"

కథలు

9—4—71 పత్రికలో "నన్ను రక్షించండి" కథ బాగున్నది. రచయితగారికి మా ప నాయొక్క నమస్కారములు. జమునగారి ముఖచిత్రము బాగున్నది.

ఎం. బాబూరావు. [నవరంగపురము ఒరిస్సా]

*　　*　　*

ఈ వారం కథలు బాగున్నాయి. ముఖ్యంగా కళింకోట ప్రభాకర్‌దేవ్‌గారు వ్రాసిన ఉద్యోగ విన్యాసాలు కథ కొంత హ్యూమరస్‌గా సెటైరికల్‌గా వుంది. ఆయనకు నా అభినందనలు.

చెన్నాడ శ్రీనివాసరావు. [అరసపల్లి.]

*　　*　　*

శ్రీ తాతినేని వెంకట నరసింహారావుగారి డైనేమ్స్ ఈజ వుమన్ చదువుతున్నంత సేపూ చాలా ఆనందించాను. చివరకు వచ్చేసరికి అయ్యో అప్పుడే అయిపోయిందా. అనిపించింది.

మీ (పరబ్రహ్మములో ఉన్న) పత్రిక అభిమాని.

పి. ఎ. పి. ఆనంద్ [ఆల్వాయి, కేరళ.]

ఉత్తరాలు

సీరియల్

మీ పత్రికలో 'ముగ్గురు మూర్ఖులు' శీర్షిక ద్వారా భారతదేశానికి ఏకైక నాయకురాలైన ప్రధానమంత్రి ఇందిరాగాంధీనీ, ఆమె పార్టీనీ, ఆమె అభ్యుదయ విధానాలను విమర్శించి తెలుగు ప్రజానీకాన్ని ఆమెకు వ్యతిరేకంగా చేయతలచి విఫలము చెందిన 'ముగ్గురు మూర్ఖులు' అంటే పత్రికాధిపతి, సంపాదకుడు, మరియు మహేష్ గార్లకు సంతాపములు తెలుపుచున్నాను.

కంచా శ్రీనివాస్ [భిలాయి]

వ్యాసాలు

శ్రీ పిలకా గణపతిశాస్త్రిగారు స్థానంవారి గూర్చి రాసిన చిన్న వ్యాసంలోని పలుకులు. శ్రీ స్థానం నరసింహారావుగారినినేను ఎప్పటినించో చూడాలనుకుంటున్నాను. ఆ కోరిక నెరవేరకుండానే ఆయన అస్తమించారు. ఈ వార్త విన్న నాడు నేను చాలా బాధపడ్డాను. మనిషిని చూడకుండానే, కేవలము ఆయన నటించిన నాటకాలను మాత్రమే విన్న నావంటి ప్రేక్షకులకే యిలా వుంటే యిక ఆయనను చూసినవారు, స్నేహితులు యింకెంత బాధపడ్డారో ననిపించింది. రేడియోలో ఆయన నటించిన వివిధ నాటకాలను నేను విన్నాను. విన్నప్పుడల్లా స్థానంవారింత చక్కని నటులా? ఎంతటి వాక్పటిమ, అనుకునే దానిని. ఆయన స్త్రీ పాత్రలు వేసి పేరుపొందారని, స్త్రీ పాత్రలు బాగా వేసేవారని విన్నప్పుడల్లా ఒకసారి స్వయంగా ఆ నాటకం చూసే అవకాశం లభిస్తే బాగుండుననుకునే దానిని. ఆంధ్రదేశం ఒక అమూల్య నటుడ్ని కోల్పోయింది.

కుమారి పి. లక్ష్మి, (శ్రీకాకుళం.)


సినిమా బ్యాలట్

శ్రీ ఎన్. టి. రామారావు సినీ బాలట్‌నుండి పోయిన సంవత్సరము విరమించుకొన్నట్లు ప్రకటించారు. ఇక మిగిలింది ప్రేక్షకుల దృష్టిలో ఉత్తమనటుడు ఎ. ఎన్. ఆర్. మాత్రమే. మిగిలిన నటులు మనవారికి నటులుగా గుర్తింపే లేదు. ఎన్. టి. ఆర్., ఎ. ఎన్. ఆర్.లు సమవుజ్జీలు, కనుకనే భారత ప్రభుత్వం ఇద్దరినీ ఒకేసారి పద్మశ్రీ బిరుదుతో సత్కరిం


కె.సి.పి. & దుర్గా సిమెంట్‌లో గట్టితనం, భద్రత మరియు స్థిరత్వం ఉన్నవి

గట్టితనం, భద్రత, స్థిరత్వం, భౌతికంగా:

సిమెంట్ రంగుకూ, బలానికీ, ఎట్టి సంబంధములేదు. శ్వేత వర్ణం సిమెంట్ గట్టితనంలో మిగతావాటివంటిదే, ఇంకొక లాభంకూడా వున్నది. శ్వేతవర్ణం సిమెంట్‌ను కల్తీచేయడం కష్టం తగినంతకంటె ఎక్కువ ఇసుక కలపడంకూడా సాధ్యంకాదు.



కొత్తగూడెం



ఉచిత సాంకేతిక సలహాలకు క్రిందివారిని సంప్రదించండి
ది సిమెంట్ సర్వీసెస్ బ్యూరో, "ది గ్రోవ్" మదరాసు-18



ది కె. సి. పి. లిమిటెడ్

38, మౌంట్ రోడ్డు, మదరాసు-6.

ది ఆంధ్రా సిమెంట్ కంపెనీ లిమిటెడ్

సేల్స్ ఆఫీసు, విజయవాడ.

ప్రశ్నావళి' శీర్షికకి ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి.' ఆంధ్ర సచిత్ర వార పత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుతున్నాము.— సం॥

ఉత్తరాలు

చినది. ఈ సం. మీారు నిర్వహించే బాలెట్‌లో వీరిది కనీ మినహాయింపు చేయవలసినదిగా కోరు చున్నాము. మిగిలిన వారిలోనే ఉత్తమ నటుణ్ణి ప్రేక్షకులము, పాఠకులమూ అయిన మేము ఎన్నుకొంటాము.

ముఖ్య గమనిక:—మన చిత్రరంగానికి నాయకునితో పాటు ప్రతినాయకుని (విలన్) కూడా ఎన్నుకొనేటట్లు చూడవలసినదిగా కోరుచున్నాము.

పాఠకుల సలహాలకు ప్రాతినిధ్యమిచ్చే మన పత్రిక ఈ సలహాను అనుగ్రహిస్తుందని నమ్ముచున్నాను.

—డి. జె. విల్సన్, (భీమవరం)

* * *

ఈ వారం వెలువడిన 'వినాయకుని' ముఖచిత్రముగల ఆంధ్రసచిత్ర వారపత్రికలోని 'సినీబ్యాలెట్' శీర్షిక చదివిన తరువాత యీ ఉత్తరం మీాకు వ్రాయవలసి వచ్చింది. పద్మశ్రీ రామారావు సంవత్సరము క్రితం తాను యిచ్చిన పత్రికా విలేఖరుల ప్రకటనలో తాను ఏ బ్యాలెట్‌లో పాల్గొనడం లేదని ప్రకటించారు. అటువంటప్పుడు చాలా మంది పాఠకులు కూడా శ్రీ రామారావు పేరును వ్రాయడం మానేసారు. కారణం పత్రికా ప్రకటనే. అట్టాగైతే రామారావు పేరు బ్యాలెట్‌లోనుంచుతూ మీారు అలా ప్రకటించడం బాగాలేదు. రామారావు పేరున వచ్చినవి కాన్సెల్ చెయ్యవలసినది. కాబట్టి యీ ఉత్తరం ప్రకటించినా మంచిదే. ప్రకటించక పోయిన ఫర్వాలేదు.

నేమాన సత్యసూర్య కృష్ణారావు, [ఆముదాలవలస]

గమనిక

ఈ సంచిక 35 వ పేజీలోని ఆడదాని ఆకర్షణ వ్యాసం. 'ఆయనగారు' శీర్షిక కింద శ్రీమతి కె. రామలక్ష్మి రాసినది. పాఠకులు గమనించ కోరుతున్నాము—సం. ●

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం 23-4-'71
శ్రీవిరోధికృన్నామసం॥ చైత్రమాసం బ॥ త్రయోదశి

సంపుటము : 64 సంచిక : 33

స్థాపితము
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1.


విడి ప్రతి వెల 40 పైసలు


పోస్టుద్వారా

సంవత్సర చందా	26·00
6 మాసముల చందా	13·00
3 మాసముల చందా	6·50


విషయానుక్రమణిక

ముఖచిత్రం:
'ప్రేమనగర్' లో నాగేశ్వరరావు


గుజరాత్ మంత్రి వర్గం
సంస్థా కాంగ్రెస్
క్రొత్త కాంగ్రెస్
తిరిగి యథాస్థానానికి.


అడుసులో అడుగు


సంస్థా కాంగ్రెస్ పునర్వ్యవస్థీకరణ సమస్య
కొండపైకి బండ నెక్కించే యత్నం
ఎన్నికల తర్వాత పరిస్థితి


అతన్ని పడగొట్టు
పైలట్ ప్రాజెక్టు
OOMMEN


నిరుద్యోగ సమస్య

ప్రత్యేక రాష్ట్రసాధన – ప్రజాసమితి విధానం

తెలంగాణా సమస్య నిరంతర రహస్యంగా తయారవుతున్నట్లుంది. అసలీ సమస్య అంటూ ఉన్నట్టా? లేనట్టా? ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డిగారికి సంబంధించినంత మటుకైతే ఈ సమస్య లేనేలేదు. రెండేళ్ళనాటి పరిస్థితి ఈనాడు లేదు. తెలంగాణా అదనపు నిధులు, ఉద్యోగుల సమస్యలు, అభ్యున్నతి మొదలైన వాటి గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకున్నాయి. ఇంకా తెలంగాణా సమస్య ఏమిటో నాకు తెలియదు అని బ్రహ్మానందరెడ్డి గారన్నారు. అంతేకాకుండా ఎన్నికల్లో కొన్నిసీట్లు గెలుచుకున్నంత మాత్రాన ప్రత్యేక రాష్ట్రం ఇస్తారా అని అడుగుతున్నారు. పైగా ప్రజాసమితికి వ్యతిరేకంగా 54 శాతం ఓట్లు పడ్డాయని కూడా ఆయన చెప్పారు.


తాజా ఢిల్లీలో వారంరోజులు వుండివచ్చిన తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షుడు జె. చొక్కారావుగారు మాత్రం ప్రధానమంత్రి, తెలంగాణా సమస్యకు పరిష్కారాన్ని కనుక్కోవాలని ఈ విషయాన్ని పూర్తిగా ఆమెకే వదిలి వేయాలని చెబుతున్నారు.

పలువురి అసంతృప్తి

రానురాను తెలంగాణా ప్రజాసమితిలో కూడా ప్రధానమంత్రికే విషయాన్ని ఎందుకు వదలి వేయకూడదన్న జిజ్ఞాస కలుగుతున్నట్లు కనిపిస్తున్నది. ఈ మాస ఆరంభంలో జరిగిన తెలంగాణా ప్రజాసమితి చేసిన తీర్మానం పలువురు కార్యకర్తల్లో అసంతృప్తి కలిగించింది. అసంతృప్తితో రాజీనామా చేసింది. ఇద్దరే— అంజయ్య, ఎం.ఎల్.ఎ., శ్రీ టి. గోవిందసింగ్ ఎం.ఎల్.సి. ప్రత్యేకరాష్ట్రం నిర్మాణాన్ని చిత్తశుద్ధితో సాధించుకోవాలన్నట్లయితే వెంటనే ఆందోళన కోసం తక్షణం కార్యక్రమాన్ని రూపొందించాలి. లేదా తగిన పరిష్కారం కనుగొని అమలు చేయమని ప్రధానమంత్రిని అర్థించాలనేది ప్రజాసమితి నుంచి రాజీనామా చేస్తూ వీరు చేసిన పత్రికా ప్రకటన సారాంశం.

ప్రజాసమితి మహాసభ చేసిన తీర్మానంలో తమ ఏకైక కోరికైన ప్రత్యేకరాష్ట్ర నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోతే మళ్ళీ ప్రత్యక్ష చర్యకు పోరాటానికి పూనుకొనవలసి ఉంటుందన్న బెదిరింపు లేక హెచ్చరిక ఉన్నప్పటికీ, ప్రజాసమితి నాయకత్వం, ఒక విధంగా ప్రజాస్వామ్య పద్ధతి ద్వారా— అంటే వచ్చే సంవత్సరం రాష్ట్ర శాసనసభకు జరగబోయే ఎన్నికల్లో కూడా పాల్గొని తగు సంఖ్యలో స్థానాల నాక్రమించుకొని, తమ వాంఛను మన్నించి తీరవలసిన పరిస్థితిని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు కలిగించే విధానానికి అంటిపెట్టుకొని ఉన్నట్లుగా కనిపిస్తున్నది. పోరాటంలో కార్యకర్తలుగా రంగంలో దూకినవారికి ఈ విధానం సంతృప్తికరంగా ఉండజాలదు. లేదు కూడాను. కాగా రాష్ట్ర వ్యవస్థలో మార్పులు సత్వరంగా కలుగకపోయినా, ప్రజాసమితి కార్యకర్తలకు చేతినిండా పని చూపకపోయినా ప్రజాసమితి క్రమేపి బలహీన పడవచ్చును.

అధికార కాంగ్రెసు రాష్ట్ర నాయకత్వంలో కూడా ఇలాంటి ఆలోచనే ఉన్నది. కాంగ్రెసువాదుల



దేశోద్ధారకుని 33వ వర్ధంతి 7–4–71న హైదరాబాద్‌లో జరిగింది. (ఎడమనుంచి కుడికి కూర్చున్నవారు) శ్రీయుతులు గొల్లపూడి వెంకటరామశాస్త్రి, ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, డాక్టర్ రావాడ సత్యనారాయణ, డాక్టర్ రాయప్రోలు సుబ్బారావు, గార్లను ఈ చిత్రంలో చూడవచ్చు; శ్రీ పి. సి. ఆర్. శర్మ (నిలబడినవారు) స్వాగతం చెబుతున్నారు.

ధైర్యంగా ప్రజల్లోకి చొచ్చుకొనిపోయి పని చేస్తే విజయం మనదే నన్న ధీమా వారిలో కనిపిస్తున్నది. కాని ఈ ఆత్మవిశ్వాసం తెలంగాణా అధికారకాంగ్రెసు వాదులలో అంతగా కనిపించడంలేదు. అందుకే బ్రహ్మానందరెడ్డిగారు చెప్పినంత గట్టిగా తెలంగాణా సమస్యఅంటూ ఏదీలేదని వారు చెప్పలేక పోతున్నారు. చొక్కారావుగారు కూడా ప్రధాన మంత్రికి విషయాన్ని వదిలివేయాలనడంలో ఉద్దేశం తెలంగాణా సమస్యను ఏదోవిధంగా పరిష్కరించాలని ప్రజలకు చెప్పగలిగే స్థితిలో ఉండాలనే.

ప్రధానమంత్రి కూడా ఆంధ్ర, తెలంగాణా నాయకులు ఉభయులకు అంగీకార యోగ్యమైన ప్రాతిపదిక కోసం అన్వేషిస్తున్నారని తెలుస్తున్నది. ఆమె ప్రతిపాదించబోయే ప్రతిపాదనలకు ఉభయులూ సమ్మతిస్తారని నమ్మకం కలిగినప్పుడే ఆమె జోక్యం చేసుకొనవచ్చును. కాని కొంత కాలమైన తరువాత ప్రధాని చొరవతీసుకుంటే ఆంధ్ర, తెలంగాణా నాయకులు ఉభయులు దారికిరావచ్చును.

విద్యావంతుల దృక్పథం

సమస్య అంటూ ఏది లేదని అనుకున్నంతమాత్రాన సమస్యలు మటుమాయం కావుకదా. తెలంగాణాలో నూటికి నూరుమంది ప్రత్యేక రాష్ట్రాన్ని కోరు తున్నారా లేదా అనేది వివాదాస్పదమైన విషయం కావచ్చును. కాని ఈ ప్రాంతపు ప్రజల్లో, ముఖ్యంగా విద్యావంతుల్లో ప్రస్తుత వ్యవస్థపట్ల, అసంతృప్తి వున్నమాట అందరూ అంగీకరించి నట్టిదే. ప్రశాంతత ఏర్పడిన తరువాత కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వాన్ని తెలంగాణాకు ఇస్తామని కాంగ్రెసు అగ్రనాయకుల సమక్షంలో పార్టీ తీర్మానించిన మాట కూడా నిజమే. అవసరమైన రాజకీయ మార్పులను ముఖ్యమంత్రి తనతో సంప్రదించి చేస్తారని 1969 ఏప్రిలులో ప్రధానమంత్రి ప్రకటించిన మాటకూడా నిజమే. వీటిని విస్మరించి, అంకెలు లేక కొని వోట్లసహాయంతో ప్రజాభిప్రాయాన్ని నిరాదరించడం వల్ల, విభేదాలు, పరస్పరానుమానాలు అపనమ్మకాలు ఇంకా పెచ్చుతాయి కాని తగ్గవు. అందుకని సమైక్య రాష్ట్ర ప్రతిపత్తికి భంగం వాటిల్లకుండా తెలంగాణా ప్రజలను, వారిలో సచేతనులైన వారిని సంతృప్తి పరచడానికి వీలుంటుందేమో ప్రధానమంత్రి యత్నించడం తెలుగు ప్రజలందరికీ సంక్షేమదాయక మవుతుంది.

సాంస్కృతిక ప్రదర్శనలు

క్రితం సంవత్సరం స్థానిక అమెరికన్ సాంస్కృతిక కేంద్రాన్ని భారత ప్రభుత్వ నిర్ణయాన్ననుసరించి మూసి వేశారు. ఒకప్పుడు చక్కని గ్రంథాలయం తోను, నెలకొకసారియైనా జరిగే సాంస్కృతిక వైజ్ఞానిక కార్యకలాపాలతో అలరారుతూండే ఈ భవనంలో ఇప్పుడొక సౌత్ ఇండియన్ హోటల్ వెలిసింది. ఇప్పుడు కూడా అక్కడికి జనం వస్తూనే ఉన్నారు. అప్పుడు విజ్ఞాన తృష్ణ తీర్చుకోవడానికి వస్తే ఇప్పుడు క్షుద్బాధను తీర్చుకోవడానికి వస్తున్నారు. అమెరికన్ కల్చరల్ సెంటర్ మూత పడిన తరువాత ప్రాక్ ప్రతీచి సాంస్కృతికావగాహనకు గట్టి కృషి చేస్తున్న సంస్థ మాక్స్ ముల్లర్ భవన్. ఈ భవన్ ఇటీవల అల్ కాజీ దర్శకత్వం క్రింద భారత నాట్య విద్యాలయం (ఢిల్లీ) విద్యార్థులు ఉర్దూ నాటకాలను రవీంద్ర భారతిలో ప్రదర్శించారు. ఈ నాటకాలు ప్రసిద్ధ జర్మన్ రచయిత నాటకాలకు ఉర్దూ అనువాదాలు. స్థానిక ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో కలిసి భారతీయ

(58 వ పేజీ చూడండి)



ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు దేశోద్ధారకుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించినప్పటి ఫోటో

దేశోద్ధారకుని 33 వ వర్ధంతి

దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారి 33 వ పుణ్యవర్ధంతి ఏప్రిల్ 7 వ తేదీన మదరాసు, విజయవాడ, హైదరాబాదు ఆంధ్రపత్రిక కార్యాలయాలలో జరిగింది. మదరాసు, విజయవాడ కార్యాలయాలలో సంపాదకీయ బృందం, కార్యాలయ సిబ్బంది పంతులుగారి చిత్రపటములను పుష్పమాలలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో అంజలి ఘటించారు.

హైదరాబాదు కార్యాలయంలో జరిగిన సభలో ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు దేశోద్ధారకుని చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. పలువురు అధికారులు, అనధికార ప్రముఖులు, శాసనసభ్యులు సభకు హాజరైనారు.

విజయవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సభలో దేశోద్ధారకునికి ప్రముఖులు జోహార్లర్పించారు.

సమైక్యత అంటే అర్థం ఏమిటి?

'తెలంగాణా ఉద్యమం మొదలయి ఇప్పటికి రెండు సంవత్సరాలు దాటింది. ఎంతో బీభత్సం తర్వాత కొంత ప్రశాంతమయిన పరిస్థితి ఏర్పడినప్పటికీ ఇటీవల జరిగిన ఎన్నికలలో శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన్ని స్వీకరించిన కొత్త కాంగ్రెసుతో పోటీ చేసిన తెలంగాణా ప్రజా సమితి పెద్ద విజయాన్నే సాధించినదని అందరూ అంగీకరిస్తున్నారు.

ఈ క్రింది వ్యాసం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు తెలంగాణా సమస్య అసలు ప్రస్తుతం లేదు. అని చేసిన ప్రకటన ముందురాసినది. —[సం.]

తెలంగాణా ఉద్యమం 1969 లో ప్రారంభమయ్యాక ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని గమనార్హమైన మార్పులు జరిగాయి. ఇవి ప్రధానంగా సాంఘిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో అని చెప్పవచ్చు.

ఈనాడు సమైక్యత, వేర్పాటు వాదాలపై ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో రెండింటిలోనూ ప్రజలు చీలిపోయారు. ఏ వాదం కోసంగాని మరొకరిని బలిపెట్టడం జరిగితే ఆ వాదంలోని ఔచిత్యశుద్ధికి న్యాయం చేకూరదు. సమైక్యత కావాలని అనుకొంటే రాజకీయంగా జరిగిన కొన్ని లోటుపాట్లు, పొరపాట్లు ప్రమాదాల ఫలితాలకు ఆంధ్ర ప్రాంతీయుల భవిష్యత్తుకు విఘాతం చేయడం అన్యాయమే అవుతుంది. అలానే సమైక్యతకోసమని ఇటు తెలంగాణా ప్రాంతీయులకు అన్యాయం చేసినా సహించరానిదే అవుతుంది. పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ ఈనాడు సామాన్య తెలుగు పౌరుడు ప్రశ్నించే ప్రశ్నకు సమాధానం దొరకడంలేదు. ఆ ప్రశ్న, 'సమైక్యత అంటే అర్థం ఏమిటి?' అని.

తెలంగాణా ఉద్యమం ఇలా తీవ్రతరం అవుతుందని గాని, పరిస్థితులు విషమంగా పరిణమించి వేర్పాటు వాదానికి నాంది పలుకుతాయని గాని, ఎవరూ మొదట్లో ఊహించియుండక పోవచ్చు. ఇది రాజకీయంగా జరిగిన ఒక ఎత్తుగడే కావచ్చు. తెలంగాణా ప్రాంతీయులు ముఖ్యంగా విద్యార్థులు ఆర్థిక, ఉద్యోగ అవకాశాలకోసమే ఉద్యమం ప్రారంభించారు. ఇది జగమెరిగిన సత్యం. ఆతర్వాత రాజకీయాలు దాని విషమ పరిణామాలు ఇందులో చోటు చేసుకున్నాయి. ఇదీ అందరూ అంగీకరించిన సత్యమే. అయితే చరిత్రలో జరగాల్సింది జరిగిపోయింది. సాంఘికంగా తెలుగుల చరిత్ర వెన్నుపోటుకు గురి అయింది. దీనికి కారణం వేరెవ్వరో అని చెప్పనక్కరలేదు. మనవారే మనవారిని హత్య గావించుకొన్నారు. ప్రాంతీయ ద్వేషం విషపునాగై బుసలు కొట్టింది. ఇరు ప్రాంతీయులలోను నిగూఢమైన అనుమానాస్పదాలు అంతులేని స్థానాన్ని అలముకొన్నాయి. ఏర్పడిన సంబంధాలు తెగతెంపులదాకా విషమించాయి. అప్పుడప్పుడే అతుక్కొంటున్న సాంఘిక సంబంధాలు విడిపోయాయి. ఈ సంబంధాలంటే పెద్ద నాయకులలో ఏర్పడినటువంటివి మటుకు కావు. నాయకులువేసే ఎత్తుల ప్రభావాలు, సామాన్య ప్రజలపై పని చేస్తాయి. ఇది ఈ దేశంలో ఎప్పుడూ జరుగుతూన్న సత్యమే. శ్రీ చెన్నారెడ్డి, శ్రీ బాపూజీ, శ్రీ కె. వి. నరసింగరావు తదితర ప్రముఖులు పలువురు పెట్టుకున్న సాంఘిక సంబంధాలు ఎప్పుడూ దెబ్బతినవు. ప్రాంతాలు విడిపోయినా కలసి ఉన్నా ఈ నాయకులకు ఎలాంటి అలసట ఉండదు గాని దెబ్బ తినేది సామాన్య కుటుంబాలు. ఉద్రేకాలు, ఉన్మాదాలు పెచ్చేది సామాన్యుల హృదయాలలో. నాయకులనేవారు ఈనాడు కసురుకొని కళ్ళెర్ర చేసుకొని, భుజాలమీద చేయి వేసుకొని ఒక్క విస్తట్లో తింటారు, ఒక్క పక్కలో పడుకుంటారు. అది వారు నడిపే రాజకీయాల ఆటపాటలలో ఆనందం— కాని ఒక్క జాతియొక్క సామాన్యులలో కలిగిన భావాలు అంత త్వరగా సమసిపోవు. అదే మనదేశంలో రాజుల కాలంనుంచి ఈనాటి రాజకీయాలదాకా జరుగుతున్న అన్యాయాలు, జాతిలో కలుగుతున్న వైషమ్యాలకు కారణం. లేకుంటే మ్లేచ్ఛులు, తెల్లవారు మననింతకాలం బానిసలు చేసియుండరు ఇలా ఈనాడు తెలంగాణా ఆంధ్ర ప్రాంతీయులలో జరిగిన సాంఘిక సంబంధాల విఘాతం సవరింపబడేదేనా? ఒక జాతివాడు అదే జాతివాణ్ణి హీనాతిహీనంగా చూస్తున్న తరుణంలో సమైక్యం అని ఎవరిని లాలిస్తారు? ఈనాడు తెలంగాణా ప్రాంతంలో ఉన్న ఏ ఆంధ్రుడైనా సరే ధైర్యంగా తలెత్తుకు తిరుగగలుగుతున్నాడా? రెండవ తరగతి పౌరునిగా సమైక్యత అనే ముసుగుక్రింద ఎంతకాలం భరిస్తాడు, ఇందులో అర్థమేమిటి?

తెలుగువాడు మొదటినుంచి మోసపోయాడు. అప్పుడు మద్రాసులో ఉమ్మడి రాష్ట్రంగా ఉండినప్పుడు సంపద అక్కడ కేంద్రీకృతంచేసి చివరకు తడిబట్టతో గొంతు కోయించుకోవాల్సి వచ్చింది.

ఈనాడూ అంతే! తన స్వంతజాతివాడి ద్వారానే అవహేళన పొందుతున్నాడు. ఇప్పుడు హైదరాబాదులో సంపద కేంద్రీకృతం అయ్యాక తిరిగి రెండోసారి మోసపోయ్యాడు. పాపం! పిచ్చివాడు మన తెలుగువాడు. సమైక్యంతనే ముసుగుక్రింద చీకట్లో తారట్లాడవలసి వచ్చింది, తెలుగువాడికి. ఆర్థికంగా లాభం జరిగింది ఎవరికి? ఏ ప్రాంతంలో ఎక్కువ పరిశ్రమలు ఉన్నాయి? మొత్తం ఆంధ్రదేశంలో ఉన్నన్ని పరిశ్రమలలో ఐదురెట్లు ఒక భాగ్యనగరంలోనే ఉన్నాయి కదా! ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత రాజధాని నగర పరిసర ప్రాంతాలలో ప్రయివేటు పబ్లిక్ రంగాలలో పరిశ్రమల పెట్టుబడి 150 కోట్ల రూపాయలు, ఆంధ్ర ప్రాంతంలో పారిశ్రామిక పెట్టుబడి 18 కోట్లు మాత్రమే. ఈ పారిశ్రామిక వాడలలో తెలంగాణీయులకు లభించిన ఉద్యోగావకాశాలు 87. 5 శాతం అయితే ఆంధ్ర ప్రాంతీయులకు లభించినవి 12. 5 శాతం. ఇందులో సమైక్యత సాధించామనడానికి ఆస్కారమెక్కడిది? పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం కూడా ఉద్యోగావకాశాలు కేవలం జనాభా నిష్పత్తిలో

ఇవ్వాలని ఉంది కాని ఆ ఒప్పందానికి ఇక్కడ న్యాయం చేకూరిందా? ఆంధ్ర ప్రాంతీయులు జంటనగరాలలో పెట్టిన పెట్టుబడి ౨౫ కోట్ల రూపాయలు. ఇందువల్ల ఆ ప్రాంతీయులకు లభించిన దేమిటి? ఇలా లెక్కలవారీగా చూస్తే కూడా పారిశ్రామికాభివృద్ధి కేవలం భాగ్య నగరం, రాజధానీమిషతో, పెద్ద రాష్ట్రమనే దృష్టితో పారిశ్రామిక కేంద్రమయింది. దాదాపుగా మూడులక్షల మంది పైచిలుకు వారికి ఉపాధికల్పన గావించింది. కాని ఇలాంటి ఉపాధి కల్పనావకాశం ఆంధ్ర ప్రాంతీయులకు జరుగలేదు. సమైక్యం అనేది పీటర్‌ను దోచి పాల్‌కు పంచడంఅనే ఆంగ్ల సామెతలాగా మటుకు కాకూడదు. ఈనాడు రాజధాని నగరంలోనూ, తెలంగాణా ప్రాంతంలోని ఆంధ్రప్రాంతీయుల అగచాట్లు చాలా దారుణంగా ఉన్నాయి. నిశితంగా పరిశీలిస్తే రాజ్యాంగం యొక్క 16 వ సెక్షన్‌ప్రకారం జన్మస్థాన, నివాసస్థాన వివక్షత ఉండరాదు. రాజ్యాంగంలో 16(3) సెక్షన్‌ప్రకారం ఒకరాష్ట్రం మొత్తంమీద నివాసస్థానం జన్మస్థానం అంగీకరించాలి గాని ఒక రాష్ట్రంలోనే ఒక భాగానికి లన్వయించదు. 16 వ సెక్షన్ ప్రాథమిక హక్కులకు సంబంధించినందువల్ల ఈ సూత్రాలను రాజ్యాంగంలో సవరించడానికి వీలులేదు. ఈ కారణంగా రాజధానీ నగరంలో నున్న ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు విద్యాలయాలలో ప్రవేశార్హత కోల్పోవడం జరుగుతోంది. ఇటీవల రాష్ట్రహైకోర్టు ఇచ్చిన తీర్పు, రాష్ట్రప్రభుత్వం విద్యాసంస్థలకు జారీచేసిన ఉత్తర్వులమేరకు నివాసార్హత లేని వారికి ప్రవేశార్హత నిషేధించడమైంది. అలాంటపుడు సమైక్యత అవడంలో అర్థం గోచరంగాదు. ఇందులో కనీసం ఇతరులు (ఇక్కడ స్థిరపడదలచిన వారు ఎవరైనా సరే) కాకపోయినా ప్రభుత్వ (రాష్ట్ర, కేంద్ర) ఉద్యోగుల పిల్లలకు ఈనివాసార్హత సడలించివుంటే అర్థం ఉండేది.


సర్వీసులు ప్రాంతీయాకరణం చేయడం ప్రారంభమయింది. తెలంగాణా ప్రాంతంలోని నివాసార్హత లేనివారిని ఆయాపదవులు ఖాళీ చేయించడం జరిగింది. విద్యార్హతకు అదుపు లేని పరిస్థితులలో సమైక్యం అని ఎలా బుజ్జగిస్తారు?

ఇటీవల ఒక పత్రికా సమావేశంలో డా॥ మేల్కోటే సచివాలయం, విద్యుచ్ఛక్తి సంస్థ మొదలయిన సంస్థలలో ఉండవలసిన సంఖ్య కన్నా ఆంధ్రులే అధికంగా ఉన్నారని ఆరోపించారు. ఆయన ప్రశ్నలకు ప్రభుత్వం తరపున సమాధాన మివ్వలేదని కూడా అన్నారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన కొన్ని లెక్కలు భిన్నంగా ఉన్నాయి.

	తెలంగాణా—ఆంధ్ర
ఐ. ఏ. ఎస్. అధికారులు	46 — 61
సెలెక్షన్ లిస్టు	11 — 12
పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు	2 — 1
హైకోర్టు న్యాయమూర్తులు	7 — 13
ప్రభుత్వశాఖల అధిపతులు	43 — 28
రెవిన్యూబోర్డు సభ్యులు	3 — 2

తెలంగాణా సిబ్బంది కష్టనిష్ఠూరాలు చూసేందుకు అదనపు కార్యదర్శి ఒకరు ఉన్నారు. తెలంగాణా నాన్‌గెజిటెడ్ ఉద్యో





అమెరికా అధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్ కుమార్తె కుమారి ట్రిసియానిక్సన్‌కి న్యూయార్కు నగరానికి చెందిన శ్రీ హోవార్డ్ కాక్స్ కుమారుడు శ్రీ ఎడ్వర్డ్ ఫించ్‌కాక్స్‌కి జూన్ 5 వ తేదీన వాషింగ్టన్‌లోని వైట్‌హౌస్‌లో వివాహం జరుగుతుంది. మార్చి 16 వ తేదీన కాబోయే దంపతు లిరువురూ ఫొటోగ్రాఫర్లని తమ చిత్రాలు తీయడానికి అనుమతించారు. అనంతరం శ్రీ నిక్సన్ వారి ఉభయుల వివాహం నిశ్చయమైనట్లు తెలియజేశారు.

సమైక్యత అంటే...


గాల సరిహద్దు ఒకటి ప్రత్యేకంగా ఉంది. ఇలా సర్వీసులలో కూడా దేనికదే ప్రత్యేకత ఉన్నప్పుడు సమైక్యం అంటే ఏమిటి? వీటన్నిటికన్నా ముఖ్యమైన సమస్య మరొకటి వుంది. ఒక్క ఉమ్మడి రాష్ట్రంలోనే రెండు బడ్జెట్‌లు ప్రతిపాదించడం. ఆంధ్రకు, తెలంగాణాకు విడివిడిగా రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టడం గత సంవత్సరం నుంచి ఆనవాయితీలోకి వచ్చింది. ఇక ఇందులో సమైక్యం అంటే అర్థం కనపడటం లేదు. రెండు ప్రాంతాల ఆదాయాలను విడివిడిగా ఎవరికి వారిది పంచడంలో సమైక్యత అనడం భావ్యమా అని కూడా అనిపిస్తుంది. బడ్జెట్ విషయంలో రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం తెలంగాణా సంఖ్యల వివరాలు ప్రత్యేకంగా చూపవలసి వుంది. అలానే ఈసారి శాసనసభలో ప్రతిపాదించబడిన 1970—71 తాత్కాలిక బడ్జెటులో తెలంగాణా ఆంధ్రల ఖర్చు వివరాలు ప్రత్యేకంగా చూపబడ్డాయి. ప్రతిపక్ష సభ్యులు పలువురు ఇవి రెండు బడ్జెట్‌లు కావా అని సూటిగా అడిగారు. కాని ఆర్థిక శాఖామాత్యులు మాత్రం ఇది ఒక బడ్జెటే అని అన్నారు. అది భౌతికంగా నిజమే. ఎందుకంటే ఒక పుస్తకంలోనే రెండు విడివిడిగా ఒకదాని ప్రక్క నొకటి చూపడం జరిగింది కనుక. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం తెలంగాణా ప్రాంతీయ సంఘం ఈ బడ్జెట్‌ను పరిశీలించి తన సిఫారసులు చేయవలసి వుంది. ప్రభుత్వం ఆ సిఫార్సులకు కట్టుబడి వుండాలి. తెలంగాణా ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధమైన అధికారాలు (స్టాట్యూటరీ పవర్స్) చేసే అధికారం కూడా కావాలంటున్నారు. అలాంటప్పుడు ప్రాంతీయసంఘం ఒక ఉపశాసనసభ (తెలంగాణాకు సంబంధించి) గా పరిగణింపవచ్చు. వీరి సిఫారసులు ప్రభుత్వం అంగీకరించి తీరవలసిందే. కాబట్టి ఇలాంటి పరిస్థితులలో సమైక్యత అనడంలో అర్థం కావడం లేదు.

శ్రీ భార్గవ కమిటీ ప్రకారం 28.34 కోట్ల రూపాయల మిగులు నిధులు చూపారు. కేంద్రప్రభుత్వం నాల్గవ పంచవర్ష ప్రణాళిక లోగా 44 కోట్లు ప్రత్యేక సహాయం చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ సిఫారసుల ప్రకారం ఖర్చుపెట్టడం జరిగాక తెలంగాణా లోటు బడ్జెట్‌కుగానూ పూరించే సొమ్ము ఏ ప్రాంతంది అని అందరికీ సందేహం రావచ్చు. అది నివృత్తి కావడానికి ఆస్కారం కూడా కనపడడం లేదు. తెలంగాణా ప్రాంతం అభివృద్ధి చెందాలని అందరూ ఆకాంక్షించేదే, కానీ ఇతర వెనుకబడ్డ ప్రాంతాల ఖర్చుతో ఒక ప్రత్యేక ప్రాంతం మీద అభిమానం చూపి సమైక్యం అని సరిపుచ్చడం భావ్యమా!

రాజకీయంగా ఈనాడు జరిగిన, జరుగుతున్న పరిణామాలు అందరెరిగినవే. రాజకీయ బాణీలు అనేకం సమైక్యతను అడ్డువేసి భర్తీ చేయడం జరిగింది. రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి పదవి తెలంగాణా వారిచే భర్తీ చేయబడింది కదా! ఒకరు భర్తీ చేశారనే సమస్య కాకపోయినప్పటికీ, ఒక సమస్యను సరిఅయిన దృక్పథంలో చూడక అది పరిపుచ్చడానికి ప్రయత్నాలు జరిగితే అది ఎప్పటికైనా రగుల్కొనక తప్పదనే దీని భావం. గత లోక్‌సభ మధ్యంతర ఎన్నికలలో 14 తెలంగాణా లోక్‌సభ స్థానాలలోనూ పదింటిని ప్రత్యేకవాదులు గెల్చుకున్నారు. సమైక్యతావాదులు 14 స్థానాలలోనూ గట్టి పోటీకి నిలబడ్డా గెలిచిన స్థానాలు నాలుగు. అయితే శాతాల వాదం ప్రకారం సమైక్యతావాదం వారికి 45.5, వేర్పాటు వాదానికి 47.6 శాతం వోట్లు వచ్చాయి. దీన్నిబట్టి సమస్యలు ఎటూ నిర్ణయించబడలేవు. కాని ప్రజల అభీష్టం సమస్యలను నాన్చాలని లేదు. సమైక్యమో, వేర్పాటు వాదమో కాని ఏదో ఒకటి తేల్చివేయాలని ప్రజల ఆకాంక్షగా వుంది. ఆంధ్ర తెలంగాణాను గురించి చాలమంది భార్యా భర్తలతో పోల్చి చూశారు. కాని భార్యాభర్తలు ఒక ఇంట్లోనే ఎవరి ఆదాయం మీద వారు రెండు పొయ్యిలమీద బ్రతకడం సంసారం అవదు కదా! అలానే సమైక్యం పేరున వుంది కాని ఆచరణలో కనబడదు. టూకీగా ఆంధ్ర తెలంగాణా వ్యవహారం ఇది—ఇటీవలి హైకోర్టు ఉత్తర్వులమేరకు ముల్కీ నిబంధనలు అమలులోకి వచ్చాయి. ఇందువలన ముల్కీయేతరులకు ఇక్కడ విద్యా ఉద్యోగ సౌకర్యంలో కష్ట నిష్ఠూరాలు ఉన్నాయి. స్టాట్యూటరీ అధికారాలు గల తెలంగాణా ప్రాంతీయసంఘం (మరో భాషలో తెలంగాణా శాసన సభ) ఏర్పడాలంటున్నారు. సచివాలయంలో తెలంగాణాకు సంబంధించిన వ్యవహారాలకుగాను ప్రత్యేకంగా అదనపు ముఖ్య కార్యదర్శి హోదా ఒకటి ఉంది. మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రి పదవి హోదా ఒకటి ఉంది. తెలంగాణా ఉద్యోగ సంఘాలు, (ఎక్కడి కక్కడ) ప్రత్యేకంగా వున్నాయి. బడ్జెట్‌లో ఇరు ప్రాంతాలకు వేరు వేరు వివరాలున్నాయి హైకోర్టులో సయితం అదనపు న్యాయమూర్తి పదవి కావాలని ప్రత్యేకవాదులు కోరుతున్నారు.

కాబట్టి ఈ పరిస్థితులలో రాష్ట్రంలో ఉపరాష్ట్రం వ్యవహారంగా ఈ సమస్య తయారయింది. మరి సమైక్యం అనడంలో అర్థం అంతుపట్టడంలేదు.

—వై. యాదగిరి



శ్రీ పి. తిరుమలరావుగారు తను "గాంధీతో నా పరిచయం" గ్రంథాన్ని రాష్ట్రపతి గిరి గారికి హైదరాబాదులో సమర్పించిన సందర్భంలో తీసిన ఫొటో

శ్రీమతి గాంధీ ఘన విజయం

ప్రజలు ఓటుచేసింది శ్రీమతి గాంధీకి కాదు ప్రజాస్వామ్యానికి!

1967 ఎన్నికల వివరాలు తెలిశాక భారతదేశానికి అంతిమదశ ఆరంభమైంది—అనుకున్నారు అంతా.

ఎవరో చండ శాసనుడు రాజ్యమేలితేగాని, నియంత పాలిస్తేగాని ఈ దేశం బాగు పడదు—అనుకున్నారు. కాంగ్రెసుకి అతి తక్కువ మెజారిటీ రావడంవల్లను, ఆరు రాష్ట్రాల్లో అధికారం పోగొట్టుకోవడం వల్లనూ దేశంలో సమైక్యత ఏరించిపోయిందని తెలిసిపోయింది.

ఇవన్నీ 1967 లో జరిగిన ఎన్నికల ఫలితంగా ఏర్పడ్డ అపోహలు. 1962 నుంచి ఈ దేశానికి చాలా అరిష్టాలు దాపురించాయి. చైనా దండయాత్ర, నెహ్రూ మరణం, పాకిస్తాను యుద్ధం, క్షామం, రూపాయి విలువ తగ్గింపు—ఇవన్నీ దేశాన్ని నమిలేశాయి. వీటిని దృష్టిలో వుంచుకుని కాంగ్రెసును పటిష్ఠం చెయ్యాలని శ్రీమతి గాంధి నడుం కట్టారు. ఆమె నాయకత్వమే లేకపోయినట్లయితే ఇప్పుడు 'కేంద్రం'లో కాంగ్రెసు పార్టీ అధికారానికి వచ్చివుండేదే కాదు.


1967 ఎన్నికల ఫలితం

అప్పటి ఎన్నికలు ఒక గొప్ప సంచలనం కలిగించినమాట వాస్తవం. శ్రీమతి గాంధి తన నియోజకవర్గంనుంచి పెద్ద మెజారిటీతో వచ్చారు. కామరాజు, యస్కే పాటిల్, అతుల్యఘోష్‌లాంటి గొప్ప గొప్ప నాయకులంతా చిత్తుగా ఓడిపోయారు. దీనర్థం—ప్రజాస్వామ్యం వల్లగాని, సెక్యులరిజం వల్లగాని కేంద్రప్రభుత్వం విసిగెత్తించేసిందని కాదు. పాతకాపులు అనబడే ఒకవర్గం కాంగ్రెసువల్ల ప్రజలు విసిగెత్తిపోయారని తెల్లమైంది.

దేశ విదేశాల్లోని విమర్శకులు మరచిపోయిన ఒక విషయాన్ని శ్రీమతి గాంధి బాగా జ్ఞాపకం వుంచుకున్నారు. వచ్చే ఎన్నికల్లోపులో జనానికి పార్టీమీద అభిమానం పుట్టించాలంటే ఏదో ఒకటి చేసితీరాలి—అనుకున్నారు, అంతే. 1969 లో పాతకాపులనుంచి వేర్పడి కొత్త కాంగ్రెసును సృష్టించారు. పార్లమెంటు రద్దు కాబడటం—ఎన్నికలు జరగడం ఆ తర్వాతి చరిత్ర. ఈ ఎన్నికల్లో ఆమె అఖండ విజయాన్ని చూరగొన్నారు.

న్యూఢిల్లీలోని లండన్ టైమ్స్ విలేఖరి ఒకసారి — భారతదేశంలో ప్రజాస్వామ్యం కూలిపోతున్నది—అన్నారు. 1967 ఎన్నికల మీది ఆయన అభిప్రాయం అది. కాని, ఇప్పటి ఎన్నికలు ఆయనగారి అంచనాలు తప్పనిపించాయి.

ఒక విధంగా చూస్తే— కమ్యూనిజం, మతోన్మాదం, ప్రాంతీయవాదం, జాతి విభక్షత—అన్నీ ఎన్నికలమీద ప్రభావాన్ని చూపించాయి. అయినా శ్రీమతి గాంధి దిగ్విజయాన్ని సాధించగలిగారు.



మదరాసులో కొత్త అమెరికన్ కాన్సల్ జనరల్‌గా పదవిని స్వీకరించిన శ్రీ స్టీఫెన్ ఇ. పామర్.

దేశంలో పార్టీల బలాబలాలు

కమ్యూనిస్టుపార్టీ పెద్దదే కాని, దేశం మీద దాని ప్రభావం ఎలావున్నా పశ్చిమ బెంగాల్‌లో మాత్రం చరిత్రని సృష్టిస్తున్నది. కన్నారా చూస్తున్న జనం ఆ పార్టీని సమర్థించలేకపోయారు. ఇక జనసంఘం వుంది. హిందువుల్ని రెచ్చగొట్టి వోట్లను సంపాదించుకోవాలని చూసింది. 1967 లో ఈ పార్టీ ప్రచారం కొంత పని చేసింది గాని ఈసారి బొత్తిగా పడిపోయింది. తమిళనాడులో డి. యం. కె. ప్రత్యేకంగా ప్రశంసించతగిన పార్టీ. ఈ పార్టీ వోటర్లని బాగా ఆకట్టుకున్నది.

శ్రీమతి గాంధిగారి సోషలిజాన్ని సమర్థించాలని జనం వోటు చేశారు. పటిష్ఠమైన,సమైక్యమైన భారతదేశాన్నివాంఛిస్తూ జనం శ్రీమతి గాంధికి మద్దతునిచ్చారు.

మిత్ర దేశం

ప్రపంచంలో దేశ విదేశాల సంబంధం చూస్తుంటే—సరయిన మిత్రదేశంగా భారతదేశానికి ఎక్కువ మార్కులు వస్తాయి. మిత్రదేశమంటే భారతదేశమే అని చెప్పడానికి సవాలక్ష ఉదాహరణలున్నాయి. తప్పొప్పుల గురించి ప్రస్తావిస్తే—భారతదేశంలో కూడా కొన్ని లోపాలు బయటపడకపోవు. కొందరంటారు—బ్రిటిష్‌రాజ్ కాలంలోనే దేశం బాగా పురోభివృద్ధిగాంచింది, ఆ దేశానికి భారతదేశం ఋణపడి వున్నదీ అని. భారతదేశం స్వతంత్రరాజ్యంగా వెలుగొందుతూ ఇతరదేశాలకి మార్గదర్శకంగా వుంటున్నది. గర్వకారణంగా అభివృద్ధి చెందుతున్నది.

బ్రిటిష్ కిరీటంలో ప్రకాశించే రత్నం కాదిప్పుడు ఈ భారతదేశం, ప్రజాస్వామ్య కిరీటంలో దేదీప్యమానంగా ప్రకాశించే రత్నం! అందుకు మేమూ కారణమే అని బ్రిటిషురాజ్యం కాలరెత్తుకోవచ్చు కాని, భారతదేశం స్వశక్తి మీద ఎంతో అభివృద్ధిని సాధించినదన్న విషయం కూడా మరచిపోకూడదు.

—జాన్ గ్రీన్

వన్నెలు వరగులాబీలు

యర్రం చంద్రశేఖరం

జరిగిన కథ

లక్ష్మయ్యగారొక మోతుబరి రైతు. శాంత ఆయనకి ఏకైక కుమార్తె. తల్లిదండ్రులు లేని మేనల్లుడు రామాన్ని చిన్నప్పటినుండి తనే పెంచి పెద్ద చేస్తాడు. రామం చదువు హెచ్.ఎస్.సి.తో ఆపేసి వ్యవసాయపు పనులు చూసుకుంటాడు. అతను పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగా వుంటాడు. శాంతను కాలేజి చదువుకు పంపిస్తారు. కాలేజిలో ఆమెకి శారద అనే బీదవిద్యార్థిని స్నేహితురాలవుతుంది. శారద విషాదగాథ శాంతను కదిలించివేస్తుంది. శారదకి ప్రభాకరం పరిచయమౌతాడు. ప్రభాకరానికి కాశీలో ప్రసాద్ స్నేహితుడవుతాడు. ప్రభాకరం దుడుకు స్వభావాన్ని కనిపెట్టి ప్రసాద్ అతని ప్రవర్తనని మార్చాలని ప్రయత్నం చేస్తాడు. సుందరానికి తలవనితలంపుగా నీరజతో పరిచయమయ్యింది. నీరజ ఇంటికి వెళ్లి ఆమె తండ్రికి వైద్యం చేసే భారం తన మీద వేసుకున్నాడు. నీరజ సుందరంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నది. సుందరం తనవూరికి ప్రయాణమై వెళ్లిపోయాడు. రామంమీద విసుగుచెందిన శాంత సుందరంమీద మోజుపడింది. ఇద్దరూ పెళ్లిచేసుకోవాలనుకున్నారు. ఈ విషయం విని లక్ష్మయ్యగారు బాధపడ్డారు. రామం అతనికి నచ్చచెప్పవలసి వచ్చింది.

15

తోటలో కూర్చుని శాంత రాకకై ఎదురు చూస్తున్నాడు రామం. అనుకోకుండా ఆకాశం వైపు చూసిన రామానికి ఆనాడు శాంత ధరించిన చీర, ఆ చీరలో ద్విగుణీకృతమైన ఆమె అందం స్ఫురణకు వచ్చాయి. అతని మనసు ఆనందంతో పొంగిపోయింది ఒక క్షణం. మరుక్షణంలో ఆ ఆనందం మటుమాయమైంది. శాంత తనకు శాశ్వతంగా దూరమౌతుందేమోనన్న ఆలోచనతో ఎండిపోతున్న గులాబి మొక్కలను అతి జాగ్రత్తగా పరీక్షిస్తున్నాడు. అవి అలా ఎందుకు ఎండిపోతున్నాయో అతనికి అర్థం కాలేదు. మొక్కలు పచ్చగా ఉండి అక్కడక్కడ కొమ్మలు ఎండిపోయిన చెట్లు అతనికి ఆశ్చర్యాన్ని కలిగించాయి. ఆ ఎండిపోయినంతమేరకు కొమ్మను త్రుంచి చూశాడు. పురుగులు కనుపించాయి.

అప్పుడే అటు ప్రక్కగా వస్తున్న పాలేరు పుల్లయ్య రామానికి కనుపించాడు.

'ఇదుగో చూశావా పుల్లయ్యా! ఈ మొక్కల కొమ్మలు వాడిపోవడానికి కారణం ఈ పురుగులే! కొమ్మ మధ్యభాగాన్ని తొలిచి అందులో స్థావర మేర్పరచుకుంటున్నాయి. ఆ భాగంనుండి పై కొమ్మంతా ఎండిపోతూ ఉంది.'

'అలాగా సినబాబూ...! చెట్లు పచ్చగా ఉండాయి. కొమ్మలేమో ఎండిపోతుండా యేందబ్బా...? అని తల బద్దలు కొట్టుకుంటూ ఉండాను. ఇప్పుడు ఆ కిటుకు తెలిసింది. ఇక సూడండి ఈటి బరతం పడతాను.' అని ఎండిపోయినంతవరకు కొమ్మలను తుంపుతూ ఎండ్రిన్ నీళ్ళలో కలిపి చల్లడం ప్రారంభించాడు. ఆ పనిలో పుల్లయ్యకు సాయం చేయసాగాడు రామం.

అది సాయం సమయం. ఆకాశం నిర్మలంగా ఉంది. చల్లని గాలి విచ్చిన గులాబీల సౌరభాన్ని దూరప్రాంతాలకు మోసుకు వెడుతూ ఉంది.

'బావా!' అని శాంత పిలిచినట్లై వెనుతిరిగి చూశాడు రామం.

'సినా శాంతా!' అని శాంత దగ్గరగా వచ్చాడు.

ఇద్దరి చూపులు కలుసుకున్నాయి. అలా కలుసుకున్న కళ్ళు మిల మిల మెరవడం యిదివరకు ఎన్నిసార్లో జరిగింది. కాని యిప్పుడు అలా జరగలేదు. చూపులు కలవగానే తల దించుకొని మౌనంగా నిల్చుంది శాంత.

'పద శాంతా! అలా వెళ్లి మాట్లాడుకుందాం'

రామాన్ని అనుసరించింది శాంత—

ఇద్దరూ అక్కడ ఉన్న పచ్చికపై కూర్చున్నారు—

'ఎందుకు బావా పిలిపించావ్...?'

'నిన్ను పిలిపించడానికి ప్రత్యేకకారణం కావాలా?'

శాంత తన తొందరపాటు గుర్తించి తడబడింది.

ఇద్దరూ కొద్దిసేపు మౌనంగా కూర్చున్నారు.

'బావా నన్ను క్షమించవూ...?'

'నీవేం నేరం చేశావని?'

...............'

'శాంతా నీవు నన్ను అపార్థం చేసుకున్నావు. సరిగా నన్ను అర్థం చేసుకోలేదని కూడా ధైర్యంగా చెప్పొచ్చు. నీవు చదువుకున్నదానవు! ఏ విషయాన్నైనా చక్కగా ఆలోచించి నిర్ణయించుకోగల శక్తిసామర్థ్యాలున్నాయి. కాని...నాకు తెలిసినంత వరకూ నీలో ఉన్న లోపమొక్కటే! ఆవేశం...నీతో పాటు నీలోని ఆవేశం కూడా పెరుగుతూ వచ్చింది. అదే నాబాధ. నీ నిర్ణయాలు ఎటువంటివైనా సంతోషంగా నేను ఆమోదిస్తాను. కాని ఆ నిర్ణయాలు ఆవేశంతో నిర్ణయించుకున్నవి కాకూడదు. నీకైనా నాకు పూర్తి స్వాతంత్ర్యం ఉంది. ఈ మాట నీవు కూడా కాదనలేవు. మామయ్య బలవంతంగానైనా నిన్ను నాకిచ్చి వివాహం జరిపిస్తా

చెప్పాడు. కాని [illegible] ఆగడం నా అభిమతం కాదు. ఇంత ఆకస్మాత్తుగా నీవు మనసు నెందుకు మార్చుకున్నావో నాకర్థం కావడంలేదు. మన హృదయాలు ఏనాడో ఒకటైనాయి. ఇంతకాలం తనువులు మాత్రమే వేరుగా ఉంటూ వచ్చాం. నా ఊహ తల్లక్రిందులైంది. ఇటువంటి ఆకస్మిక నిర్ణయానికి కారణం...' ఇక ఆ తర్వాత మాటలు పూర్తిచేయలేకపోయాడు రామం.

శాంత ఆలోచనలో పడింది. 'నిజం చెప్పడమా? మానడమా? జరిగిన సంఘటన లన్నీ నేను నా కళ్లారా చూశాను. కాని సాక్ష్యమేమీలేదు. ఋజువుచేయడం కూడా కష్టమే! అటువంటప్పుడు ఆ సంఘటన లను గురించి చర్చించడం నా అవివేకమని ఋజువవుతుంది. అతనిపై మోపిన నిందలు ఎవ్వరూ నమ్మరు. నన్ను [illegible]. పైగా అంతా నాకే నీతులు చెబుతారు. మరిప్పుడేం సమాధానం చెప్పాలి? చెబుతాను. నాకేం భయం? సమయమొచ్చినప్పుడు భయపడి జీవితాంతం బాధపడడం నాకు చేతకాదు. నాకు యిష్టంలేదని చెప్పేస్తాను. ఆతర్వాత ఏమైనా జరగనీ...?

శాంత ఆలోచిస్తూ ఉందని గ్రహించిన రామం మౌనంగా ఆమె సమాధానం కోసం ఎదురుచూడసాగాడు. అతని కళ్లల్లో నీలి నీడలు ఆవరిస్తూ మాయమౌతూ ఉండడం శాంత గుర్తించలేదు.

'బావా ... నన్ను క్షమించమని రెండవ సారి వేడుకుంటున్నాను. కారణాలేవీ చెప్ప లేను. ఎందుకో నాకు తెలియకుండానే నా మనసు సుందరంవైపు మొగ్గుతూ ఉంది.'

'ఇది నీ తుదినిర్ణయమా? బాగా ఆలోచించి ఈ నిర్ణయానికి వచ్చావా? ఆవేశం, తొందర పాటులేకుండా నీవు ఏ నిర్ణయానికి వచ్చినా నేను సంతోషంగా ఆమోదిస్తాను. ఆ నిర్ణయం నన్ను చిత్రహింస చేసేటటువంటి దైనా బాధపడను. బాగా ఆలోచించుకో. నీ కోరిక ఎటువంటిదైనా సంతోషంగా తీరుస్తాను'

'బావా...నీ వటువంటి త్యాగమూర్తివని నాకు తెలుసు. కాని నాన్నను ఒప్పించడ మెలా? సుందరం పేరెత్తితేనే మండిపడు తున్నాడు' ఈ కోరికను రామం మన్నించా డనే ఉత్సాహంతో శాంత కళ్లు మెరి శాయి.

'శాంతా!...ఇది అంత తేలికైన విషయం కాదు. ఈ విషయంలో మాత్రం నేను అశక్తుడనేమోనని అనిపిస్తూ ఉంది. మామయ్యను దృష్టిలో ఉంచుకొన్నైనా నీవు [illegible] ఆలోచించు. ఆయనైనా సహిస్తాడుకాని మనమిద్దరం దంపతులం కాకపోవడం మాత్రం సహించడు. ఈ వృద్ధాప్యంలో అతనిని చిత్తక్షోభకు గురి చేయడానికి నా మనసొప్పడం లేదు.'



'లేదు బావా ... బాగా ఆలోచించిన తర్వాతే ఈ విషయంలో కృతనిశ్చయుం చేసు కున్నాను. నా ఈ కోరిక నెరవేరకపోతే జీవి తాంతం నేను సుఖశాంతులకు దూర మౌతాను.'

'నీ వటువంటి నిర్ణయం చేసుకున్న తర్వాత మనల నిద్దరినీ కలపడం ఎవరికీ సాధ్యంకాదు. సరే...! మామయ్యను మభ్య పెట్టడానికి, నీ వివాహం సుందరంతో నిరా ఘాటంగా జరిగిపోవడానికి ఏదైనా ఉపాయం ఆలోచిస్తాను.'

'ధన్యురాలను బావా...! నీ ఋణం ఎన్ని జన్మలకైనా తీర్చుకోలేను.' ఆ క్షణంలో ఆమె ముఖంలో వేయినియాన్ లైట్లు వెలిగినంత కాంతి కనిపించింది.

ఆమె సంతోషం రామాన్ని మానసికంగా ఎంతో కృంగతీసింది. తెచ్చిపెట్టుకున్న సంతోషంతో 'శాంతా! సుందరమైనా నాకు పరాయివాడుకాదు బాల్యస్నేహితుడు. నీ పరి స్థితిలోనూ మీ రిద్దరూ ఈ ఊరువదిలి వెళ్లడానికి వీలులేదు. అలా నాకు మాట యివ్వాలి. ఈ నా చిన్నకోరికను మీలో ఎవ్వరూ కాదనకూడదు. మామయ్య చిర కాలవాంఛ కూడా సుందరం అతని అల్లుడు కావడంలో నెరవేరుతుంది. నన్ను మెడిసిన్ చదివించాలని మామయ్యకు ఎంతో కుతూ హలంగా ఉండేది. కాని ఆ కోరికను భగ వంతుడు తీర్చలేదు. కాని వేరేదారి ఈ విధంగా చూపించాడు. అది ఉభయతార కంగా కూడా ఉంటుంది. తన అల్లుడు డాక్టరు కావాలని కోరిన మామయ్య కోరికా, నీ కోరికా నెరవేరతాయి. నీవు మాత్రం సుందరంతో ఈ విషయం నొక్కి చెప్పి ఒప్పించాలి. అది నీ బాధ్యత. ఈ మాటమీద నీవు నిలబడతానంటే యిక నా ప్రయత్నంలో నేనుంటాను. నీ సంతోషం కన్నా నాకు కావలసినది వేరొకటేముం టుంది?'

'బావా! ఇప్పుడు నా హృదయం ఎంతో తేలికపడింది.'

ఇద్దరూ తలలు వంచుకొని ఏదో ఆలో చిస్తూ కూర్చున్నారు. ఇద్దరి హృదయాల లోనూ తుఫాను చెలరేగింది. శాంత పైకి అలా అన్నా తన తండ్రి విషయం ఆలో చిస్తూ భయపడుతూ ఉంది. ఇద్దరి ముఖాలూ పైకి మాత్రం ఎంతో ప్రకాశ

సీం లైటు..

వంతంగా కనుపిస్తున్నాయి.

'మీ నిర్ణయాలకు మేరూ సంతోసించరు పినబాబూ...!'

ఇద్దరూ ఒకేసారి ఉలికిపడ్డారు—

'ఎవరూ...? పుల్లయ్య మా మా...!' ఆశ్చర్యంగా ప్రశ్నించాడు రామం.

'అవును సినబాబూ! మీరు మాట్లాడు కున్నదంతా యిక్కడే కూసుని యిన్నాను. ఇదేం అన్యాయం సిన్నమ్మగోరూ? సినబాబు గారిని కాదని ఆస్నెవర్నో పెళ్లాడుతారా? మీ యిద్దరినీ జంటగా నా భుజాల మీద ఎత్తుకు తిరిగాను. మీ యిద్దర్లో ఏ ఒక్కరూ కష్టపడ్డా నే సూడలేను.'

'మా యిద్దర్లో ఏ ఒక్కరూ కష్ట పడడంలేదు. కండపుష్టి దూలకత్తి పీటకేల అన్నట్లు మధ్యలో నీవు మాత్రం ఎందుకు బాధపడాలి?' ముఖం చిట్లిస్తూ పుల్లయ్య వైపు కోపంగా చూస్తూ అంది శాంత.

'శాంతా...! త్వరపడుతున్నావు. అనే శంలో పుల్లయ్యమామ మనసును నొప్పిం చావు. తను మన కుటుంబానికి ఎంతో ఆప్తుడు. చివరకు మామయ్య కూడా కొన్ని కొన్ని విషయాలలో అతని సలహా తీసుకుంటాడు. అతనికి మన కుటుంబం లోని వారందరివద్దా ఎంతో చనువుంది.'

'సినబాబూ! సిన్నమ్మగోరు పూర్తిగా మారిపోయిండ్రు. బస్తీ చదువులు చదివితే గానం అబ్బుతుందంటారుగాని, సిన్నమ్మ గోరికి ఉన్న గానమే పోయినట్టుందాది. మీరెన్నైనా సెప్పండ్రి! మీ రిద్దరూ మొగుడు—పెళ్లాం కాకపోతే మీ కుటుం బానికి శని పట్టుకుంటాది...ఇది మాత్తరం నిజం!'

'పుల్లయ్యా! హద్దు మీరుతున్నావ్. ఇవి మా స్వంత విషయాలు. నీ జోక్యం అనవ సరం.' కోపంతో, ఆవేశంతో ఒణికిపోతూ అంది శాంత.

'మీరు నన్ను తిట్టండి—సంపండి. నిజం నిట్టూర్పుగంగానే ఉంటాది.'

'ఏమిటా నిజం?'

'మోరికి తెల్దని...? ఆ సుందరంగోరు వన్నిన వన్నాగం యిదంతా. ఈయాల కాక పోనా ఒకనాడైనా నిజం తెలుస్తాది. నిజం నిప్పులాంటిది సిన్నమ్మగోరూ...! నిజం తెలిస్తే మీరు యిక్కారపడతారు. నేను కళ్ళారా సూస్తాను.' అని పై పంచతో కళ్ళుద్దుకుంటూ అక్కడినుండి వెళ్లి పోయాడు పుల్లయ్య.

ఇంతకుముందు రామం సంభాషణవల్ల కలిగిన సంతోషం మటుమాయమైంది శాంతకు.

చెదిరిన భావాలను కూడతీసుకుంటూ అక్కడినుండి నరాసంగా లేచి హాస్పిటలు వైపు భారంగా అడుగులు వేయసాగాడు రామం.

అతను వెళ్ళిన తర్వాత ఏదో ఆలోచిస్తూ తల వంచుకొని యింటివైపు నడిచింది శాంత.

* * *

లక్ష్మీత [illegible] జ్యోత్స్నకు సన్మాన సభ జరుగుతుందని పత్రికలు ప్రకటిం చాయి. సంక్రాంతి నవలల పోటీలో ఆమె నవలకు ప్రథమ బహుమతి లభించింది. అంతకుముందే ఆంధ్ర పత్రికలకు పరిచితు రాలైన జ్యోత్స్న [illegible] అని అందరికీ సుపరిచితమైంది. ఆ సన్మాన సభలోనే సాహిత్య పరాయణులు ఆమె వ్రాసిన కథ లకు బహుమతులు యిచ్చినట్టుగా పత్రికలు ప్రకటించాయి. ఈ ప్రకటన ఆంధ్ర పాఠకు లకు ఎంతో ఉత్సాహాన్ని ఆనందాన్ని కలిగిం చింది. అంతా ఆ సభకోసం నిరీక్షించసాగారు.

జ్యోత్స్న రచనలను ఎంతో ఉత్సాహంతో [illegible] రామం [illegible]. ఈ వార్త చదివి ఎంతో సంతోష పడ్డాడు. ఆ సన్మానానికి తప్పకుండా వెళ్ళా లని మనసులో నిశ్చయం చేసుకున్నాడు. ఆ విషయమే శాంతకు వ్రాశాడు.

శాంత విషయం రామానికి ఒక గడ్డు సమస్యగా మారింది. శాంత అతనిని వివాహ మాడడానికి నిరాకరించడంతో మానసికంగా ఎంతో బాధపడ్డాడు. తను ఎటువంటి మానసిక బాధలనైనా ఎదుర్కోగలడు. కాని లక్ష్మయ్యగారి పరిస్థితే చాలా ఆందోళనకరంగా ఉంది. ఒక ప్రక్క శాంతకు ఆమె వివాహం సుందరంతో జరి పిస్తానని మాటిచ్చాడు. లక్ష్మయ్యగారెన్నో [illegible] శాంతమీద [illegible]. [illegible] తున్నారు. ఈ పరిస్థితిలో ఏమిచేయాలో తోచక తికమక పడుతున్నాడు రామం.

ఒకరోజు రాత్రి ఎనిమిది దాటిన తర్వాత

సౌందర్యము మరియు తాజాదనపు భావన...సింథాల్ సబ్బుతో

మీ కోసము...అపూర్వమైన సౌందర్యము, రోజంతా తాజాదనము... రెండు విధములుగా పనిచేసే సింథాల్ సబ్బుతో. సింథాల్ లో ప్రపంచములో కెల్ల ఎంతో బాగుగా పనిచేసే క్రిమినాశిని జి-11 (హెక్సాక్లోరోఫీన్) ఉంది.

జి-11 గల సింథాల్ మాత్రమే మిమ్ముల్ని అందముగా, తాజాగా ఉంచగలదు.



సింథాల్ నిజంగా దుర్గంధ నివారిణి సబ్బు

Enterpub/GS/26 Tel

తోటలో ఒంటరిగా కూర్చొని ఆలోచనలో పడ్డాడు; రామం.

'ఇప్పుడు నేనేం చెయ్యాలి? శాంతకు మాటిచ్చాను: సుందరంతో వివాహం జరిపిస్తానని. సుందరం పేరెత్తితేనే మండిపడుతున్నాడు మామయ్య. అసలే మయ్యకు గుండెజబ్బు. అతనికి ఎటువంటి మానసికాందోళన కలుగకూడదు. కాని ఈ విషయం తెలిసినప్పటినుండి మానసికంగా ఎంతో కృంగిపోతున్నాడు. శాంత నా ఆసరా చూసుకొని ధైర్యం వహించింది. మామయ్య ఆమె ధైర్యాన్నిచూసి మరీ మండిపడుతున్నాడు. అతనికి ఎటువంటి ఆవేశమూ ఎక్కువ మోతాదులో కలగకూడదనీ, అలా కలిగితే రక్తపోటు ఎక్కువై మళ్ళీ గుండె నొప్పి వస్తుందనీ, ఒకటికి రెండుసార్లు డాక్టరు హెచ్చరించాడు. మరిప్పుడెలా? శాంత మొండిపట్టు వదలడంలేదు. మామయ్య అందుకు పూర్తి వ్యతిరేకంగా ఉన్నాడు. నేనేమైనా చెప్పడానికి ప్రయత్నిస్తే నాపై కసురుకుంటాడు. అందువల్ల అతని హృదయవేదన ఎక్కువవుతుందే కాని తగ్గదు. అబ్బ...ఆ భగవంతుడు నాకు ఎటువంటి విషమపరీక్ష పెట్టాడు? పోనీ మామయ్యను సంతోషపరచడానికి శాంతను బలవంతగా వివాహం చేసుకుంటే ఆమె నేను జీవితాంతమూ బాధపడవలసివస్తుంది. అలా కాక శాంతకు సుందరానికి వివాహం జరిపిస్తే మామయ్య జీవించడమే కష్టమేమో నని పిస్తూ ఉంది. మరిప్పుడు నాకర్తవ్యమేమిటి? ఉపాయం ఆలోచిస్తానని శాంతకు మాట యిచ్చాను. ఈమాటనెలా నిలుపుకోవాలి? మామయ్యను ఎలా శాంతింపచేయాలి? ఏమీ తోచడంలేదు; పై విధంగా ఆలోచిస్తున్న రామానికి అకస్మాత్తుగా ఒక ఆలోచన తట్టింది. అంతే...! తృప్తిగా నిట్టూర్చాడు ఒక పెద్దబరువు అతనిపై దింపినట్లైంది అతనికి 'అలాగేచేస్తాను. అంతకన్న మార్గం లేదు. నేనేమైనా ఫర్వాలేదు. మామయ్య క్షేమంగా ఉండి శాంత సంతోషంతో ఎప్పుడూ కళకళ లాడుతూ ఉండాలి. నాకంతేచాలు! పలవరిస్తున్నట్లుగా అంటూ తోటదాటి రమణయ్యగారి యింటివైపు నడిచాడు.

'అంతా విన్నావుగా బాబాయి. ఇదొక్కటే మార్గం. అంతకుమించి యిప్పుడు మనం ఏమీ చేయలేము.'

'ఒరేయ్ రామం! నాకంతా అయోమయంగా ఉంది శాంతను నిన్నుచిన్నప్పటినుండిచూస్తూ ఉన్నాం. మిమ్మలను చూసి 'ముచ్చటైన జంట' అని ఎన్నిసార్లో చెప్పుకొని మురిసిపోయాం. ఇలా జరుగుతుందని కలలో కూడా తలచలేదు. అయినా విధి ముందు మనం ఎంతటివాళ్లం? పోనీ మరొక్కసారి శాంతను మందలింపరాదూ?'

'లాభంలేదు బాబాయీ! తన నిర్ణయాన్ని నిర్మొహమాటంగా చెప్పింది. శాంత వాదన కూడా సబబుగానే ఉంది. ఉన్నతవిద్య నభ్యసించిన ఆమె నన్ను వివాహమాడాలంటే ఎలాగైనా ఎబ్బెట్టుగానే ఉంటుంది. ఈ విషయంలో మామయ్య నన్ను ఆనాడే హెచ్చరించాడు. కాని నా స్వార్థంకోసం శాంత ఉన్నతికి అడ్డునిలవడం యిష్టంలేక స్వయంగా నేనే శాంతను పై చదువులకు పంపించాను. ఈ అనుమానం నాకు కూడా ఆనాడే కలిగింది. కాని శాంత ఉత్సాహాన్ని కాదనలేక ఆమె ఉన్నతికి హృదయపూర్వకంగా దోహదం చేస్తూ నా మనసును సమాధానపరచుకున్నాను. ఆనాటినుండి ఈ అనుమానం నా మనసులో ఏదో, ఎక్కడో ఒక మూల స్థావరమేర్పరచుకుంది. కాని నేను ఎప్పుడూ ఎవరితోనూ అనలేదు.' వేడి నిట్టూర్పులు విడుస్తూ అన్నాడు రామం.

'రామం...! నీది వెన్నెలాంటి హృదయంరా...! ఎవరికష్టాన్ని చూడలేవు. నీకు ఆ భగవంతుడు గొప్పమనసును యిచ్చాడు. ఒకరిమంచినికోరే నీకు ఎటువంటి అన్యాయమూ జరగదని ఎందుకో నా హృదయం పదేపదే తలుస్తూ ఉంది. ఇప్పుడు కమ్మిన విషాదమేఘాలు త్వరలోనేవిడిపోతాయి ఆ నమ్మకం నాకుంది. ఆ తర్వాత పరమేశ్వరుని కృప.' తమ వయసులో తమకు కలిగిన అనుభవాలను నెమరుకు తెచ్చుకుంటూ అన్నారు రమణయ్యగారు.

'అలాజరిగితే అందరికీ సంతోషమే! నే చెప్పినవన్నీ గుర్తున్నాయా బాబాయీ? చాలా జాగ్రత్తగా వ్యవహారం నడపాలి. మామయ్య [illegible] పేగులు లెక్క పెడతాడు. ఏమాత్రం అనుమానం కలిగినా మన ప్రయత్నం విఫలమౌతుంది' తన ముఖంలో ఎంతో ఆందోళనను వ్యక్తంచేస్తూ అన్నాడు రామం.

'వేరేమార్గం లేదంటావా?'

'చాలా ఆలోచించాను. ఇంతకుమించిన ఉపాయం నాకు తోచలేదు. నీకుతోస్తే చెప్పు.' గత్యంతరం లేదన్నట్లుగా రమణయ్యగారి ముఖంలోకి చూస్తూ అన్నాడు రామం.

'సరే! నీవు హైదరాబాదు వెళ్ళేటప్పుడు చెప్పివెళ్ళు. కార్యం చక్కబడేలా చూస్తాను.'

'నీ ఋణం ఈ జన్మలో తీర్చుకోలేను బాబాయీ! వస్తాను.' రమణయ్యగారికి తన కృతజ్ఞతలను తెలియజేస్తూ యింటివైపు నడిచాడు రామం.

* * *

'జ్యోత్స్న' రచనల ప్రభావంతో ప్రభాకరం పూర్తిగా మారిపోయాడు. కోట్లూ పాంట్లు ధరించడం పూర్తిగా మానేశాడు. పైజామా, లాల్చీ, అప్పుడప్పుడు ధోవతులు కూడా కడుతున్నాడు. జ్యోత్స్న' రచనలు, ప్రసాద్ సత్సాంగత్యం ప్రభాకరాన్ని పూర్తిగా మార్చివేశాయి. అతని ముఖంలో మునుపటి దుడుకుతనం చిలిపితనం బొత్తిగా కనుపించడం లేదిప్పుడు. గాంభీర్యం, హుందాతనం యిప్పుడు అతని ముఖంలో ప్రస్ఫుటమౌతూ ఉంది.

ప్రసాద్ ఎంతగా రానని మొండికెత్తినా వినకుండా పరీక్షలైపోగానే అతనిని తీసికొని డార్జిలింగ్ వగైరా చల్లటి ప్రదేశాలు తిరిగి వచ్చాడు. వీరు తిరిగి వచ్చేసరికి శ్రీపతి గారు వ్రాసిన ఉత్తరం ప్రభాకరం రూములో పడి ఉంది. అది పదిహేనురోజుల క్రితం వ్రాయబడిన ఉత్తరం. అందులో ప్రభాకరాన్ని త్వరగా యింటికి రావలసిందిగా కోరుతూ వ్రాశారు శ్రీపతిగారు.

రెండురోజులు ప్రభాకరం, ప్రసాదు ప్రయాణబడలిక తీర్చుకున్నారు. రిజల్ట్సు వచ్చేంతవరకు ప్రభాకరం యింటికి వెళ్ళ తలచుకోలేదు.

ఒకరోజు... సాయంత్రం మిత్రులిద్దరూ విశ్వనాథుని దర్శనార్థం ఆలయానికి బయలుదేరారు. మధ్యలో పూలు, పండ్లు తీసుకున్నారు. పూలు పొట్లంగా కట్టిన కాగితంపై ప్రసాదు దృష్టి అకస్మాత్తుగా పడింది. అందుకు కారణం పెద్ద పెద్ద అక్షరాలతో జ్యోత్స్నకు సన్మానం జరుగు

[illegible]
తంలో పూలు పొట్లం కట్టేటి ఆ ప్రక టన నంతా చదివాడు ప్రసాద్. ప్రభాకరం శ్రద్ధగా విన్నాడు. ఆ సన్మానం జరగటోయే తేదీ యింకా ఆరురోజులు మాత్రమే ఉండడం వారిద్దరికీ ఆదుర్దా కలిగించింది. విశ్వనాథుని దర్శించుకొని హోస్టలు కూముకు వెళ్ళారు.

'ప్రభాకర్! మరి సీవేమో రిజల్ట్సు వచ్చేంతవరకూ యింటికి వెళ్ళనని పట్టు సట్టావు. పైగా నన్ను కూడా యింటికి వెళ్ళనివ్వలేదు. మరిప్పుడేమంటావు? మన అభిమాన రచయిత్రి సన్మానసభకు వెళ్ళలేక పోవడం అన్యాయం.,

'తప్పకుండా వెడదాం ప్రసాద్...! అంత కన్నానా? ఆ జ్యోత్స్నగారి చలవవల్లే నాలో యీ మార్పు వచ్చింది. ఈ రోజే నాన్న గారికి టెలిగ్రాం యిద్దాం జయలుదేరి వస్తున్నామని. నా స్వగ్రామంలో జరిగే జ్యోత్స్నగారి సన్మానసభకు నేను వెళ్ళక పోవడం హాస్యాస్పదంగా ఉంటుంది.'

'సరి...! నీ పట్టుదలను జ్యోత్స్నగారి సన్మానసభ సడలించేసిందే!'

'వారి సన్మానసభ నా యిప్పటి పట్టు దలను సడలించింది. వారి రచనలు నా జీవి తాన్నే మార్చివేశాయి.' చిరునవ్వుతో అన్నాడు ప్రభాకర్.

అతని నవ్వుతో శృతికల్పుతూ, 'ప్రభా కరం! ప్రస్తుతం మనదేశానికి యిటువంటి రచయితల అవసరం ఎంతైనా ఉంది. నిజంగా జ్యోత్స్నగారు ధన్యులు. రచయితలు తమ రచనల ద్వారా ప్రజలలో నవచైతన్యాన్ని, క్రొత్తపంథాలను, సృష్టింపచేయుగలరు. హృదయరంజకమైన ఏ రచనైనా పఠితను ఆసాంతం చదివించి దాన్ని గురించి ఆలో చింపజేయుస్తుంది. హృదయాలను కదిలి స్తుంది, కన్నీటిని రప్పిస్తుంది; ఆనంద డోలికలలో ముంచెత్తుతుంది. మంచి రచ నకు అటువంటి శక్తి సామర్థ్యాలుంటాయి. నాకు తెలిసినంతలో నీవు మారావు. నీలా మరొకరో యిద్దరో మారినా ఆ రచయిత జన్మసార్థకమైనట్టే! అనాటి మన పురా ణాలు కూడా సంఘంలోని మంచి చెడులను నాటి పర్యవసానాలను నరకం ... స్వర్గంల ద్వారా కళ్ళకు కట్టేనట్టు చూపిం చాయి. ఇప్పటి ఈ సమస్యలన్నీ [illegible]
కథావస్తువుగా తీసుకొని చక్కని కథలు సాగిస్తున్నారు. దీనివల్ల ఒక విశ్వయం స్పష్టమౌతూ ఉంది; రచయితలకు సంఘంలో ఎప్పుడైనా ప్రథమస్థానం ఉండా లని. వారిని అటు ప్రభుత్వము, యిటు ప్రజలు సహృదయంతో ఆదరించాలి. వారి వల్ల సంఘానికి ఎంతో మేలు కలుగు తుంది.' చివరి వాక్యాలను వృథంగా పలి పలుకుతూ, గంభీరంగా ముఖ కవళికలను మార్చుకుంటూ అన్నాడు ప్రసాదు.

'నీవు చెప్పినదంతా నిజమే! అందుకు ప్రత్యక్ష సాక్షి నేనే! ఇందులో నీ సహకారం కూడా ఎంతో ఉంది. ఆ విషయాన్ని నీవు విస్మరించినా నేను మాత్రం నా జన్మలో మరిచిపోలేను. నా ఈ జీవితంలో మార్పుకు కారకులు నీవూ, రచయిత్రి జ్యోత్స్న. ఒక విధంగా మంచో, చెడో రోజా కూడా...! పాపం యిప్పుడెలా ఉందో...? ఏం చేస్తూ ఉందో?' దీర్ఘంగా నిట్టూరుస్తూ అన్నాడు ప్రభాకరం.

'ఇందులో నేను ప్రత్యేకంగా చేసిందేమీ లేదు. ఆ రచనల ప్రభావం చాలా గొప్పది. ఆ కారణంగానే నీవు మారావు. నాకు చాలా సంతోషంగా ఉంది. మీ నాన్నగారు, అమ్మ గారు నీలో వచ్చిన ఈ మార్పుకు ఎంతగా ఆనందిస్తారో?'

'సాయంత్రమే మన ప్రయాణం...! అన్నీ [illegible]
ప్రభాకరం.

* * *


'[illegible] ? [illegible] వార్త వింటూనని [illegible]. అసలు కాంత తన మనసెందుకు మార్చు కున్నట్టు?' ప్రశ్నార్థకంగా కామం ముఖం లోకి చూస్తూ ప్రశ్నించింది.

'అది తెలుస్తే లేనిదేముంది? సుందర్ని వివాహం చేసుకోవడానికి దృఢ నిశ్చయం చేసుకున్నట్టు చెప్పింది. అక్కడికి ఒకటికి నాలుగుసార్లు మళ్ళీ ఆలోచించుకోమని తరచి తరచి అడిగాను. లాభం లేకపోయింది.'

కామం ముఖంలోని భావాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంది శారద.

శ్రీపతిగారు ఆమె గది లోపలికి వచ్చి, 'అమ్మా శారదా...! ప్రభాకరం వస్తున్నాడు. బెనారస్‌నుండి యిప్పుడే టెలిగ్రాం వచ్చింది. రిజల్ట్సు తెలిసేంతవరకూ రానని లోగడ ఉత్తరం వ్రాశాడు. ఏ దేవుడు కరుణించి వాడి మనసు మార్చాడో ?' శ్రీపతిగారి ముఖంలో సంతోషం తాండవిస్తూ ఉంది. వారి సంతోషంలో పాలు పంచుకుంది శారద.

'చాలా సంతోషకరమైన వార్త చెప్పారు బాబుగారూ! ప్రభాకరంగారు ఎప్పుడు వస్తు న్నారు ?' ఉత్సుకత ప్రదర్శిస్తూ అడిగింది శారద.



... శ్రీ ...

'ఇలాంటి...తే...పు... సాయం...శం... రావమ్మా.' ఎన్నాళ్ళకో సంతోషంవల్ల వారి మాటలు తడబడ్డాయి.

ఎంతో సంవత్సరాల తర్వాత తన బిడ్డని చూడడంవల్ల ఉన్నపాటి కడుపుతీపి, హృదయతాపం తోసిన శారద మనస్సు వెన్నలా కరిగిపోయింది. కాని బయటికి చెప్పలేని బాధతో కన్నీరు కార్చింది.

'ఎందుకమ్మా కన్నీరు?' అడిగాడు రామం.

'ఏం లేదన్నయ్యా!' కన్నీరు తుడుచుకుంటూ ముఖంలో సంతోషాన్ని నింపుకోవాలని వ్యర్థ ప్రయత్నం చేస్తూ అంది.

'లేదమ్మా! నానుండి ఏదో దాస్తున్నావు.'

'ఏముందన్నయ్యా...? ప్రపంచంలో నా కోసం బాధపడే ప్రాణి ఉంటే ఎలా ఉండేదోనన్న ఆలోచన వచ్చేసరికి అప్రయత్నంగా కన్నీరు వచ్చింది.' దాని చిరునవ్వును ముఖాన తెచ్చిపెట్టుకుంటూ అంది శారద.

'బాధపడకమ్మా! అందరికీ ఆ భగవంతుడే ఉన్నాడు. నాకు తల్లిదండ్రులు లేని లోటుతీర్చి, పెంచి పెద్దచేసిన అత్తమామలకు నేను దూరమయ్యే రోజు వచ్చింది. ఏం చేస్తాం...? ఇదంతా పరిస్థితులు' శారదను అనునయిస్తున్నట్లుగా అన్నాడు రామం.

అతని మాటలకు ఉలికిపడింది శారద—

'అటువంటి పరిస్థితులు ఏమొచ్చాయన్నయ్యా?' గాభరాపడుతూ ప్రశ్నించింది.

విషయమంతా పూసగుచ్చినట్లు శారదకు చెప్పాడు. అన్నీ విన్న ఆమె హతాశురాలైంది.

'గోరుముద్దలు పెట్టి పోషిస్తున్నట్లు, ఇదేమిటన్నయ్యా? కాలం సృష్టించిన సమస్యకే మార్గం తోచక తికమకపడుతూ ఉంటే, నీ అంతట నీవు మరొక సమస్యను సృష్టించుకుంటున్నావా? నీ దెంతటి త్యాగబుద్ధి...? నాకంతా అయోమయంగా ఉంది. ఏం మాట్లాడాలో ఏం చేయాలో తోచడం లేదు. ఇటువంటి స్థితి ఏర్పడుతుందని నేను కలలోకూడా తలచలేదు. ఏది ఎలా ఉన్నా పెద్ద ప్రాణాలకు మాత్రం ఎటువంటి ప్రమాదమూ రాకుండా చూడాలి.' ఆమె ముఖంలో ఆందోళన, ఆదుర్దా స్పష్టంగా కనబడుతూ ఉన్నాయి.

'ఆ బాధ్యతంతా అదేనమ్మా! నాకి కొంచెం నా ఈ ప్రయత్నాల్ని!'

'ఏమో అన్నయ్యా... శాంతి లేని మారి పోయి ఇటువంటి సమస్యలను సృష్టిస్తున్నదనుకోలేదు నేను.' విచారంతో అంది శారద.

'మంచిదమ్మా, నే వెళ్తాను. మళ్ళీ తొందరలో కలుస్తాను. ప్రభాకరం గారితో పరిచయం చేయండి' అంటూ శారదవెంట రాగా హాలువైపు నడిచాడు రామం.

'వెళ్తానండీ!' అనాటి పేపరు చదవడంలో లీనమైపోయిన శ్రీపతిగారితో అన్నాడు రామం.

రామం మాటలు విన్న శ్రీపతిగారు పేపరు మడిచి ఎదురుగా ఉన్న స్టూలుపై ఉంచుతూ 'అదేమిటి బాబూ! ఎక్కడికి వెడతావు? ఈ రెండురోజులూ ఇక్కడే ఉండు మా అబ్బాయి కూడా వస్తున్నాడు. నలుగురితో ఈ ఇల్లు కళకళలాడుతుంది' ఆప్యాయంగా రామాన్ని చూస్తూ అన్నారు శ్రీపతిగారు.

'ఎందుకండీ...? మీకు ఇబ్బంది కలుగుతుందేమో?' నసుగుతూ అన్నాడు రామం.

'భలేవాడివయ్యా...! మాకు ఇబ్బంది ఏమిటి? అన్ని సౌకర్యాలు చూసుకోవడానికి మీ చెల్లెలే ఉందిగా?' చిరునవ్వుతో అన్నారు శ్రీపతిగారు.

'అయినా...?' సందేహిస్తూ నిలుచున్నాడు.

'ఏమిటంటి సంకోచమూ పెట్టుకోకు బాబూ! ఇది నీ ఇల్లే అనుకో...! మా శారదకు అన్నవని, ఆశ్రయమిచ్చి ఆదుకున్నావు. అకారణంగా మాకూ అన్నవనే! నీవెంతమంచివాడవు బాబూ...?'

'నన్ను అనవసరంగా పొగిడేస్తున్నారు. ఇందులో నేను గొప్పగా చేసిందేమీలేదు. అదంతా ఆమె మంచితనం. శ్రమపడి, పరీక్షల్ని పొందింది. ఒక మనిషిగా తోటి మనిషికి చేయవలసినదానికన్న ఎక్కువ ఏమీ చేయలేదు. తన తెలివితేటలతో రాణింపుకు వచ్చింది. అంతే...!' శారదవైపు ఆప్యాయంగా చూస్తూ అన్నాడు రామం.


'నీ మాటలే నీ మంచితనాన్ని బుజువు చేస్తున్నాయి బాబూ! అన్నమంత కట్టి చూడాలా? నీ విషయమంతా ... శారద చెప్పింది. మా ఇంటికి ... వని...' అన్నారు శ్రీపతిగారు.

'అన్నీ ఉత్త కబుర్లే! నా చెల్లెలు శారద చాలా
శకు వాళ్ళపై ఎనలేని అభిమానం. అందుకని 'శారద వివాహం అవక్కరం అదవు
అలా చెప్పి ఉంటుంది.' చిరుకోపం బాబూ...! ఆ నమ్మకం నాకుంది.' అని
పటిస్తూ, శారదను మాస్తూ అన్నాడు శ్రీపతిగారు అంటూ ఉండగానే వంటింట్లో

కబుర్లు ఆపి అంతా భోజనాలు కున్న
మించారు—

(ఇంకా ఉంది)

శేషగిరి – విదేశప్రయాణం



కె.బి.యన్. శర్మ

వాల్తేరుస్టేషన్‌లో 'నేనొచ్చానహోయ్!' అంటూ మెడ్రాస్ మెయిల్ కూసిన కూతకి శేషగిరి అదిరిపడ్డాడు. రైలు స్టేషన్‌కి వాళ్ళిల్లు కూత వేటు దూరంలో వుంది. రైలు కూతకి ఝడుసుకున్న శేషగిరి మూణ్ణెల్ల పాపాయికాదు. ముప్పైఏళ్ల యువకుడు. అయినా మూణ్ణెల్ల పాపాయి లాగా ఝడుసుకుని ముప్పైఏళ్ల యువకుడిలా 'మామ్మోయి ! మెయిలొచ్చేసింది' అని గావుకేక పెట్టాడు. 'ఒక నిముషంలో తెమిలపడి వస్తాను. ఆగరా !' అంటూ లోపల్నుంచి శేషగిరి వాళ్లమామ్మ శాంతమ్మ గారు జవాబు చెప్పింది. ఆవిడల్లా అనటం మూడోసారి. శేషగిరి తండ్రి శర్మగారు విన్నటి మెయిల్ వాల్తేరు స్టేషన్ వదిలి నప్పటినుంచి హడావిడి పడుతున్నాడు. అల్లుు వినుగ్గా 'అమ్మ, రైలు వాల్తేరు స్టేషన్ వదిలేలోపుకు అల్లా అంటునే వుంటుంది నువ్వు కారెక్కు!' అని శేషగిరితో చెప్పి 'అమ్మా ! జంక్షన్‌నుంచి సైకిల్‌రిక్షా పంపిస్తాను. నీమడి పూర్తయ్యాక అందులో రా' అని తల్లితో చెప్పి, మిగిలిన జనాన్ని కారెక్కించాడు. 'వెళ్లండిరా ! చిన్నప్పట్నుంచి కార్లో ఎక్కానా ! నేను సైకిల్‌రిక్షాలోనే వస్తా'నని శాంతమ్మ గారు లోపల్నుంచి జవాబిచ్చింది.

ఆవిడ బందర్లో ఉప్పెనొచ్చినప్పుడు బందర్లోనే ఉంది. అప్పుడుకూడా ఆవిడ హడావిడి పడలేదు. ఇప్పుడు పడదు. హడావిడి పడటం ఖందర్లోనేలేదు. ఇంతకూ శేషగిరి, భార్య శకుంతలతోను, కొడుకుతోను విశాఖపట్నంనుంచి మద్రాసు రైల్లో వెళ్ళి, మర్నాడు మధ్యాహ్నం విమానంలో మెల్‌బోర్న్ వెళ్తున్నారు. ఆ రైలు తప్పితే ఆ విమానానికి అందించే రైలులేదు. అందుకనే శర్మగారు హడావిడి పడుతున్నారు. అయితే సరిగ్గా అందుకే, శాంతమ్మగారు కంగారు పడటంలేదు, మర్నాడు పొద్దున్నగా చెన్నపట్నం జేరిన శేషగిరి మధ్యాహ్నం విమానం ఎక్కేదాకా చేసేందుకు ఏమీ లేనప్పుడు చెన్నపట్నం చేరాల్సిన మెయిలు నాలుగంటాలస్యమైతే వచ్చిన నష్టంలేదన్ని, ఆవిడ అభిప్రాయం. విదేశప్రయాణం అంటే దూరాభారం. చూసుకోవల్సిన విషయాలు చాలా ఉంటాయి. మనుష్యులు రోజూ విదేశాలు వెళ్ళరు కదా ! అందుకని 'స్టేషను మాస్టరికి ఫోను చెయ్యరా అబ్బాయి' అంది. 'అల్లా మనం ఒక మంటే రైళ్లాపరమ్మా' అన్నారు శర్మగారు. 'ఎందుకు ఆపరూ ! నోట్లో నాలికుండాలిగాని !' శర్మగార్నటు కారెక్కనిచ్చి తను పని పూర్తి చేసుకువచ్చి ఎదురింటబ్బాయిని పిల్చి రైలుస్టేషను మాస్టారి నంబరు తిప్పి పెట్టమని బతిమాలుకుని ఆపైన ఆయనటు పలికాక 'నాయిన్నాయినా! నామనవడివాళరైల్లో అమెరికా వో, ఇంగ్లండో వెళ్తున్నాడు. నాకు ఎనభైఏళ్ళు

వాడు — తిరిగొచ్చేసరికి నే బతికుంటానో వుండనో. వో అయిదు నిముషాల్లో వస్తాను కాస్త బండాపు నాయినా. నువ్వేం చెప్పినా. నాకు వినపడదు నాయినా!' అంటూ ఫోను చేసింది. ఆవిడకు మనుష్యుల్ని మంచి మాటాడుకుని పన్ను చేయించుకోడం చాలా అలవాటు,

రైలు స్టేషన్లో ప్రజలు సిగ్నలిచ్చి అయిదు నిముషాలయినా బండి కదల్లేమిటని ఆశ్చర్యపోతుంటే, వో ముసలావిడ రైల్లో ఎవర్నో వెతుకుతూ కనిపించింది. అవిడను దూరంనుంచి చూసి గుర్తించి శేషగిరి పరిగెత్తుకుని ఎదురెళ్ళాడు. అవిడ తను సీసాతో తెచ్చిన నల్లని ద్రవం అతనికిచ్చి' మిరియాల కషాయం ఎంతసేపటికీ సరిగ్గా మరగలేదురా! అందుకని ఆలస్యం అయింది. విమానంలో గాల్లో ఎగురుతుంటే చలిగానికి జలుబు చేస్తుంది. కొత్త దేశంలో జలుబులో దిగి నువ్వు బాధపడ్తావేమో అనుకుని చేసి తీసుకువచ్చాను. మీవాళ్ళకుట్టి కలిగారు. మనుషులకోసం పెట్టినరైళ్ళు మనుషుల కోసం ఆగవూ!' అంటూ ఆవిడ చెప్పుకుంటూ పోతూఉంటే గార్డుబాబు ఇది ఇప్పుడిప్పుడే తెమలక పోవచ్చునని ఈల ఊది జండా చూపించాడు. శేషగిరి పరిగెత్తి రైల్లో పడ్డాడు.

మర్నాడు విమానంలో శేషగిరి వాటి వాటికి ఆ సీసాలోది తాగి పెళ్ళాం పిల్లలకిస్తుంటే పక్కనున్న తెల్ల దంపతులు 'ఇండియన్ షెర్రీ అనుకుంటాము' అన్నారు. 'నో, ఇట్ ఈజ్ మిరియాల కషాయం.' అని చెప్పి కొంచెం రుచి చూడంటూ ఇవ్వబోతున్న తరుణంలో శకుంతల అడ్డుపడి 'వాళ్ళది తాగి చచ్చిపోతే మనల్ని జైల్లో పెడ్తారు' అని చెప్పింది. శేషగిరి తనమామ్మ పెట్టిన మిరియాల కషాయం తాగే భాగ్యం ఆ తెల్ల దంపతులకి లేనందుకు విచారించాడు. మెల్‌బోర్న్‌లో కష్టప్స్ వాళ్ళు తను బండారాలన్నీ లాక్కుంటూ మిరియాల కషాయం కూడా లాక్కున్నప్పుడు, శేషగిరి బాధ ఇంతా అంతా కాదు. అయ్యోతాగాతాగడు లాగానివ్వడు అంత అమూల్యమైనమిరియాల కషాయం మురిక్కాలవకి అప్పజెప్పినప్పుడు శేషగిరి హృదయం బాధతో మూల్గింది. మరి మూల్గిదంటే మూల్గదూ! అతని జీవితంలో 'మిరియాలకషాయం వో మధురమైన మలుపుకి కారణం. అతని ప్రేమనౌక శాంతమ్మగారనే తుఫానులో మునిగిపోకుండా కాపాడిన విశాఖపట్నపు రేవు మిరియాల కషాయం. జై జవాన్, జై కిసాన్‌లాంటి స్లోగన్లు పాప్యులరైన రోజుల్లో, శేషగిరెప్పుడూ 'జై మిరియాలు జై కషాయం' అనేవాడు. ఇంతకూ నే చెప్పబోయేది ఆ మధురమైన మలుపు కథ.

బందర్లో గొడుగు పేటుంది. గొడుగు పేటలో వో మూడురోడ్ల కూడలుంది. అక్కడో పద్దెనిమిదో శతాబ్దపు ఇల్లుంది. అందులో శాంతమ్మగారుండే వారు. ఆవిడ ఆ పేటలో ఉన్న మీనాక్షమ్మక్కయ్య, సుబ్బాయమ్మక్కయ్య మొదలుగాగాల అక్కయ్యలతో, మాచమ్మాదిగా గల వదినలతోను పట్టుంగా ఉంటూ ఆ గొడుగుపేటని తన గొడుగు కింద తెచ్చుకుని ఏకఛత్రాధిపత్యంతో పాలించేది. సామ్రాజ్య విచ్ఛిన్నతి ఇష్టం లేక పోవడం చేత కొడుకు శర్మకి విశాఖపట్నంలో ఉద్యోగం అయినా ఆవిడ బందర్లోనే పాతుకుపోయింది. ఇంతకూ శాంతమ్మగారికి అష్టాచెమ్మా ఆడ్డం ఇష్టం. అందుకని నిజజనాల్తో 'ఒక ఆట వేస్తూ కబుర్లు చెప్పుకుందాం' అనేది. వాళ్ళ 'పానకంలో పుడకలాగా అందర్ని ఆడిపోసుకునేటప్పుడు మధ్యలో అష్టాచెమ్మా ఏమిటమ్మా' అనేవారు. శాంతమ్మగారు పట్టు విడుపు తెలిసిన మనిషి. నోరు మంచిదైతే ఊరు మంచిదౌతుందని దృఢంగా నమ్మే మనిషి. అందుకని ఆవిడ తీగ తెగేదాకా లాగదు. సూర్యుడస్తమించని ఆంగ్ల సామ్రాజ్యపు సింహాసనం అల్లల్లాడి వస్తు...

ఓం నమః శివాయ

కం॥ మల్లేశా మరచితివా మల్లికార్జున
నాదీనారవళిన్
మానమూ లేక మోసమూ నర్పించితినే
నీ నామావళి మల్లయ్యరో॥

కం॥ మమత మమకారమే వద్దు మనిషిని
మాయజాలములో మూర్ఖనైతిన్
మంత్రతంత్రాల మర్మమెరుగ మహేశా
మునుపే తెలియక మోసపోతి॥

కం॥ మల్లన్న, శివన్న, ఇవ్వమన్న
మల్లేశా నీ మహిమ నరయనసమర్థన్
మహానందీశ్వరా మదీయ మహోత్సవ
మనోజ్ఞ నృత్యంజయా॥

కం॥ మనస్సు నల్ల కల్లోల మయ్యె
మధురాతి మధుర మనురాగ మిమ్మంటిన్
మహాపరాధమేమి మలమల మాడి
మతిభ్రమణమే నాకికన్॥

రచయిత్రి: అనామధేయి

(ఈ పద్యాలు రాసినవారి పేరు భారతదేశంలోని వారందరికీ సుపరిచితమే. కాని వారి కోరికపైన వారు పేరుతో ప్రచురిస్తున్నాము — సం॥)

శేషగిరి...

అల్లాంటి రోజుల్లో గుంటూర్నుంచి పెదవర్రు రామాయమ్మగారు కొడుకు సీతారామయ్యగారి ఉద్యోగరీత్యా బందరొచ్చింది. బందర్లో అద్దిళ్ళు అంటూ కట్టరుకదా! అందుకని కొత్తగా వచ్చిన జనాలు ఉన్న ఇళ్ళల్లోనే వరుసలు కలుపుకుని ఇమిడిపోతారు. ఒంటరిగా ఉన్న శాంతమ్మగారికి ముద్దో కుటుంబం అసరాగా ఉంటుందని కొడుకూ పేట జనాలు అనుకుని ఆవిడింట్లో రామాయమ్మొదినా వాళ్ళ నెలకు అయిదు రూపాయలు అద్దె కుండేటట్టు నిశ్చయించారు. రామాయమ్మొదినకు గవ్వలాటంటే ఇష్టమని, తనకు తట్టి పిలిస్తే పలుకుతుందని శాంతమ్మగారు ముచ్చట పడింది. తనలాగే [illegible] [illegible] చెప్పటం రామాయమ్మొదినకు కూడా ఇష్టమని గ్రహించి సంబరపడి పోయింది.

అయితే రామాయమ్మొదిన గుంటూర్లో [illegible] వాళ్ళ [illegible] మనిషి. ఆవిడ [illegible] [illegible] అన్నది. రామాయమ్మొదినకు శాంతమ్మగారి గొప్పలు [illegible] [illegible] [illegible] [illegible] గా ఉంది. సీతారామయ్యగారి చిన్నప్పుడే, ఆవిడ భర్త పోతే, (శాంతమ్మగారు కర్మని పెంచినంత బాగాను) [illegible] [illegible] పెంచింది. గుంటూర్లో అది [illegible] [illegible]. ఆవిడ కొడుకూ గవర్నమెంటుద్యోగం చేస్తున్నాడు. ఆవిడ కోడలు అక్కమ్మ శాంతమ్మగారి కోడలు శారదమ్మ కంటె అణకువగల మనిషి. అందుకని ఏలుబడొచ్చినప్పుడల్లా 'నేను సర్వ స్వతంత్రురాలిని సుమా!' అన్న ధోరణితో రామాయమ్మొదిన మాట్లాడేది.

వోసారి విశాఖపట్నం వెళ్ళొస్తూ, మురవలు శేషగిరి కిష్టమని తొక్కుడు లడ్డూలు, జీడిపప్పు పాకం తేనెరంగు హల్వా అన్నీ తలో వీశె తీసుకుంది శాంతమ్మగారు బజార్లో. అయితే ఆవిడ చేసిన పొరపాటు రామాయమ్మొదిన్తోడు తీసుకు వెళ్ళటమే. రామాయమ్మొదినకు ఆ కొనడం పద్ధతి ఉత్త బడాయిలుగా కనిపించింది. తన ఎదురుగుండా ఆవిడ అవన్నీ కొనడం ఉత్త ఖర్చుగా కనిపించింది. రామాయమ్మొదిన [illegible] చూస్తూనే [illegible]తుంది. అందుకని ఆవిడ దృష్టి కిల్లాంటివన్నీ ఉత్త డాబులు కింద కనిపిస్తాయి. ఈ విషయంలో ఆవిడ దృష్టి లోపమే కాని శాంతమ్మగారు నిజంగా కావాలని చెయ్యలేదు. ఆవిడెప్పుడు విశాఖపట్నం వెళ్ళినా ఈ సరంజామా అంతా తీసుకునే వెళ్తుంది. కాని రామాయమ్మొదిన కావిషయం తెలియదు. తెలిసినా ఒప్పుకోదు. ఆవిడ అనుమానం 'అంత వేడి మిఠాయి తింటే పిల్లలకి జబ్బు చెయ్యదూ! నేను తప్తే మా శకుంతలకైనా సరే అంతంత కొనను' అన్న మాటల్లో చూపించింది. 'నేనూ కొనగలను కాని పిల్లలకి మంచిదికాదని కొనను తెల్సా' అన్న అర్థం



ధ్వనిస్తూ, ఆ మాట అన్నాను కదా అని శకుంతలకో అణాపెట్టి మిఠాయి కొంది. రామాయమ్మొదిన మాటలు శాంతమ్మగారికి దిష్టికళ్ళవాళ్ళ మాటలులాగా వినిపించాయి. మాటకి మాట తెగులు. 'అందరి వంటి తీరు వొలాగా వుండదొదినా! పైగా శుబ్బరమైన తిండి తినే ఇళ్ళల్లో పిల్లలకి అన్నీ అరుగుతాయి. ఏం తిన్నా ఎంత తిన్నా జబ్బు చెయ్యవు.' అని 'మీ ఇంట్లోలాగా కాదు మా ఇంట్లో ఎప్పుడూ శుబ్బరమైన తిండి తింటాం' అన్న భావం స్ఫురింపజేస్తూ అంది శాంతమ్మగారు.

'సీ బందరు బడాయిలకేంగాని శాంతమ్మొదినా! అట్లా చిరుతిళ్ళు తిననిస్తే పిల్లల పళ్ళు పాడైపోతుంది' అంది రామాయమ్మొదినే మొండిగా.

'గుంటూర్నాని వసిపించుకున్నావొదినా! అనవసరంగా గల్లి కట్టాలు పెట్టుకుంటున్నావు. అందుకనే గుంటూర్లడాయి అన్నారు' అంది శాంతమ్మగారు. ఇల్లా ఈ సమశీల ప్రతియువతులకి తమలో సఖ్యమే కాకుండా వివాదం కూడా తలెత్తింది. వాళ్ళిద్దరు ఎతి విషయంలో వివాదపడ్డారో ఆ శకుంతలా శేషగిరులకి వివాహం అవటం విధి విలాసం!

అసలు నిజానికి శాంతమ్మగారికి బడాయిలు చెప్పటం ఇష్టమే. రామాయమ్మొదినకు బడాయిలకి దిగటం అంటా [illegible]! కాని, శాంతమ్మగారి [illegible] బడాయిల విషయంలో ఎత్తి చూపిస్తే శాంతమ్మగారికి కోపం. రామాయమ్మొదినకు [illegible] [illegible] అనుకుంటే కోపం. అసలు మనుష్యులకి తమ గురించి నిజం చెప్పినప్పుడొచ్చినంత కోపం అబద్ధాలు చెప్పినప్పుడు రాదు. ఇందువలన శాంతమ్మగారిని రామాయమ్మొదినని అప్పుడప్పుడు [illegible]. [illegible] ఒకళ్ళ నొకళ్ళనుకుని కోపాలు తెచ్చుకుని, దాన్ని హాలాహలంలాగా మింగీ మింగక ఊరుకున్నారు. శాంతమ్మగారల్లా అది [illegible] గురించి గొప్పలు చెప్పటం మానలేదు. రామాయమ్మొదిన వాటిని కొట్టి పారెయ్యటం మానలేదు.

'బందరు చరిత్ర ప్రసిద్ధికెక్కిన ఊరు. [illegible] వాళ్ళు [illegible] ఊరు.'

'అవును బందరుందంటే మన బ్రతుకు [illegible] బందరారిపోయాయి.'

'జాతీయ కళాశాల బందర్లో వుంది. నాగేశ్వరరావు పంతులుగారిది, పట్టాభి సీతారామయ్యగారిది బందరు. దీనికే మంటావు?'

'అవునమ్మా ఒదినా పద్మాలెప్పుడూ బురదలోనేపుట్టి పెరుగుతాయి.'

'మా ఊళ్ళో దసరాకి చల్లపల్లిరాజా ఏనుగుమీద ఊరేగుతాడు.'

'రేపో మాపో గాంధి నెహ్రూ స్వరాజ్యం తెచ్చేస్తారు అప్పుడు రాజులు మీ ఊళ్ళో ఫిరంగి గుండుకి కనపడకుండా పోతారు.'

'బందర్లో పెసరపునుకులున్నాయి చూసావా...'

'అవీ చూసాను. ఊళ్ళో ఉన్న చోటూ

శేషగిరి...

'దీపావళికి చల్ల రస్తాలో టూటాల యుద్ధం చూసి తీరాలి.'

'కర్రలతో కొట్టుకోడం రాకపోతేసరి అదే మా గుంటూర్లో అయితే...'


'తెలివైనవాళ్ళు, చదువుల్లో ఫస్టు లొచ్చేవాళ్ళు, కవులు బందర్లో పుడతారు. చైతన్యం బందరు సొత్తు.'

'చైతన్యమంటే గుర్తొచ్చిందొదినా! మొన్న సెలవలకి గుంటూరెళ్ళబోతూ గోడ మీద చూస్తే మా పాటాలో గొంగళి కనిపించింది. అదే పోతుందిలే అని గుంటూరు వెళ్ళొచ్చిచూస్తే ఎట్లా ఉన్నది అట్లానే వుంది. ఎక్కడున్నావే బందరూ అంటే నువ్వు పుట్టినప్పుడున్నచోటే అంటుంది.'

వ్రాసుకుపోతే చాలా వున్నాయి. ఇవి కేవలం కొన్ని. ఇట్లా రామాయమ్మొదిన ఛాతీగా శాంతమ్మగారి మాటల్ని గడ్డిపోచలంత కట్టిపారేస్తూ తోసిపారేస్తూ గౌరవం అన్నమాట లేకుండా ప్రవర్తిస్తున్న రోజుల్లో శర్మగారు, పార్వతమ్మగారు, శేషగిర్ని తీసుకుని బందరొచ్చారు. అప్పుడు శేషగిరి, శకుంతలా అమ్మా నాన్నా ఆటలు ఆడుకున్నారు. అది చూసి చక్కగా 'ఈడు జోడు' అంటూ రామాయమ్మొదిన ముచ్చట పడింది. శాంతమ్మగా రవుననలేదు కాదనలేదు. ఒకరోజు ఆటలో భోజనానికి కూర్చోబోతున్న శేషగిరి గడ్డానికి చక్కిలంలో వంగుని వడ్డించి అక్కైన నిటారుగా నిలబడబోతున్న శకుంతల తల తగిలింది. అయితే సరిగ్గా ఆ సమయానికి శేషగిరి నాలిక శేషగిరి పళ్ళ మధ్యనుండి కరచుకుంది. రక్తం వచ్చింది. శేషగిరి భోరుమన్నాడు. ఏం జరిగిందో తెలియని శకుంతల అంతకంటే గట్టిగా బోరుమంది. శేషగిరి ఏడుపు ఆపేసాడు. 'నా తండ్రీ! ఎంత దెబ్బ తగిలిందిరా!' అని శాంతమ్మగారు, 'నిన్నెవరు కొట్టారే?' అంటూ రామాయమ్మొదినా అక్కడికి చేరుకున్నారు. 'చూడొదినా నాలిక తెగి ఎంత రక్తం కారిందో!' అంది శాంతమ్మగారు. 'అవును నన్నా రక్తం చూసి నా మనవరాలు బెదురుకున్నట్టుంది' అంటూ రామాయమ్మొదిన శకుంతలని వాళ్ళింట్లోకి తీసుకు వెళ్ళిపోయింది.

అయిదు నిమిషాల తరువాత అప్పు చెప్తూ ఆడుకుంటున్న శాంతమ్మగారికి, రామాయమ్మొదినకు, ఆఫీసుకు శేషగిర్ని పంపేస్తున్న శకుంతల కనిపించింది, 'ఈడు...జోడు' అంది రామాయమ్మొదిన. అని 'వాళ్ళిద్దరికీ ముడిపెట్టేద్దామా?' అంటూ ఉత్సాహపడింది. శాంతమ్మగారికి దెబ్బ శేషగిరికి తగిలితే ఏడుపు శకుంతల ఏడవటం మొగుడ్ని కొట్టి మొగుడే తెక్కటంలా అనిపించి 'శకుంతలకే నీ పోలికొచ్చినట్టుందొదినా! మరి మావాడికేమో నోట్లో నాలికలేదు' అంది శాంతమ్మగారు.

'అదేమిటొదినా, ఇందాక మీవాడి నాలిక తెగి రక్తం కారిందన్నావు నాలికలేందే ఎట్లా



తెగిందమ్మా! బొత్తి బడాయిలు' అంది రామాయమ్మొదిన.

'తెగిందన్నానుగా. ఇంకెక్కడి నాలిక' అంది శాంతమ్మగారు.

'అయితే నోట్లో నాలికలేని శేషగిర్ని చేసుకుంటే మా శకుంతల సుఖపడుతుందంటావ్?'

'చేసుకుంటే సుఖపడుతుంది నిజమే కాని నీ పోలికొచ్చిన నీ మనవరాల్ని నా పోలికొచ్చిన నా మనవడికి ఛస్తే చేసుకోను' అంది శాంతమ్మగారు.

'చూద్దాం దేవుడెట్లా రాసాడో! ఇంతకూ నేను శేషగిరి బడాయిలు చెప్పగా వినలేదొదినా! అయినా నాతో ఎందుకు చెప్తాడూ! అదిలేదు శకుంతల నాదగ్గర చెప్తూ వుండాలి. అవి నమ్మి ఈ వెర్రిది చెడి పడుతోంది' అంది రామాయమ్మొదిన. శాంతమ్మగారు ఆట కలిపేసింది. 'నువ్వు మనిద్దరి ఆట కలిపేసినట్టు దేవుడు మన రెండు కుటుంబాల్ని కలిపేస్తాడు' అంది పుల్ల ఎగదోస్తూ రామాయమ్మొదిన.

'ఎట్లా కలుపుతాడో చూస్తాగా, నీ పోలికొచ్చిన శకుంతల్ని నా ఇంటికి రానిస్తానా' అంది శాంతమ్మగారు కోపంగా. ఇది జరిగిన కొన్నాళ్ళకే ఇప్పటికే ఆలస్యం అయిపోయిందని ప్రభుత్వం సీతారామయ్యగార్ని రాజమండ్రి ట్రాన్స్‌ఫర్ మీద తోలేసి రెండు కుటుంబాల మధ్య కబురు తెలియక పోడమనే గోడ కట్టేసింది,

ఇవన్నీ ఎప్పుడో చిన్నప్పుడు జరగటంచేత శేషగిరికి గుర్తులేవు, అందుచేత ఎమ్మెస్సీ మొదటేడు చదువుతున్న శకుంతల్ని వాళ్ళ మామ్మ అనుమతి లేకుండా, ఆవిడ ఆ అమ్మాయెవరో తెలిపిస్తే ఛస్తే ఒప్పుకోదని తెలియక, హఠాత్తుగా ప్రేమించాడు. ఆ ప్రేమ జ్యోతి అతన్లో వెలుగుతుండటంచేత నల్లటి శేషగిరి తెల్లగా పాలిపోయినట్టు కన్పించసాగాడు. అందుకని ఆయేడాది చివర గాలి మార్పుకి ఖరగ్‌పూర్ వెళ్ళాడు. అక్కడ ఎమ్. టెక్ చదువుతున్న రోజుల్లో శకుంతలతో 'నిన్ను నేను ప్రేమించాను శకూ! ఇందాక అస్తమించిన సూర్యుడు, కాసేపటికుదయించే చంద్రుడూ సాక్ష్యం, అంటూ ప్రేమను వ్యక్తపరిచాడు. దానికి శకుంతల 'మా మామ్మనడిగి చెప్తా' నంది అయితే ఈ సిగ్గుల మొలకకి, బుద్ధిగా తలొంచుకుని నడిచే బాలకి, తియ్యటి పలుకుల కోలికికి, రామాయమ్మగారి లాంటి బామ్మ వుంటుందని శేషగిరి అనుకోలేదు పిల్లల నడతబట్టే పెద్దవాళ్ళ ప్రవర్తనూహించటం కష్టంకదా! సీతారామయ్యగారికి పదహారో నివాస స్థలంగా ప్రభుత్వం ఏలూర్ని నిర్ణయించింది. అందుచేత ఎమ్మెస్సీ పూర్తి చేసుకుని శకుంతల వాళ్ళ బామ్మని 'బామ్మా! బామ్మా! నేను శేషగిర్ని ప్రేమించనా వద్దా!... అని అడగటానికి ఏలూరెళ్ళింది.

శకుంతల వాళ్ళబామ్మ నడిగేలోపల కాలక్షేపానికి శేషగిరి ఖరగ్‌పూర్‌నుంచి వచ్చి విశాఖపట్నంలో లెక్చరర్‌గా చేరాడు. శకుంతల సమాధానం తెలియడానికి చాలారోజులు

కట్టింది. సమాధానం తెలియక శేషగిరి అల్లల్లాడి పోయాడు. ఆ పైన నిద్రలో 'శకూ! నన్నెన్నాళ్ళిల్లా బాధపెడ్తావ్!' అంటూ కలవరించటం మొదలు పెట్టాడు. అల్లా కలవరించి కలవరించి కొన్నాళ్ళకి నిజమైన ప్రేమికుడిలాగా బెంగ జ్వరం తెచ్చుకున్నాడు. కలవరింతలూ, జ్వరం చూసి పార్వతమ్మగారు పిల్లాడ్నేదోగాలి పట్టుకుందని అనుకుని భూతవైద్యుణ్ణి పిలిపించే ప్రయత్నంలో ఉండగా తన నావహించింది గాలికాదని. కేవలం ఘాటు ప్రేమ అని అది మాడుగుల ఆవాలంత ఘాటైనదని చెప్పాడు. అమ్మాయి అందచందాల గురించి చదువు సంధ్యలగురించి చెప్పాడు అబ్బాయి ప్రయోజకుడయ్యాడని ఆవిడ సంతోషించి శర్మగారితో చెప్పింది ఆయన 'చూద్దాం' అన్నారు.

అయితే పొంచున్న ప్రమాదం సీతారామయ్యగారి రూపంలో బయట పడింది. ఆయనో రోజు సంచీపుచ్చుకుని వీళ్ళింటికి వచ్చి తన కథ చెప్పాడు అబ్బాయి ప్రేమించిన అమ్మాయి తెలిసిన వాళ్ళమ్మాయి అవటం [illegible] సినిమాల్లోలా జరిగింది. సినిమాల్లో అల్లా తెలియటం చిక్కులను విడదీస్తే ఇక్కడ కథని చిక్కుల్లో పడేసింది. శకుంతల, బాటనీ చదవనా జూఆలజీ చదవనా మొదలైన అన్ని విషయాల్లో లాగానే వాళ్ళబామ్మని 'శేషగిరిని తిరిగి ప్రేమించనా? వద్దా? అతని హృదయం అతనికి వాపసిచ్చేయనా?' అని అడిగింది. ఆవిడ 'ఎవరా బాబుడు? ఎంతెంతతని ఆస్తిపాస్తులు?' అంటు ప్రశ్నించింది. ఇక్కడ ప్రేమగురించి రెండుముక్కలు చెప్తాను. అబ్బాయిలు సాధారణంగా అమ్మాయి అందచందాలు చూసి ప్రేమిస్తారు. అమ్మాయిలు ఇతగాణ్ణి మనం ప్రేమించి ఉండకుంటే పరవాలేదు మనం పెళ్ళాడ్తామేమో అప్పుడీ అబ్బాయి మనకి కావలసిన చీరలు నెలకోటి (రెండా?) కొనిపెట్టగలడా?' కొనిపెట్టగలిగినా చెముడు నటిస్తాడా మొదలైన విషయాలన్నీ క్షుణ్ణంగా పరిశీలించి మరీ ప్రేమిస్తారు. అమ్మాయిలకి ప్రేమించిన అబ్బాయి తాలూకు ఆస్తిపాస్తులు వాళ్ళకి కావల్సినవి అందుకోటానికి మెట్లు. ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే శకుంతల బామ్మనడిగి చెప్తానని వాయిదా వెయ్యటంలో శేషగిరి గురించి వివరాలు సంపాదించటానికి వ్యవధి సంపాదించింది. తిరుబడిగా అన్నీ సేకరించి వాళ్ళ బామ్మ అడిగినప్పుడన్నీ సవివరంగా చెప్పింది. కాని శేషగిరికీ, శకుంతల తను చేస్తున్న

శేషగిరి...

వివరాలు సేకరించి గురించి విశ్వ్రాణా తెలియచేస్తుంటా చాలా అమాయకురాల్లా కనిపించింది. (అతి అమాయకురాలైన అమ్మాయి; ప్రేమ విషయాల్లో అతి తెలివైనవాడిని అనుకునే అబ్బాయికంటే కొద్ది గొప్ప తెలివైంది. తమ్ముళ్లారా! దగా పడకండి!) రామాయమ్మగారు ఈ శేషగిరి భలానా శాంతమ్మొదిన మనవడిగా పోల్చుకుంది. అప్పుడు మనోవీధిలో గతం మెరిసింది. అంతలో శేషగిరికి నోట్లో నాలిక లేదు అన్న మాటలు వినిపించాయి. ఆపైన శాంతమ్మొదిన శపథం గుర్తొచ్చింది. 'అప్పుడేం చేస్తాక్ శాంతమ్మొదినా? నీ మనవడు నా మనవరాల్ని ప్రేమించాడు మన్నావు' అంటూ వికటాట్టహాసం చెయ్యబోయి పళ్లూడిపోయాయని గుర్తొచ్చి అని మానుకుని ఈ కట్నాంటి మొగుడు రావటానికి మళ్ళీ బంగారుపూల పూజ చేసుంటావు చెప్పవే' అని మనవరాల్ని ముద్దుగా నిమిరింది. ఆపైన తన కొడుకైన సీతారామయ్య ఏ విషయం శాంతమ్మొదిన కొడుకైన శర్మగారితో కదనని [illegible] తోసేసింది.


ఆ విధంగా సదరు శకుంతలెవరో పోల్చుకున్న శర్మగారికి పార్వతమ్మగారికి నోట్ [illegible]

శర్మగారికి తన తల్లి శపథం గుర్తొంది. అందుకని భయపడ్డారు. పార్వతమ్మగారికి రామాయమ్మ పిన్నిగారు గుర్తొంది. అల్లాంటావిడ మనవరాలు తన కోడలుగా వస్తే... అని ఆలోచించి భయపడింది. ఏ సంగతి కబురుపెడతాం అంటూ సీతారామయ్యగార్ని ఏలాగు బండెక్కించారు.

ఆపైన వాళ్లు ముళ్ళీశ్వరి హైట్లో 'మనకా పిల్ల వద్దురా' అని శేషగిరితో చెప్పి చూసారు. 'సరే! ఆ పిల్ల మనకొద్దు. నేను మీ సంతోషంకోసం ఆ పిల్లను పెళ్లి చేసుకోను. కాని...నేను ఏ పిల్లనూ చేసుకోను నాన్నగారూ! చేసుకోనమ్మా!' అని చిటికెనవేలుతో ఎన్టీఆర్‌లా కన్నీళ్లు తుడుచుకుని ఏఎన్నార్‌లా తల నూటెనభై డిగ్రీలు తిప్పాడు. అప్పుడు తల్లి హృదయం ద్రవించి 'శకుంతలకి వాళ్లమ్మ అక్కమ్మగారి పోలికొచ్చుండచ్చు. రామాయమ్మ పిన్ని పోలికొచ్చిందన్నదూటి మనకు నిశ్చయం లేదు కదా! అందుకని మీ అమ్మగారికి చెప్పకుండా అమ్మాయిని చూసొద్దాం. మిగిలిన విషయాలు ఆపైన ఆలోచిద్దాం' అన్నారు పార్వతమ్మగారు.

వీలాలో పెళ్లిచూపులువిర్పాటయ్యాయి. [illegible] 'ఇంతలో మీరువచ్చారు [illegible]' అంటూ శకుంతల తమ్ముడితో శేషగిరి తల్లిదండ్రులు పలకరించారు. 'అవును' అంటూ శేషగిరి కాబోయే బావమరిదికేసి అభిమానంగా చూసాడు. ఇంటికి వెళ్లాక కాళ్లకు నీళ్లు, తుడుచుకోడానికి తువ్వాళ్లు, కూర్చోడానికి కుర్చీలు, తాగడానికి కాఫీలు ఇవ్వడమయ్యాక రంగంమీదకి రామాయమ్మగారొచ్చి 'పిల్లల ముచ్చట్లు పెద్దవాళ్లు తీర్చటం ముఖ్యం' అంది. ఆ మాటలు తన తల్లికి జీరవేయబడటానికి అన్నవిగా శర్మగారు గుర్తించారు.

కాస్సేపటికి శకుంతల వెనులికన్ను పట్టుచీర కట్టుకుని, ముగలిపూల జడేసుకుని, నగలు మెడలో దిగేసుకుని పెళ్లిచూపులకి పూర్తిగా తయారయివచ్చి ఎదురుగుండా కూర్చుంది. శేషగిరికి చిన్నప్పుడు వాళ్లమ్మ తీయించుకున్న ఫోటోలు గుర్తొచ్చాయి. 'ఎమ్మెస్సీ చదివిందేమో' అని గొణుక్కున్నారు శర్మగారు. పార్వతమ్మగారు కాలేజీ అమ్మాయిల మీదొచ్చిన కార్టూన్లు జ్ఞాపకం తెచ్చుకుని నాటితో శకుంతలను పోల్చుకుని చూసి ఆశ్చర్యపోయారు. ఈ అమ్మాయేనా తను ప్రేమించింది అంటూ శేషగిరి కనుమానం వచ్చింది. తరువాత ఆనాటి ముచ్చటకే లోపమూలేకుండా హార్మోనీశృతి పెట్టుకుని 'నమసాలింత నడిచి వచ్చితినా' పాడింది. పార్వతమ్మగారు తన పెళ్లిచూపులప్పుడు ఆ పాటే పాడారు. ఆ మధురస్మృతితో ఆవిడ శర్మగారికేసి, ఆయనకు అదే గుర్తొచ్చి ఆయన ఆవిడకేసి చూసారు. మనం మధుర స్మృతుల్లో [illegible] [illegible] 'నా పాట నచ్చిందా గిరి' అంది. శేషగిరి [illegible] 'ఏలాగున్నా!' అన్నారు. 'ఊం' అంది, శర్మగారు [illegible]. శేషగిరి [illegible]



చంలో పడ్డాడు. పార్వతమ్మగారు ఆపేక్షగా వాళ్ళ అబ్బాయికేసి చూశారు. 'మా అమ్మాయి చదువుకున్న కొంచెం పూర్వోత్తరపు పిల్ల. అన్నీ పన్లు చెయ్యగలదు' అంటూ లక్ష్మమ్మగారు చెప్పాల్సినమాట పార్వతమ్మగారితో చెప్పారు. 'మా ఇంట్లో పెంపకం అట్లాంటి ఇట్లాంటి పెంపకం కాదు. శాంతమ్మొదినకి తెలుసు' అంది రావమ్మగారు. అందరి గుండెల్లో రాము డోళ్ళు మోగాయి. 'ఊరుకోఅమ్మా' అన్నారు జీవితంలో మొదటిసారి సీతారామయ్యగారు. 'మా అమ్మని సంప్రదించి ఉత్తరం వ్రాస్తాం' అన్నారు శర్మగారు నీరసంగా. 'చిన్నవాళ్ళ ముచ్చట్లూ...' అంటూ దీర్ఘం తీసింది రామాయమ్మగారు.

విశాఖపట్నం వెళ్ళాక 'మీ మామ్మ నొప్పించే పూచీ నీది' అన్నారు శర్మగారు. 'వోష్' అన్నాడు శేషగిరి. ఆయన ఆ పనిలో గల కష్టనిష్ఠూరాలు కథాకమామీషు చెప్పాక 'వోష్' అన్న శేషగిరి 'ఉస్సు' రన్నాడు. 'ప్రేమికులకి నేను ఫలానా అమ్మాయిని ప్రేమించాన్రోయ్. నాకూ ప్రేమించటం వచ్చం'టూ కాలరెత్తుకుని తోటి యువకుల మధ్య తిరగటంలాంటి సంతోషాలతోపాటు మామ్మలు అమ్మమ్మలు మొదలైన కొఱకరాని కొయ్యలని పెళ్ళి కొప్పించడంలాంటి గురుతరమైన బాధ్యత లుంటాయని పాపం శేషగిరి ఆరోజు గుర్తించాడు. హాయిగా ప్రేమించకపోయినా బావుండుననుకున్నాడు శేషగిరి వాళ్ళ మామ్మను తలుచుకుని. జరిగిపోయిందేమో జరిగిపోయింది ఇంక ప్రేమించను, అనుకున్నాడు. అల్లాంటి ముహూర్తంలో శేషగిరికి శకుంతల జాలీాకు అమాయకమైన కళ్ళు గుర్తొచ్చాయి. ఆపైన 'మా బామ్మ నడిగాను గిరీ' అన్నమాటలు నేపథ్యంలో వినిపించాయి.' నీకోసం నేను మా బామ్మ నడిగాను. నా కోసం నువ్వు మీ మామ్మ నడగలేవా? అడగవూ! నాకోసం అడగవూ!' అంటూ శకుంతల నెమ్మం గదిలోపి అన్ని వస్తువుల్లోంచి ప్రశ్నించింది. తను అడగలేడా! ఎందుకు అడగలేడు! నుహ్ అయితే మామ్మ ఏడ్స్తుంటుంది అంతేగాని చెట్టంత ఎదిగిన అన్ను కొట్టదుకదా. నిశ్చయమైతే పేరు. అయినా బందరో ఎక్కరూలేరు.

(3వ పేజీ చూడండి)

త్రిభిః పుత్రస్య పుత్రతా



బులుసు వెంకటరమణయ్య * ధర్మపథం

తమ పుత్రులు ఐశ్వర్యారోగ్యాదులతో క్షేమంగా ఉండవలెనని తల్లి దండ్రులు కోరుతూ ఉండడం సహజం. వాళ్ళకోసం ఎన్నో కష్టాలు పడతారు. తమ సుఖాన్ని ఎంతమాత్రమూ లెక్కించరు. అయితే— ప్రతిఫలాపేక్షతో ఇలా చేస్తారని అనుకో కూడదు. అయినా— పుత్రులు పెద్దవారైన తర్వాత— వార్ధక్యంవల్ల శక్తిహీనులైన తలిదండ్రులను ఆదుకొని, కృతజ్ఞతను చూపుతూ వారికి పరిచర్యచేస్తూ ఉంటారు.

పుత్రునివల్ల ముఖ్యంగా కోరవలసింది వంశం విచ్ఛిత్తి కాకుండా వుండడానికి వివాహం చేసుకుని సంతానవంతుడు కావడం. మరిన్నీ, తనకు పుత్రుడు కలగకపోతే 'పుత్' అనే నరకంలో పడిపోతాడట! అలా పడిపోకుండా రక్షించడంవల్లనే కుమారుడికి 'పుత్+త్రుడు' అనేపేరు వచ్చిందని ధర్మశాస్త్రాలలో ఉన్నది. కొడుకు తండ్రిని పున్నామనరకం నుండి రక్షించే వాడన్న మాట!

ఈ నరకం సంగతి అలా వుంచి— చూడగా పుత్రుడు తగిన పుత్రుడని అనిపించుకొనుటకు— ఆతడు ముఖ్యంగా మూడు పనులు చెయ్యవలసి వుంటుంది— వాటిని గురించి కూడా ధర్మం యిట్లా చెప్తూ ఉన్నది.

'జీవతోర్వాక్య కరణాత్
ప్రత్యబ్దం భూరి భోజనాత్,
గయాయాం పిండదానేన
త్రిభిః పుత్రస్య పుత్రతా'

తలిదండ్రులు బతికి వున్నప్పుడు వారి చెప్పుచేతలలో వుండి, వారి ఆజ్ఞలను పాలించడం ఒకటి. వారు మరణించగా— ప్రతి సంవత్సరం వారి మృత తిథులలో— వారి ఆత్మలు తృప్తిపడడం కోసం ఎక్కువగా భోజనాలు పెట్టడం రెండు. గయాక్షేత్రం పితృదేవతల ముక్తికి ప్రధానం కాబట్టి, అక్కడికి పోయి పిండప్రదానం చెయ్యడం మూడు. ఈ మూడూ జరిపినప్పుడే పుత్రుడు నిజమైన పుత్రుడు కాగలడని దీని అభిప్రాయం.

కొందరు 'ప్రత్యబ్దం భూరి భోజనాత్' అని దానికి బదులుగా 'వృషోత్సర్జన కర్మణా' అని చెప్తున్నారు. పితరులు మరణించిన తర్వాత వృషోత్సర్జనం చేయడం పుత్రుడు చెయ్యవలసిన రెండవ కార్యమని వారి అభిప్రాయం. అచ్చువేసి ఆబోతును విడిచిపెట్టడం వృషోత్సర్జనం. అది పశుసంపదయొక్క వృద్ధికి కారణమైనందున, అది కూడా ప్రత్యాబ్దికమువలె ప్రధానమైనదని గ్రహించవలెను.

ఈ మూడూ ముఖ్యములైనా, ఈ మూడింటిలోనూ తారతమ్యం ఉన్నది. చివరి నుంచి క్రమంగా మూడున్నూ, ఒకదానికంటె ఇంకొకటి గొప్పది. అంటే గయా శ్రాద్ధం కంటె ప్రతి సంవత్సరం తలిదండ్రులకు పెట్టే ఆబ్దికం గొప్పది. అంతకంటే గొప్పది తలిదండ్రుల మాట వినడం! అలా, వారి ఆజ్ఞప్రకారం నడుచుకొనే పుత్రుడు, తక్కినవాటిని జరపకపోయినా లోటు అనిపించదు. వారిమాట వినకుండా, వారిని గరింపిన శాస్త్రవిహిత కర్తవ్యాన్ని చేసినా ఏమీ ప్రయోజనం ఉండదు.

పెద్ద కథ ప్రారంభం!



✷ 'సుమీ! సుమీ! మన రాజాకి హైద్రాబాద్ ట్రాన్స్‌ఫర్ అయిందట ఉత్తరం రాశాడు.' సారధి సంతోషంగా సుమిత్రని పిలిచాడు.

'ఏదీ ఉత్తరం యిలా యివ్వండి. ఎవ్వడొస్తున్నాడట?' వంటగదిలో పని చేసుకుంటున్న సుమిత్ర సంభ్రమంగా వచ్చింది.

'రేపు వస్తున్నాడు. ఏమోయ్! పెద్ద మీ చెల్లాయి, ఉత్తరం వ్రాయగానే వచ్చేసిందని తెగమురిసి పోతున్నావుగా! మా తమ్ముడు నేను ఉత్తరం వ్రాయకుండానే వచ్చేస్తున్నాడు.' ఉత్తరం అందిస్తూ సారధి కవ్విస్తున్నట్లు అన్నాడు.

'మీకు అలాంటి పక్షపాతమేమున్నా ఉందేమో! నాకు సంధ్య వచ్చిందంటే ఎంత సంతోషంగా ఉందో, రాజా వస్తున్నాడన్నా అంత సంతోషమే!' సుమిత్ర నవ్వుతూ ఎదురుదెబ్బ తీసింది. సారధికూడా నవ్వేశాడు.

• • •

రైలురావడం లేట్ అని తెలియగానే రాజాకి నీరసం వచ్చేసింది. విసుగ్గా ప్లాట్‌ఫామ్‌మీద పచార్లు చేశాడు. మనసెప్పుడో రెక్కలు కట్టుకొని, అన్న, వదినలదగ్గర వాలింది. 'ఉద్యోగం! ఉద్యోగం!' అని దొరకనన్నాళ్ళు తెగకలవరించాడు. ప్రొబేషనరీ ఆఫీసర్‌గా చేరినప్పటినుండీ ట్రాన్స్‌ఫర్ల మీద తిరగడమయిపోయింది. సంవత్సరం తర్వాత అన్న, వదినలని చూడటమేకాదు, ఇంకో ఆరు నెలలు గ్యారంటీగా వాళ్ళదగ్గర ఉండబోతున్నాడు. 'ఈ తలంపుతో మనసు ఆహ్లాదకరమయింది రాజాకి! 'వెధవట్రైన్లు! ఎప్పుడూ లేట్‌గానే వస్తాయి. చిరాకు పడ్డాడు. సిగరెట్ వెలిగించుకుంటూ యథాలాపంగా ప్రక్కకి చూసిన రాజా ఉలిక్కిపడ్డాడు. దూరంగా, ఎవరో ఇద్దరు నిల్చొని మాట్లాడుకుంటున్నారు. అందులో అమ్మాయి మొహం రాజాకి స్పష్టంగా కన్పిస్తోంది. అతడు మాత్రం రాజావైపు వీపుపెట్టి నిల్చొనున్నాడు. 'ఆ అమ్మాయి!... అవును మంజులే! సందేహంలేదు' అనుకోకుండా చూసినందుకు కొంచెం ఆశ్చర్యమన్పించింది. ఇంతలో రాజాకి అనుమానం వచ్చింది. 'తనని మంజుల చూసిందా?' ఎందుకో తనని చూసేవుండచ్చన్పించింది రాజాకి. అక్కడ నిల్చోవడానికిక మనస్కరించలేదు. బుక్స్ కొనుక్కోవడానికి బుక్ స్టాల్‌వైపు [illegible]

చేసుకోవాలని మహోత్సాహపడ్తాడుకేంటి! పూర్ ఫెలో...' వాళ్ళకి కొంచెం దూరంగా ప్రక్కగా, వెళ్తున్న రాజాకి మాటలు విన్పించి ఉలిక్కిపడి తలెత్తాడు. మంజుల నవ్వుతోంది—అతి నిర్లక్ష్యంగా, గర్వంగా! అతడు రాజాకేసి, కుతూహలంగా చూశాడు. రాజా దిమ్మెరపోయాడు. అతడు దిగ్భ్రమ నుంచి తేరుకునేలోపల, పెద్ద శబ్దం చేసుకుంటూ రైలువచ్చి ఆగింది. జనం హడావుడిగా పరిగెత్తుతున్నారు. ఆ గుంపులో మంజులా, అతడు ఎక్కడ కలిసిపోయారో రాజాకి కన్పడలేదు. సీటు వెతుక్కొని, కొంచెం విశ్రాంతిగా కూర్చొన్న రాజాకి, మంజుల మాటలు గుర్తుకువచ్చాయి. చిత్రమైనవ్వొకటి లీలగా, రాజా పెదాలమీద నర్తించింది. 'మంజుల మారలేదు. అప్పుడెంత గర్వంగా, నిర్లక్ష్యంగా ఉండేదో, ఇప్పుడూ అలానే ఉంది. నిజాన్ని మరుగు పరచి, తను వింటుండగానే, తనగురించి. హేళనగా మాట్లాడటానికి ఎంత ధైర్యం! మొదటినుంచీ యింతే!...' రాజా మనసు గతంలోకి జారిపోయింది.

* * *

'ఒరే. కొంచెం జోరుతగ్గించి నడవరా! కబుర్లు చెప్పుకుంటూ సర్దాగా వెళ్ళచ్చు' ముందు విసురుగా వెళ్తున్న మంజులని కవ్విస్తూ అన్నాడు రామకృష్ణ. అప్పటికి రాజా రెండు సార్లు చెప్పి చూశాడు. రామకృష్ణ వినలేదు. నెమ్మదిగా, తమ దారిన తాము వెళ్ళిపోయే ఆడపిల్ల జోలికి వెళ్ళడుకాని, రోడ్డుమీద వెళ్ళేవాళ్ళంతా, తననే చూస్తారని, తనగురించే మాట్లాడుకుంటారని, అపోహపడి విరుచుకుపడే మంజులలాంటి వాళ్ళని కవ్వించటమంటే మహా సర్దా రామకృష్ణకి. రాజా ఎదురుచూస్తున్న పిడుగు పడనే పడింది. ఎటొచ్చీ దారితప్పి రాజా మీదే పడింది.'

'సిగ్గులేదూ! ఆడపిల్లల వెంటపడటానికి ఈసారిలా చేస్తే...' కాలి చెప్పువైపు చూపిస్తూ, రామకృష్ణ నేమంటానికి ధైర్యం చాలక, రాజాని బెదిరించింది. మొదట విస్మయం కల్గినా, కోపంతో. ఆత్మాభిమానం దెబ్బతిన్నట్లయి, ముఖం ఎర్రపడింది రాజాకి.

'నాకాలికే ముందోచూడు!' నల్లగా, 'నిగనిగలాడే పాయింటెడ్‌షూని చూపిస్తూ, 'అతి నిర్లక్ష్యంగా అన్నాడు రాజా! కదిలి వెళ్ళిపోతున్న రాజానిచూస్తూ, ఒక్కక్షణం; అలాగే నిర్ఘాంతపోయి నిలబడింది మంజుల! అవమానంతో కృంగిపోతూ నిలబడ్డ మంజులని చూసి, కొంచెం బాధపడ్డాడు రాజా. 'తనలా అనకుండా ఉండాల్సింది. ఎంతైనా ఆడపిల్ల!'

* * *

రాజా అంటే కాలేజిలో ఆడపిల్లలకి మంచి ఎట్రాక్షన్. గ్లామర్ ఉండేవి. కాలేజీ ఫంక్షన్స్‌లో, అతడి చుట్టూ భ్రమరాల్లా తిరిగే అమ్మాయిల్ని చూసి, అతడంటే, చాలా మంది అబ్బాయిలు ఈర్ష్యపడేవారు, అతనంత అందంగా, ఆ కాలేజీలో ఎవరూ లేరని కాదు. అతడి మాటల్లో, చేతల్లో, చిందులేసే చైతన్యం, చిలిపిగా నవ్వే అందమైన అమాయకత్వం అన్నిటికీ మించిన, అతడి స్నిగ్ధ స్వభావం—ముఖ్యంగా ఆడపిల్లలపట్ల, ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ. అతడి మాటల్లో తొంగి చూసే మృదుత్వం—అమ్మాయిల హృదయాల్లో, 'హీరో వర్షిప్'ని పెంచింది.

తన చిరునవ్వు కోసం, పలకరింపుకోసం అబ్బాయిలందరూ పడిగాపులు పడతారనే అహంకారంతో, మగవాళ్ళందర్నీ దులపరించి పారేసే కాలేజీ బ్యూటీ మంజుల ఆత్మ విశ్వాసానికి. రాజా ప్రవర్తన దెబ్బతీసినట్లయింది.

'ఇంతవరకూ తన వైపు కన్నెత్తిచూడ లేదు. కనీసం పలకరించే ప్రయత్నం కూడా చెయ్యలేదు. ఆడపిల్లలతో మాట్లాడని బుద్ధావతారమూ అనుకుంటే అదీకాదు. వనజా, శ్యామలావాళ్ళు పలకరించి నపుడెల్లా, ఎంతో చక్కగా మాట్లాడుతాడని వాళ్ళు తెగ మెచ్చుకుంటారు. తనే బాగా చదువుతాడని, అందంగా వుంటాడని గర్వం! ఇతగాడి అంతేమిటో. ఆ బెట్టేమిటో చూడాలి?' కసిగా, పంతం పట్టినట్లే అనుకుంది మంజుల.

* * *

ఫంక్షన్ అయిపోయేప్పటికి బాగా చీకటి పడిపోయింది. రోజూ తనకు తోడుగా ఉండే తన జూనియర్ శాంతి ఆరోజు రాలేదు. గేటుదగ్గర నిలబడ్డ రాజాని చూడగానే. మంజులకో ఆలోచన తట్టింది. 'ఇంటి వరకూ తోడురమ్మని అడిగితే?' అతడితో పరిచయం కల్పించుకోవటానికి ఇదే మంచి అదను. నెమ్మదిగా ఆవైపు వెళ్ళబోతున్న మంజులకి, రామకృష్ణ, రాజా దగ్గరకి వచ్చి ఏదో మాట్లాడటం కన్పించింది. రామకృష్ణని చూడగానే సగం నీరసం వచ్చేసింది మంజులకి. 'అంత మంచి తెలివైనవాడు. చాలా హుందాగా, గంభీరంగా ఉండే రాజాకీ, ఆషా మాషీగా, అల్లరిగా గడిపే రామకృష్ణకి. అంతమంచి స్నేహం ఎలా ఏర్పడిందో? ఐనా యితడొకడు! అస్తమానం రాజాని అంటి పెట్టుకునే వుంటాడు' కొంచెం చిరాకన్పించింది మంజులకి. మంజుల, విసురుకి, తిట్లకి భయపడనివాడు. తిట్టిన కొద్దీ మరింత కవ్వించేవాడు రామకృష్ణ ఒక్కడే! అందుకే అతడంటే కొంచెం జంకు 'సరే! ఒక్క దెబ్బకి, యిద్దరి పనిపట్టాలి?' [illegible] నవ్వుకొంది.

'ఎక్స్‌క్యూజ్‌మీ?'

ఏదో చాలా సీరియస్‌గా మాట్లాడు కుంటున్న, రాజా, రామకృష్ణ ఉలిక్కి పడ్డారు. ఎదుట నిల్చొని చిరునవ్వులు చిందిస్తున్న, మంజులని చూడగానే, ఆశ్చర్యంలో మతిపోయి నట్లయింది, యిద్దరికీ.

'బాగా చీకటిపడింది' కొంచెం యింటి వరకూ తోడువస్తారా...'

అప్పటికి యిద్దరూ తేరుకున్నారు. మృదువుగా ఉన్న మంజుల ధోరణి చూడగానే రామకృష్ణకి ఉత్సాహం కల్గింది. 'విత్‌ప్లెజర్' వెంటనే అంగీకారం తెలిపేశాడు. రాజా ఏం మాట్లాడలేదు. వారిలో మంజులే మాట్లాడింది.

'మొన్న జరిగిన దానికి ఏమీ అనుకోకండి.' క్షమాపణ కోరుతున్నట్లడిగింది. రాజా కొంచెం తడబడ్డాడు. 'ఫర్వాలేదు లెండి, నేను కూడా అలా అని వుండాల్సింది కాదు.' చాలా సిన్సియర్‌గా అన్నాడు. ఈ ధోరణి మంజులకి చాలా ఎన్‌కరేజింగ్‌గా అన్పించింది. తర్వాత దారిలో ముగ్గురూ, చాలా కబుర్లు చెప్పుకొన్నారు.

* * *

రాజా, రామకృష్ణ కాంటిన్‌లో కూర్చుని కాఫీ తాగుతున్నారు. మంజుల, శాంతిని, యింకో యిద్దరిని వెంటబెట్టుకొని సరాసరి రాజావాళ్ళ దగ్గరికి వచ్చింది.

'మొన్న జరిగిన కాలేజీడేలో మీ డాన్స్ చాలా బావుంది. రాజా మనస్ఫూర్తిగా అభినందించాడు.

'థ్యాంక్స్' నవ్వింది. ఎందుకో రామ కృష్ణకి, ఎక్కడో [illegible]

గర్వం గోచరించింది.

'అబ్బ! ఆ శామ్యూల్ పాటమాత్రం వినలేక చచ్చామనుకోండి! సాహిత్యాన్ని చిత్రవధ చేసి మరీపాడాడు!' అందరూ గట్టిగా నవ్వేశారు, శామ్యూల్ పాటని తల్చుకొని దూరంగా కూర్చొని కాఫీ తాగుతున్న ఫైనల్‌స్టూడెంట్స్ సుమిత్ర, మాధురి ఇదంతా గమనిస్తున్నారు.

'ఇదివరకు రాజా చాలా బుద్ధిమంతుడి లాగా ఉండేవాడు సుమిత్రా! ఈ మధ్య మంజులతో మరీ అతిగా ప్రవర్తిస్తున్నట్లు న్నాడు. ఐనా, రామకృష్ణలాంటి వాడితో తిరిగితే యిలాగే తయారవుతారు ఎలాంటి బుద్ధిమంతులు కూడా.' క్రొత్తగా ఫైనల్ ఇయర్‌లో చేరిన సుమిత్రతో రాజామీద కామెంట్ చేసింది మాధురి, సుమిత్ర ఏం మాట్లాడలేదు.

* * *

'థాంక్ రాజా!... అడుగున మంజుల సంతకం చూడగానే రాజా అదిరిపడ్డాడు. ఆ రోజే లోకల్‌పోస్టులో వచ్చింది లెటర్. మంజుల ధైర్యానికి విస్తుపోయాడు. 'ఐ లవ్‌యూ!' ఉత్తరంలోని మాటలు పదే పదే గుండెల్లో ప్రతిధ్వనించ సాగాయి. ఇన్నాళ్లూ తమిద్దరిదీ స్నేహమే అనుకుం టున్నాడు తను. కాని యీరోజు వేరే క్రొత్త నిర్వచనం యిచ్చింది మంజుల. ప్రథమంగా మంజుల రేకెత్తించిన, యీ అనుభూతి, రాజాకి చాలా గమ్మత్తుగా, అపూర్వమైన హాయిని కల్గించింది. వెంటనే రిప్లయి వ్రాశాడు.

'రాజా! నేనొక మాట చెప్తాను వింటావా?' ఎప్పుడూ నవ్వుతూ, తుళ్లుతూ తిరిగే రామకృష్ణ, ఆ రోజు చాలా సీరి యస్‌గా అడిగేప్పటికి రాజా ఆశ్చర్య పోయాడు.

'ఏ మాట నేనెప్పుడు వినలేదురా?' నవ్వుతూ రామకృష్ణ భుజం మీద చేయి వేశాడు.

'మంజులతో నీ పరిచయం తగ్గించు కోవడం మంచిది.' రామకృష్ణన్నా, యీ మాటలనేది నివ్వెరపోయాడు రాజా.

'అవ్రనాహా! నాకెందుకో మంజుల నీపట్ల స్వచ్ఛమైన ప్రేమని చూపిస్తున్న దంటే నమ్మకం కుదరడం లేదు. ఆ అమ్మాయి ప్రతి మాటలో, చేతలో ఎక్కడో గర్వం, నిర్లక్ష్యం కన్పిస్తుంటాయి. నువ్వే మన్నా, ఆ పిల్లని పెళ్లిచేసుకుందామను కుంటున్నావేమో! ఆ అమ్మాయికి, అందం తప్పిస్తే, నీ భార్యగా ఉండదగ్గ లక్షణాలేవీ లేవు. అలాంటి పిచ్చి పిచ్చి వూహలు కట్టి పెట్టు, యిక నీ ప్రేమకి గుడ్‌బై కొట్టేయి. ఇప్పటికే కాలేజీలో ఉన్న రూమర్స్ వింటుంటే, నాకే బాధన్పిస్తోంది. అసలు నా పొరపాటుందనుకో!' ఆవేశంగా అంటున్న రామకృష్ణకి బదులు చెప్పలేక పోయాడు రాజా!

అప్పుడే యవ్వనం రేకెత్తిస్తున్న చిలిపి వూహల సందడిలో రాజా, మంజుల అపు రూప సౌందర్యపు మైకంలో పడ్డమాట వాస్తవం. కోరి మంజుల, అతణ్ణి కవ్వించి, చాలా వరకు ప్రభావితుణ్ణి చేసింది. రాజాని మంజుల, తన అందంతో, చిలిపి పనులతో, ఆకర్షించడానికి చేసిన ప్రయత్నాలని, రాజా రెస్పాన్స్‌ని, కొన్ని వందల జతల కళ్లు, అత్యంతాసక్తిగా, అతి జాగ్రత్తగా పరిశీలించాయి. అందులో అబ్బాయిల కళ్లు, రాజాకేసి, ప్రశంసా పూర్వకమైన ఈర్ష్యతో చూస్తే, అమ్మాయిల కళ్లు మంజుల పైపు అసూయా బాణాల్ని సంధించాయి. అబ్బాయిల్ని, అతి తృణ ప్రాయంగా తీసిపారేసే కాలేజి బ్యూటీ మంజుల తనంతటు తానుగా, తన స్నేహం కోరినందుకు రాజా, అపూర్వమైన గర్వంతో, అమాయకత్వంతో పొంగిపోతే అందరికీ హీరోలాంటివాడయినరాజాని, తన అందంతో బందీ చెయ్యగల్గినందుకు మంజుల మురిసిపోయింది.

'అదిగోరా! మన లవ్‌బర్డ్స్ ఏమిటో మాట్లాడుకుంటున్నారు.' శివరాం ముకుం దంతో హేళనగా అంటున్నాడు. ముకుందం అదేదో పెద్ద జోక్ అన్నట్లు విరగబడి నవ్వాడు. మంజుల విసురుగా వెళిపోయింది. రాజా ముకుందం కేసి తీవ్రంగా చూశాడు. ముకుందం బెదిరిపోయి నవ్వాపేశాడు.

'రాజా—మంజుల' బోర్డు మీది పేర్లు చూసి, అవాక్కయి నిలబడిపోయాడు రాజా! రామకృష్ణ కళ్ళెర్రబడ్డాయి. 'ఇదంతా ఆ శివరాంగాడి పనయి వుండాలి!' పళ్లు కొరికాడు. బోర్డు తుడిచేసి వచ్చి కూర్చున్న రామకృష్ణని చూసి కిమ్మనలేదు శివరాం. లోపలికి వస్తున్న లెక్చరర్ని చూసి, ఏదో అనబోయిన రామకృష్ణ ఊరుకున్నాడు.

* * *

ఉద్రేకపు వేడితగ్గి, వాస్తవిక పరిస్థి తులు చురుక్కుమనడంతో, రాజా, మంజుల, కొంచెం పరిస్థితుల్ని అర్థం చేసు కున్నారు. ఇద్దరూ, మాట్లాడటం తగ్గించు కున్నారు. ఇద్దరూ ఫైనల్‌లోకి వచ్చారు.

* * *

మర్నాటినుండీ ప్రిపరేషన్ హాలిడేస్ యిస్తున్నారు. ఇహ మంజులతో చివరి సారిగా మాట్లాడాలనుకున్నాడు రాజా. మంజుల పెళ్లి, యింకో రెణ్ణెల్లలో జరుగు తుందనేవార్త తీసుకొచ్చాడు రామకృష్ణ. మొదట మనసు దెబ్బతిన్నట్లనిపించింది. 'మంజులని తను చేసుకోవాలనుకున్నా, యింకో రెండు మూడు సంవత్సరాలకి, చదువు పూర్తయి, ఉద్యోగం దొరికితేకాని కుదరదు. పోనీయ్! ఇంతవరకూ, యిద్దరూ పెళ్లి గురించి అనుకోలేదుగా! బహుశా మంజులకూడా పెద్ద పట్టించుకోదేమో! తన పెళ్లివిషయం నిజమే అయితే, ఆ అమ్మాయి సుఖపడాలనే తను మన స్ఫూర్తిగా కోరుకుంటాడు. తమిద్దరి స్నేహం, ఒక మధురానుభూతిగా మిగిలి పోతుంది' ఈ భావనతో రాజా మనసు కొంచం వూరట చెందింది.


'మంజులా!' ఏదో ఆలోచిస్తూ నడు స్తున్న మంజుల రాజా పిలుపుకి వెనక్కి తిరిగిచూసి ఆగింది. మంజుల ప్రక్కనే నడుస్తూ అడిగాడు రాజా.

'ఫైనల్ ఎగ్జామ్స్ దగ్గరకు వచ్చేసాయి. బాగా చదువుతున్నావా?'

'ఆ!' ముభావంగా అంది మంజుల. రాజా కొంచెం చకితుడయ్యాడు. కాసేపు ఊరుకొని, తనే మళ్లీ మాట్లాడాడు. 'ఇన్నాళ్లూ కలిసి స్నేహంగా తిరిగాం. ఇక నుంచీ మనదారివేరు, అనుకుంటే ఎందుకో బాధగా, దిగులుగా అన్పిస్తుంది, నీకేమీ అన్పించడంలేదా మంజులా?' నాయికంగా, అతినిదానంగా అడిగాడు రాజా.

'ఎందుకన్పించదూ? చాలా చాలా అన్పి స్తోంది.'

వ్యంగ్యం స్పష్టంగా తెలుస్తోంది కంఠంలో. విస్మయంగా మంజులకేసి చూశాడు రాజా.






nutrine

ఆకాశం మరింత రెచ్చగొట్టింది మంజులని.

'నువ్వొట్టి మోసగాడివి. ప్రేమించానని, అన్నీ అబద్ధాలుచెప్పి, ఇప్పుడు నీ దారిన నువ్వు చల్లగా జారుకుంటున్నావా?' చాలా తీవ్రంగా, పదునుగా అడిగాననుకొంది.

రాజా కనుబొమలు ముడిపడ్డాయి.

'నువ్వేం మాట్లాడుతున్నావో నా కర్థం కావడంలేదు.'

'అవునవును. ఇప్పుడెందు కర్థమవుతాయి? నాతో కలిసి తిరిగినన్నాళ్లూ బాగానే అర్థమయ్యాయి. ఇప్పుడే నా అనుభవమ్మటికి. అయోమయంగా తోస్తున్నాయి.' కోపం వస్తున్నట్లుంది. ఈ ధోరణి రాజాకి చిరాకెత్తించింది, అసహనంగా అన్నాడు. 'అసలు నువ్వనుకుంటున్నదేంటో మాటిగా చెప్పేయి. అంతేకాని, ఇలా డొంక తిరుగుడు పద్ధతి నాకు నచ్చదు.'

'ఇంకా ఏమిటిగాని? అమాయకురాలైన ఆడపిల్లతో పరిచయం పెంపొందించుకోవడం తప్పుకాదా? నా మీద వచ్చిన రూమర్స్‌కి నీ బాధ్యతలేదా? ప్రేమించానని ఉత్తరాలు రాసి, ఇప్పుడు పెళ్లిచేసుకోకుండా పారిపోవడం పిరికివాడి లక్షణంకాదా అని అడుగుతున్నాను. బహుశా యిప్పుడు బాగా అర్థమయ్యాయనుకుంటాను' తన వాగ్ధాటికి మనసులో తననే అభినందించుకొంది.

రోడ్డుమీద జనసంచారం అట్టేలేదు. వీధి దీపాల వెలుగు మందంగా ప్రసరిస్తోంది. నడక ఆపి, రాజా ఒక్కక్షణం నిర్ఘాంతపోయి చూశాడు. మరుక్షణంలోనే బిగ్గరగా నవ్వేశాడు. అతికష్టంమీద నవ్వు ఆపుకుంటూ,

'వారెవా! మంజూ ఏమన్నావ్? మళ్లీ అను.' ఆగి, ఆగి, నవ్వాడు. మంజుల తోకత్రొక్కిన త్రాచులా లేచింది.

'ఏం? జీవితాలతో ఆటలాడుకోవడం అంత నవ్వుగా ఉందా? ఇప్పుడు నువ్వు రాసిన వుత్తరాలు పదిమంది ముందు పెట్టి నవ్వుల పాలు చెయ్యగలను.'

రాజాకి, జీవితంలో మొదటిసారిగా మంజులమీద అసహ్యం కలిగింది. 'పిచ్చి పిచ్చిగా మాట్లాడకు. ఉత్తరాలతో, చెయ్యి దులుపుకుంటే, నేనూ, నిన్నెక్కిరిపెట్టి, నీ జీవితాన్ని నరకం చెయ్యగలను. కాని అలాంటి ఆలోచనలు చేసే మనిషిని అనుకోకు నాకు. నువ్వు నన్ను రెచ్చగొట్టి, నా స్వభావానికి విరుద్ధమైన మాటల్ని అనిపిస్తున్నావ్. మొదట ఎవరు కోరి కావాలని పరిచయం చేసుకొంది? ఎవరు ఉత్తరాలు రాసింది? ఇవన్నీ నిజంగా తెలియకే మాట్లాడావా? రూమర్స్ మనిద్దరి మీదా వచ్చాయి. దానికి యిద్దరి బాధ్యతా ఉంది. నేను ఒప్పుకుంటున్నాను. ఇన్నాళ్ల మన పరిచయంలో పెళ్లి ప్రసక్తి వచ్చిందా? నువ్వెప్పుడన్నా పెళ్లి చేసుకుందాం, అని అడిగావా? సరే, నేనిప్పుడడుగుతున్నాను. నేను బి. ఏ. పాసవగానే, ఏదో ఒక ఉద్యోగం కోసం ప్రయత్నిస్తాను. ఉద్యోగం దొరగ్గానే నిన్ను పెళ్లిచేసుకుంటాను. నువ్వు కోరినవి నేనివ్వలేను కాని, నీ మనసు నొప్పించకుండా చూసుకుంటాను. కాదూ, ఇప్పుడే చేసుకుందాం, అన్నా నేను సిద్ధమే! నీ జీవితంతో నేను ఆటలాడుకొన్నానని నామీద నేరం మోపావు. అందుకే నిజం ఎంత వున్నా, నేనలాంటి వాడినికానని నిరూపించడానికే నా ప్రయత్నం. మరి ఏమంటావ్?' సమాధానం కోసం ఎదురు చూశాడు. మంజుల ఆరోపణలు, రాజా మనసుకి పెద్ద అఘాతాన్నే కలిగించాయి.

మాటిగా అడిగిన ఆ ప్రశ్నకి మంజుల తడబడింది. జవాబు కోసం వెతుక్కుంది. 'రాజా యిల్లా అడుగుతాడని తను ఆశించలేదు. ఇప్పుడు రాజాని పెళ్లి చేసుకుంటే తను చాలా అవస్థపడాలి. ఉద్యోగం దొరుకుతుందని నమ్మకమేమిటి? దొరికినా, చాలీచాలని బ్రతుకులు గడపాలి. దీనికన్నా, నాన్న చూసిన డాక్టర్ని చేసుకుంటేనే హాయి. ఎలాంటి సమస్యలు పీడించవు. రాజా పట్ల తనకు ప్రేమ లేదా? మొదట పంతంగా, అతడ్ని ఏడిపించాలని పరిచయం చేసుకుంది. కాని, తనకు తెలియకుండానే అతడి ఆకర్షణలో పడింది. ఈ ఆకర్షణ నుండి విముక్తి పొందాలని వివేకం నచ్చచెప్తున్నా, హృదయం కొంచెం ఘర్షణ పడుతోంది. తను రాజాని చేసుకోకుండా వుంటే, తనుకోరుకున్న జీవితం తనకు లభిస్తుంది. రాజా ఉన్నతికి తను అడ్డురాదు. ఈ ఆలోచనతో మంజుల మనసు తేలికపడింది. రాజా ఉన్నతి కోసం తన ప్రేమను త్యాగం చెయ్యబోతున్నందుకు గర్వపడింది; పాపం; మంజులకు; ఒక విషయం తెలియలేదు! మనిషి, తన లక్ష్యాన్ని సాధించుకునే ప్రయత్నంలో, తనకు తెలీకుండానే, తన ఆలోచనల్ని తదనుగుణంగా తన కనుకూలంగా మలచుకొని, వాటినే అతి ఉదాత్తమైనవిగా; ఇతరులకోసం అన్నట్లుగా ...భ్రమపడి మురిసిపోతాడని? స్వార్థం ఎప్పుడూ పై మెట్టులోనే వుంటుంది.

'ఏం? జవాబు చెప్పు.' రెట్టించి అడిగాడు.

రాజా ఆవేశం చూసిన మంజులకు తను 'ఊ' అంటే ఇలా వెంటనే ఉన్నపాటున తీసికొనివెళ్లి పెళ్లి చేసుకుంటాడన్నంతభయం కల్గింది. ఏం చెప్పాలో చప్పున తట్టలేదు. 'తను రాజాని మాత్రం పెళ్లి చేసుకోటానికి సిద్ధంగాలేదు.' అది మంజుల మనసుకి స్పష్టంగా తెలుస్తూనే ఉంది. అలా అని ఓటమిని ఒప్పుకోవటం బాధాకరంగా ఉంది. న్యాయానికి జరిగిన దానిలో తన ప్రమేయమే ఎక్కువ అని తెలిసినా; అలా అని ఒప్పుకోవడం మాత్రం అసంభవం అని తేల్చుకుంది. చటుక్కున రాజా దగ్గరకి వచ్చి, అతడి చెయ్యిని స్నేహ పూర్వకంగా నొక్కుతూ, మార్దవం నిండిన స్వరంతో అంది. 'సారీ రాజా! నిన్ను నిందించడం నాకు కష్టంగానే ఉంది. నా స్వార్థం కోసం నిన్ను పెళ్లిచేసుకొని, నీ భవిష్యత్తుని పాడుచెయ్యడం నా కిష్టంలేదు. నాకింతే ప్రాప్తం అని సరి పెట్టుకుంటాను. నీకోసం, త్యాగం చెయ్యడం కన్నా కావల్సిందేముంది! నీకు బాధ కల్గిస్తున్నా ఒకమాట చెప్పాలి. ఇకనుంచీ మనం అపరిచితుల్లా మెలగడమే శ్రేయస్కరం. 'గుడ్‌నైట్ ఎండ్‌గుడ్‌బై.' ఇంకోమాట మాట్లాడటానికి రాజాకి అవకాశ మివ్వకుండా, దూరంగా కన్పిస్తున్న తన ఇంటికేసి వడి వడిగా సాగిపోయింది.

రాజా నిశ్చేష్టుడై నిలబడ్డాడు ఒక్క నిమిషం. మరుక్షణం గట్టిగా నవ్వేశాడు. మంజుల మాటల్ని తలచుకొని, తలచుకొని, మరీ నవ్వాడు.

ఎలక్ట్రిక్‌పోల్ దగ్గర, ఒక్కడే నిలబడి నవ్వుతున్న రాజాని, దారినపోయే ఒకరిద్దరూ వింతగా చూశారు. రాజా అది గమనించి నవ్వాపేశాడు. సిగరెట్ పొగవదులుతూ ఇంటి

ఉన్నాడు.

'మంజూ! స్క్రీనుమీదే కాదు, నీ జీవితంలో కూడా నువ్వు చాలా బాగా అభినయించగలవు సుమా!'


అతడి మనసిప్పుడెంతో తేలిగ్గా, స్వచ్ఛంగా బరువు తీరినట్లుంది. మంజుల అలా అన్నందుకు కాని, శాశ్వతంగా విడిపోయినందుకు కాని, అతడికేమీ బాధనిపించడం లేదు. అసలు, ఆ విషయం తనకెప్పుడూ సంబంధించనిదిగానే అతడికి తోచింది. తనలో తనే కొంచెం ఆశ్చర్యపోయాడు, తన మనసు అంత చంచలమైనదా? కాదు! మంజుల, యీ విధంగా ప్రవర్తించకుండా తన ప్రేమని, భావాలని, నిజాయితీగా వెల్లడించివుంటే' నిన్ను విడిచి పెట్టడం దుర్భరం అవి వుంటే, తను చాలా ఎఫెక్ట్ అయివుండే వాడు. ఆఅమ్మాయికోసంఏదిచెయ్యడానికన్నా సిద్ధపడి వుండేవాడు. కాని పాపం, మంజుల తనకోసం తన ప్రేమని త్యాగం చేసింది. త్యాగం...!!!' గమ్మత్తుగా అనిపించి, నవ్వుకొని వెనక్కి తిరిగి నడకసాగించాడు. ఈ సంఘటనతో రాజాకి, తను మానసికంగా ఎంతో ఎదిగిపోయినట్లు, తనకు తెలియని కొన్ని జీవిత సత్యాలు అనుభవంలోకి వచ్చినట్లు అనిపించింది.

చివరి పరీక్షకూడా సంతృప్తికరంగానే వ్రాశాడు. రాజా హాలునుండి బయటికివచ్చేసి కాలేజ్ గ్రౌండులో చెట్టుక్రింద నిల్చొని, రామకృష్ణకోసం ఎదురు చూస్తున్నాడు. 'తనకు క్లాస్ తప్పకుండా వస్తుంది. తర్వాత ఎమ్. ఎ. చదవాలి. ఆపైన ఉద్యోగం. ఇంతేగా జీవితం! ఈ రోజుతో, తనకు, కాలేజీకి ఋణంతీరినట్లే. అన్నట్లు రామకృష్ణకు యివాళ కెమిస్ట్రీ ఎగ్జామ్. పిచ్చి! ఎలా రాశాడో! వాడికీ, కెమిస్ట్రీకీ శత్రుత్వం. చదివేరకమైతేగా! పాసవుతాడో, లేదో!' రామకృష్ణ పరీక్ష ఎలా రాశాడో, అనే ఆదుర్దాతో, రాజా ఎదురు చూడసాగాడు. దూరం నుండి, రామకృష్ణ పగుల్చుకుంటూ రావడం కన్పించింది. 'పరీక్ష బాగా వ్రాసుంటాడు. లేకపోతే, నీరసంగా తల వేళ్ళాడేసుకొనుండేవాడు.' రాజా సంతోషంగా రామకృష్ణ కెదురుగా వెళ్ళాడు. 'ఏరా! పరీక్ష బాగా వ్రాశావా? నీ వాలకం అవునని చెప్తోందిలే,' అని కుతూహలంగా చూశాడు. రామకృష్ణ అగ్గి, చెమట తుడుచుకుంటూ, ఆయాసం తీర్చుకోడానికి, ఒక్క క్షణం ఆగాడు. 'వెధవ పరీక్ష! దాన్నలా తగలడనియ్! తప్పడం గ్యారంటీ అని వ్రాసి స్తాను.' రాజా కళ్ళల్లో కోపం, బాధ తొంగి చూచాయి. 'నువ్వెంత తేలిగ్గా ఎలా తీసుకుంటావో నాకర్థం కాదురా! నీ బాధ్యత నువ్వు గుర్తించకపోతే ఎలా? ఇంట్లో, యీ సంగతి తెలిస్తే ఎంత బాధ పడతారు?'

'అబ్బబ్బ! బాల్నేరా, నీ బోధలూ నువ్వూను. చదువూ! చదువూ! జీవితంలో యింకేం పరమార్థం లేదా?' విసుక్కుంటూ, అన్నా, మరుక్షణంలోనే రాజా నొచ్చుకుంటాడేమో అన్న అనుమానం కల్గింది రామకృష్ణకి. అనునయంగా భుజం మీద చేతులు వేస్తూ 'ఒరేయ్ రాజా! నీలాంటి మిత్రుడున్నంత కాలం నాకేం బెంగలేదురా! నువ్వు బాగా చదువుకొని పైకివస్తే, 'వాడు నా ప్రాణమిత్రుడు' అని అందరితో చెప్పి గర్వ పడతాను' నా సంగతంటావా? బాధపడకు. నాకేమన్నా కష్టం వస్తే, నీ దగ్గరికి వచ్చేస్తాను. సరా! ఒరే! యీ రామకృష్ణ గుండెల్లో రాజాకున్న స్థానం, యింకెవరికీ లేదురా!' భావోద్వేగంలో కంఠం కొంచెం వణికింది. రాజా మనసు ఆర్ద్రమయింది. 'నాకు తెలుసురా! అందుకే, నువ్వు నా ప్రాణంలో ప్రాణం.' మనసులోనే అనుకున్నాడు. పైకిమాత్రం గట్టిగా నవ్వేశాడు.

'కాయ్‌రా! కాయ్! యిప్పటికి ఎంతమంది విశాలాక్షులు, వనజాక్షులు ఆ గుండెలో ప్రవేశం చేశారో! నాకు్రటా నువ్వు చెప్పేది.' విశాలతో తన పరిచయాన్ని, వనజతో తన ప్రేమాయణాన్ని దృష్టిలో పెట్టుకొనే, రాజా ఏడిపిస్తున్నాడని గ్రహించి రామకృష్ణ కూడా నవ్వేశాడు.

'అవునూ! మంజులా, నువ్వు ఒక హాల్లోనేకదూ, కూర్చొనేది. తను పరీక్ష బాగా వ్రాసిందా?' రాజా నడక ఆపి రామకృష్ణ మొహంలోకి కుతూహలంగా చూస్తూ, అడిగాడు. రామకృష్ణ ఒక్కసారి ఎగిరి పడినంతపని చేశాడు. 'ఒరే రాజా! నేనసలు పరిగెత్తుకుంటూ వచ్చింది, ఒక న్యూస్ చెప్పాలనే. నీ తిట్లుపడేప్పటికి మర్చి పోయాను. నేను ఒక గంటన్నా మొక్కుబడిగా కూర్చున్నాను, గోళ్ళుగిల్లుకుంటూ. మంజుల ఒక అరగంటంటే అరగంటే కూర్చొని, బయటికి వెళ్ళిపోయిందిరా. నన్ను తిడతావుగాని కెమిస్ట్రీ పేపర్ ఎంత టఫ్‌గా ఉందో తెలుసా.' సమర్థించుకుంటున్నట్లన్నాడు. రాజాకి నవ్వు వచ్చింది. 'నువ్వు చెప్పదలుచుకొన్న న్యూస్ యిదేనా?' 'కాదు. పూర్తిగా వినవేం? నేను, శివరాం, ఒకేసారి బయటికి వచ్చేశాం. వాడితో కాసేపు మాట్లాడి, కాంటీన్‌లో కాఫీ తాగుదామని వెళ్ళాను. కాఫీతాగి, ఇక నువ్వు వచ్చేసుంటావు, నీదగ్గరకి వద్దామనుకుంటున్నాను



'కెమిస్ట్రీ లాబ్ దగ్గర మంజుల, సెకండియర్ శాంతిలేదూ' ఆ పిల్లతో మాట్లాడుతోంది. పరీక్ష సరిగ్గా రాయలేదా, అని అడుగుదామనుకొని, అటువెళ్ళాను. వాళ్ళిద్దరూ నేను రావడం చూడలేదనుకో. రాజా! మంజుల శాంతితో 'ఏమంటుందో తెలుసా?! నువ్వొట్టి మోసగాడివట! అమాయకులైన ఆడపిల్లల్ని వలలో వేసుకొని, ఆడిస్తావట! తేనెపూసిన కత్తివట! నీ అందంతో, మాటల్తో తనని లోబరచుకొని, పెళ్ళిచేసుకుంటానని నమ్మించి, యిపుడు దాటుకుంటున్నావట. అబ్బబ్బ! ఇంకెన్నిమాటలందో? పైగా బుద్ధిలేకుండా ఏడుస్తోంది శాంతిముందు. నాకు ఒళ్ళు మండి, నిజం దాస్తావెందుకని అడిగేద్దామనుకుంటున్నాను. ఇంతలో ఇద్దరూ నన్ను చూసి, వురుగునిమాసి దులపరించుకొని పోయినట్లు, అక్కణ్నుంచి తప్పుకొన్నారు' కసిగా, బాధగా అన్నాడు.

రాజా వెంటనే ఏం మాట్లాడలేకపోయాడు. 'మంజుల ఎందుకింత అన్యాయమైన ప్రచారం చేస్తోంది? యితరుల సానుభూతికోసం, తనని కించపరుస్తోందా? మంజుల బాహ్యసౌందర్యానికి మురిసిపోయాడు కాని ఈ రోజున, మంజులకి కనీసపు సంస్కారం కూడా లేదని తెలిసింది' వ్యధతో, రాజా మనసు అల్లకల్లోలమయింది. రాజా ముఖంలో ప్రతిబింబించిన భావాలను గమనించి, రామకృష్ణ మనసు చివుక్కుమంది. ఆక్షణంలో మంజుల కనిపిస్తే, లాక్కొచ్చి, క్షమాపణ చెప్పించాలన్నంత పిచ్చికోపం వచ్చింది. 'ఇప్పుడా శాంతి మంజుల చెప్పిందంతా నిజమే అనుకుంటుంది. ఇహ, ఆ పిల్ల, అందరితో అదే చెప్తుంది కాబోలు.' దిగులుగా అన్నాడు రామకృష్ణ. రామకృష్ణ ప్రేమకి రాజా విచలితుడయ్యాడు. 'డోంట్ వర్రీ! లెటజ్ ఫర్‌గెట్ ది పాస్ట్' రామకృష్ణ చేతిని తన చేతిలోకి తీసుకుంటూ అన్నాడు.

* * *

ట్రెయిన్ కుదుపుకి, ఈ లోకంలోకి వచ్చాడు రాజా. ఏదో స్టేషన్లో ఆగింది రైలు. 'ఇక జీవితంలో ఎప్పుడూ కలుసుకోకూడదనుకున్న మంజుల కన్పడి, గతాన్ని గుర్తుచేసింది. రామకృష్ణ యిప్పుడెక్కడున్నాడో? ఎమ్. ఎ. ఫస్టియర్ సెలవు

వదినగారి చెల్లెలు

లుండగా కలుసుకొన్నాడు. అంతే, మళ్ళీ తర్వాత మూడు సంవత్సరాల్లో ఒకసారి కన్పడలేదు. అంత మంచిమిత్రులు, ఉత్తరాలు వ్రాసుకోరంటే, ఎవరికైనా ఆశ్చర్యంగానే వుంటుంది. కాలేజి జీవితం, ఒక కరిగిపోయిన కల. ఇపుడారోజులు కావాలనుకున్నా పొందలేనివి?' ఆలోచనలు సుమిత్ర వైపుకి మరలాయి. 'తను ఎమ్. ఎ. ఫస్టియర్ సెలవులకి యింటికి వచ్చినపుడు సారథన్నయ్యపెళ్ళి సుమిత్ర వదినతో జరిగింది. తన సీనియర్ సుమిత్రంటే అప్పట్లో తనకెంతో గౌరవం ఉండేది ఎందుకో. గంభీరంగా, హుందాగా, రిజర్వుడుగా ఉండే సుమిత్రను చూసినపుడల్లా, సారథన్నయ్యకి అలాంటి అమ్మాయి దొరికితే బాగుణ్ణనుకునేవాడు. అదే జరిగింది చివరికి. అన్నయ్య పెళ్లయిపోయిన తర్వాత, వదిన చుట్టూ అస్తమానం, అల్లరిచేస్తూ, చిలిపి పనులుచేస్తూ, మెత్తమెత్తటి చీవాట్లు తింటుండేవాడు. 'ఒరేయ్ రాజా! చిన్నపిల్లవాడిలా ఏమిట్రా అల్లరి' అని అమ్మ కోప్పడితే, సుమిత్ర ఆపేక్షగా చూస్తూ అనేది. 'ఫర్వాలేదత్తయ్యా! ఈ యింట్లో రాజాకన్న చిన్నవాళ్లెవరున్నారు? రాజా నాకు తమ్ముడులేని లోటును తీరుస్తున్నాడు. వదిన అలా అంటే, తనకెంత తృప్తిగా, హాయిగా, గర్వంగా ఉండేది! నిద్రలేవగానే ముందు అమ్మని, వదినని చూడాలనుకునేవాడు. ఆ సమయంలో అమ్మ పూజామందిరంలో ఉండేది. అందుకని గట్టిగా కళ్ళుమూసుకొని 'వదినా!' అని అరిచేవాడు. ఏం కొంప మునిగిందో అని, సుమిత్ర మొదట్లో చేస్తున్నపని వదిలేసి ఆదరా బాదరా వచ్చేది. 'ఎదురుగా నిల్చున్నారా?' అని అడిగి అప్పుడు కళ్ళుతెరచి వదిన మొహంలోకి చూసి తృప్తిగా 'వదినగారూ! యిలా పిలిచేశన్న' అని నమస్తే యిచ్చేవాడు. అసలు సంగతి, అప్పుడర్థమై నవ్వుకుంటూ వెళ్ళిపోయేది సుమిత్ర. తర్వాత మరిది కోర్కె ప్రకారం తనే రోజూ, అక్కడ రాజా ఉన్నన్నాళ్ళూ, నిద్ర లేపేది. 'వదినగారూ!' అని అనడం, రాజాకి కష్టంగానూ, సుమిత్రకి వినడానికి ఆయిష్టంగానూ అన్పించి, యిద్దరూ ఒకరోజు అగ్రిమెంట్‌కి వచ్చేసారు; అప్పటినుండీ రాజా 'వదినా, నువ్వు' అనే పిల్చేవాడు.

'వదినా! తల దువ్వవా ?'

'వదినా! అన్నం పెట్టు.'

'అబ్బబ్బ! నా పుస్తకం కన్పట్టంలేదు వదినా ?'

పిలిచినవాడు పిలిచినట్లే ఉండి, తెగ వేధించేవాడు, అమ్మ మందలింపుల్ని కూడా పెడచెవినబెట్టి. సుమిత్ర ఎంతో ఓర్పుగా, ఓర్పుని మించిన ప్రేమతో అన్నీ అమర్చి, రాజా కిష్టమైనట్లే చేసేది. సారథి పరిహాసంగా అనేవాడు. 'దేవిగారి ముద్దుల మరది పనుల్లో తీరికే లేకుండా పోతుంది.' అని.

ఈ తలపులు రాజాకి ఆహ్లాదంగా కన్పించాయి. 'వదిన దగ్గరకు వెళ్తున్నానుగా! బాగా కన్పించి బాధలు పెట్టుకోవచ్చు.' టైమ్ చూసుకున్నాడు. 'అబ్బ! యింక హైద్రాబాద్ ఎప్పుడు చేరేది ?' కొంచెం చిరాగ్గా పైకే అనేసాడు. ఎదురుగా వున్న ముసలాయన రాజా అజ్ఞానానికి జాలిపడుతూ 'అప్పుడేనా బాబూ! ఏటి యింకా తెల్లారంతే!' రాజాకి తెలీదనుకొని సమాధానమిచ్చాడు. రాజా నోరెత్తలేదు.

* * *

'వదినా! వదినా !'

సుడిగాలిలా లోపలికి దూసుకుంటూ వచ్చాడు రాజా! వరండాలో వున్న జాజి మొగ్గల్ని దీక్షగా మాల కడుతున్న సంధ్య అదిరిపడి తలెత్తింది. కిటికీలోనుంచి ప్రసరిస్తున్న సంధ్యా కాంతి, సంధ్య చెక్కిళ్ళ మీద వింత కాంతితో మెరుస్తోంది. సంధ్య నుదురు మీద అల్లిబిల్లిగ ఆడే ముంగురులను చూస్తూ 'ఎవరీ సంధ్యా సుందరి?' నిశ్చలంగా అనుకున్నాడు.

(ఇంకా ఉంది)

'ప్రేమిస్తే ప్రేమించారు. పెళ్ళెందుకు చేసుకున్నారు బాబోయ్' అంటూ వాపోతున్నారట కొందరబ్బాయిలు. ఎందుకంటారా? ప్రేమలో ఉండే ఆకర్షణ పెళ్లిలో ఉండదుకదా? పెళ్ళాడిన వాళ్లందరూ—బాబోయ్ ఎవరూ పెళ్లిళ్లు చేసుకోకండి అని హెచ్చరిస్తూనే ఉంటారు కదా. ఒకసారి పెళ్లిలో పడ్డామంటే ఆ ఊబిలోంచి బయటపడ్డం ఏ పట్వాన అయే పనికాదే. అయినా ఇన్నివేలమంది ఇంత రెగ్యులర్‌గా పెళ్లిళ్ళు ఎందుకు చేసుకుంటున్నట్టు? అదే ఆడదానిలో ఉండే ఆకర్షణ. అనుభవం నేర్పిన పాఠాలని తోసి రాజంటుంది అది. దాంతో అబ్బాయిగారు—ఎన్ని నీతిబోధలు విన్నా, ఎన్ని విచ్ఛిత్తి గాంచిన సంసారాలు చూసినా, ఎంతమంది వద్దన్నా—ఆత్రంగా ఆ అమ్మాయి మెళ్లో తాళి కట్టడానికి సిద్ధపడతారు.

'వెధవది—కోరిక క్షణంతో ముగుస్తుంది. ఈ పెళ్లి అన్నది నూరేళ్ల పంటకదా? ఎందుకిలా బోల్తా కొడతారో అర్థమై చావదండీ' అన్నాడొక ఘోటక బ్రహ్మచారినని చెలామణీ అవుతున్న పెద్దమనిషి. 'అయ్యా పెళ్లివల్ల మీకేం లభించిందండి' అని ఒకరిద్దరు కుటుంబీకులను అడిగితే 'హాయిగా వెళ్లిపోతోంది జీవితనౌక' అంటూ కవిత్వం పలికితే, కొందరు—'రాతండీ, దాన్ని తప్పించడం ఎవరితరం? భగవంతుడు ప్రసాదించిన స్వేచ్ఛ కాస్తా చచ్చింది' అంటూ తిట్టుకున్నారు కొందరు. 'రెండేళ్ల సాంసారిక జీవితంలో ఇద్దరు పిల్లలూ పాలడబ్బాలూ రోగాలూ భార్యమూలుగూ అబ్బబ్బ. అడక్కండి' అని చెవులు మూసుకున్నాడో అమాయకుడు. కాని ఒక సంగతి మటుకు కొంచెం ఉత్సాహజనకంగా తోచింది. 'మా అమ్మా నాన్నా కంటె మేం హాయిగానే ఉన్నాం' అంటే 'మా ఆవిడ తెలివైంది. కొంచెం జాగ్రత్తగా నెట్టుకొస్తుంది' అని ఒకాయన యోగ్యతాపత్రం పడేశారు. పెళ్ళయిన ఐదేళ్ళకి కూడా కాలేజీ దాటని ఓ నిత్య విద్యార్థిమటుకు 'నప్పుంచుకుంది!' అన్నాడు టక్కరిగా, కారణం? 'ఆవిడగారే ఉద్యోగంచేసి సంపాదిస్తోంది. పైగా నెలవారీగా కట్నంమీద వడ్డీ చేతికొస్తుంది' అన్నాడు.

ఆడదాని ఆకర్షణ



ఈ కాలపు దంపతులలో కానవస్తున్న కొత్త పోకడ ఒకటి అందరూ గుర్తించడం లేదు. సంసారంలో ఇద్దరికీ సమానమైన బాధ్యతలున్నాయని ఒప్పుకుంటూ అందుకు తగినట్టు ప్రవర్తిస్తున్నారు. 'అంటే భార్యని స్నేహితురాలిగా చూడగల్గుతున్నారా?' 'మైగాడ్ ఈ మాట వింటే ఎవరైనా నవ్వుతారు' అన్నట్టు చూశాడొక గృహస్థు.

భార్య కావాలి. ఆవిడగారు అణిగిమణిగి పిలిస్తే పలుకుతూ, రమ్మంటే పక్కకి చేరుతూ, వండమంటే వండుతూ, పొమ్మంటే పోతూ ఉండాలి. 'మీ కెలాంటి జీవన సహచరి కావాలండీ!' అని ఓ ఉత్సాహవంతుణ్ణి అడిగితే—'నా భార్యగా ప్రేయసిగా, తల్లిగా, స్నేహితురాలిగా, నర్సుగా, చక్కని సేవకురాలిగా, చెవి యొగ్గి వినే వ్యక్తిగా, తోటమాలిగా, కారు డ్రయివరుగా, నన్ను ఆరాధించే రాధగా ఉండాలి నే పెళ్ళాడిన స్త్రీ' అని కాంతు నవ్వుకున్నాడు. 'వాటన్నిటికీ బదులు నన్ను చేపట్టారు' అంటూ కాఫీ కప్పుతో ప్రత్యక్షమైంది అతగాని భార్య. చివరికి ఇనస్పెక్టరుకి కట్టాడు మంగళసూత్రం ఆ మహానుభావుడు!

మా నాన్న కాలంనాటికీ నేటికీ పెళ్లిలో ఆడదాని పొజిషన్ చాలా మారింది. ఆ రోజుల్లో నాన్నగారే సామ్రాట్. పెళ్ళాం పిల్లలూ గొడ్డూ గోదా—అంతా అలా అలా దూరంగా ఉండేవి. ఈనాడలా కాదు. మగవాడికి ఎలాగా ఓ ఆడదాన్ని పెళ్లి చేసుకోక తప్పదని తెలిసిపోయింది. ఆ చేసుకున్నది ఇద్దరికీ సంతృప్తికరంగా ఉంటే నయంకాదా అనుకుంటున్నాడు. బాధ్యతలు ఆవిడమీద కూడా కొంత పడేస్తే పోయికదా అనుకుంటున్నాడు...ఏం చేస్తాడు చెప్పండి? ఆడదాని ఆకర్షణలో పడనివాడు, వానలో తడవనివాడు ఉండడు కదా! ●



వారఫలం

23-4-1971 శుక్రవారం మొదలు
29-4-1971 గురువారం వరకు

మేషం: కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో వ్యాపారం పెరుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు: కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

వృషభం: వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వ్యాపారంలో శ్రమకలుగుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మిధునం వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వారం ఆఖరులో చికాకులకు గురి కాగలరు.

స్త్రీలకు:— దైవ కార్యాలు నెరవేరతాయి. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది.

కర్కాటకం అన్నివ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. అధికారుల వలన జరుగ వలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

సింహం: లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ఆందోళన కలుగుతుంది. వారం మధ్యలో వృత్తివ్యాపారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య: ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరగలదు. ప్రయాణాలు బాగుంటాయి. వారం మధ్యలో ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. [illegible]టాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధు మిత్రులను కల్సుకొంటారు.

తుల: వ్యాపారంలో పోటీవారి పోటీ పెరుగుతుంది. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. వారం ఆఖరులో ప్రయోజనం లేని శ్రమకలుగుతుంది.

స్త్రీలకు:— కుటుంబవ్యవహారాలు బాగుంటాయి. పుణ్య కార్యాలు చేస్తారు.

వృశ్చికం: వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది.

ధనుస్సు. సామాన్యమైన పనులకు కూడా మీరు ఎంతో కృషిచేయవలసి వస్తుంది. పోటీవారితో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

మకరం వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు:— సంతోషకరమైన వార్తలను వింటారు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కుంభం: సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. ప్రయాణాలు ఫలిస్తాయి. అధికారుల వలన జరుగ వలసిన వ్యవహారాలు బాగుంటాయి. కోర్టు వ్యవహారాలు ఫలిస్తాయి. మీ మంచితనమే కొన్ని వ్యవహారాల్లో మీకు ఇబ్బందిని కలిగిస్తుంది.

స్త్రీలకు:—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారితో గౌరవం లభిస్తుంది.

మీనం: మీ వాక చక్యమే అన్ని వ్యవహారాల్లో అనుకూలతను సాధించగలదు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

— [illegible]

అందుకని అవసరమైతే తను మామ్మ కాళ్లు పట్టుకున్నా ఎవరికి తెలియదు. పెద్దవాళ్ల కాళ్లు పట్టుకోడం అయుక్తేమీ కాదు. అల్లా బోల్డు విధాలుగా నచ్చచెప్పుకుని బందరెళ్లి మామ్మను అడగటానికి కంకణం కట్టుకున్నాడు.

రైల్లో బెజవాడ వెళ్లి బెజవాడనుంచి ఎక్కడికో బస్సులో వెళ్లచ్చునని, శేషగిరి సాయంత్రం పాసింజరులో బెజవాడ బయల్దేరాడు. బయల్దేరడానికి వారం ముందు తను ఫలానారోజు రైల్లో ఏలూరుమీదుగా బందరెళ్తున్నాడని అందుకని శకుంతల ఏలూరు స్టేషనుకువస్తే తనతో సవరుపేటదాకా రావచ్చునని ఉత్తరం వ్రాసాడు. రైలెక్కినప్పటినుంచి మర్నాడు తన స్వంత మామ్మను తన స్వంతపెళ్లికి ఒప్పించటమెలాగా అని బెంగపెట్టుకున్నాడు. రైలెక్కిన దగ్గరనుంచి లెక్కపెడితే తరువాతి ఇరవైనాలుగు గంటలు శేషగిరి జీవితంలో సుదీర్ఘ దినం (లాంగెస్ట్ డే) అవుతాయి. శేషగిరి దిగులు ఎదురుగా కూర్చున్న ఎర్రచీరమ్మాయికి నచ్చలేదు. 'అందుకని కాస్త ఆ అబ్బాయికి హుషారిద్దామన్న సదుద్దేశ్యంతో విశాఖపట్నపు సముద్రపుగాలి ఆధారంతో ఆ అమ్మాయి తన ఎర్రటి పమిటను ప్రేమనౌక తెరచాపలాగా, యుద్ధ పతాకలాగా ఎగరేసింది. అప్పైన అతని దృష్టిని ఆకర్షించడానికి 'నేను, బెజవాడెళ్తున్నాను. మీరెందాకా?' అంటూ మాట

శేషగిరి...

(27 వ పేజీ తరువాయి)

కలిపింది. తలతిప్పిన శేషగిరికి ఎగురుతున్న పమిట దానివల్ల కలుగు వివిధ లాభాలు వెంటనే కనిపించాయి. కాని వెంటనే శేషగిరిలోని, తెల్లచొక్కా శేషగిరి, గభాల్ని బయటికి దూకి 'యూనివర్సిటీలో చదువుకున్నరోజుల్లో అందరితోపాటు నువ్వూ వెధవ్వేషాలు వేసినా అర్థం ఉంది. రేపో మాపో పెళ్లాడబోతున్నవాడివి అందులోను ప్రేమించి పెళ్లాడబోతున్నవాడివి. నీకిది తగదు. పైగా సరిగ్గా ఇరవైమూడు గంటలలోపున మీ మామ్మని ఒప్పించాల్సిన బాధ్యత నీ మీద ఉంది. అందుచేత పమిటల్ని గాలికొదిలేసి రేపు మామ్మని జయించటం గురించి ఆలోచించు' అంటూ ఖడామడా కేకలేసాడు. మంచివాళ్లెప్పుడూ ఒక్కక్షణం కూడా, బాధల్ని మరిచి బొత్తిగానలదెందరకు ఇంకోళ్లని ఆనందించనీయరు. ప్రపంచమంతా మంచివాళ్లతో నిండితే జీవితం చాలా విసుగ్గా వుంటుంది. శేషగిరిలోని నల్లచొక్కా శేషగిరి తెల్లచొక్కా శేషగిరిని విసుక్కున్నాడు. ఇల్లా అయితే ఇంక తెల్లచొక్కాలు కొనుక్కోను అన్నాడు. శకుంతల మోహం, శేషగిరి మనఃఫలకంమీద దీపంగా కళ్ళించింది. 'సరే! ఏలూరు వచ్చేలోపల శేషగిరి మంచి బాలుడుగా మార్చాడు. అందాకా మరి




మాట్లాడకు, కాని తను చెప్పే ఆ ప్రేయత్నంలో పడ్డాడు.

రైల్లో శేషగిరి మారుతున్న సమయంలో ఏలూర్లో రెండు జడల పిల్ల తన తల్లి తండ్రి అందరికంటె మిన్నగా తన బామ్మను అందరూ, 'చిన్న పిల్లవు అతన్తో నువ్వు సరిగ్గా మాట్లాడగలవో లేదో నీకు సాయంగా మేము వస్తామంటుంటే వాళ్లందర్ని వారించి మర్నాడు రైల్లో తన ఊరు మీదుగా వెళ్తున్న కాబోవు భర్తను కలుసుకోడం గురించి కలలుకంటూ మనస్సు నంతల మెక్కించి ముందస్తుగా ఎదురు పంపింది. మర్నాడు పొద్దున్న అయిదింటి కల్లా బామ్మ లేచి గిన్నెలు గ్రటా దొర్లిస్తుంటే ఆమెతో సమానంగా లేచి వళ్లు దోముకుని 'బామ్మా కాఫీయే' అంది. రోజూ బారెడు పొద్దెక్కినా లేవని పిల్ల, లేపితే ఏడుపైపోయిందిగా అని అటు తిరిగి పడుక్కునే పిల్ల ఇంత పెందరాళే లేచిందేమి చెప్మా అని ఆలోచించి కారణం పోల్చుకుని 'అప్పుడే లేచావుటే అమ్మడూ?' అని ముసిముసిగా నవ్వింది. 'ఆసి గడవా! అప్పుడేనా, ఆరోజులు ముందున్నాయి.' అని శకుంతలతో అనీ ఇంట్లో అందర్నీ 'శకుంతల కూడా నిద్రలేచేసింది ఇంకా పడుకున్నారేమర్రా' అంటూ లేపింది. 'అప్పుడే ఎనిమిదయిందా?' అని అడిగాడు సారధి. 'ఇవాళ మీ బావ రైల్లో వెళ్తున్నాడు' అంది పార్వతమ్మగారు. అల్లా అయిదింటికే ఆ ఇంట్లో గిన్నెల శబ్దాలు చురుపుల ఆర్భాటాలు మొదలయ్యాయి. శకుంతల గబగబా స్నానం చేసి పది పన్నెండు చీరలు కట్టుకుని చూసుకుని ఏదీ నచ్చక, టైమయిపోతోందని గుర్తించి ఏదో వకటని వంగ పండు రంగు చీర కట్టుకుని దట్టంగా పౌడరేసుకుని సౌడరు తీసుకునీ, ముడివేసుకోడానికి టైములేదని రెండు జడలుగా వేసుకుని బయల్దేరింది. అందంగా కనిపించటానికి మగపిల్లలు జుట్టు కత్తిరించుకుంటారు ముఖ్యంగా ఇంటర్వ్యూలకి, పెళ్లి చూపులకి వెళ్తుంటే. అయితే ఆడపిల్లలు సభలకి సమావేశాలకి పార్టీలకి వెళ్తుంటే ముడివేసుకోవాలని ఉబలాట పెడ్తారు. ఇంతకూ ముడివేసుకున్నప్పటి కంటే జడవేసుకున్నప్పుడే అమ్మాయిలు అబ్బాయిలకి నచ్చటం సర్వసాధారణం.

ఇంత ఘాటైడిగా శకుంతల రైలు

మీ వస్త్రములను సబ్బుతో ఉతికినంతమాత్రాన చాలదు......





వస్త్రముల స్వచ్ఛమైన తెల్లదనానికి రాబిన్ బ్లూ వాడండి

'మీ తెల్లని వస్త్రములను సబ్బుతో ఉతికినంతమాత్రాన చాలదు. కారణం సబ్బుతో ఉతికితే కేవలం మురికిని, మానె మరకలను, మురకలను మాత్రమే నివారించ గలదు. కాని వస్త్రములు తెల్లగా లేక నిర్జీవంగా వుంటాయి.

మరి దీనిని నివారించటం ఎలా?

చాలా తేలిక. తెల్లని వస్త్రములను ఉతికిన తరువాత ఒక బొక్కెన నీటిలో స్వచ్ఛమైన బ్లూ—రాబిన్ బ్లూ కలిపి ఆ నీటిలో ముంచండి. మరే ఇతర బ్లూలు ఇవ్వలేనటువంటి స్వచ్ఛమైన ప్రకాశవంతమైన తెల్లదనాన్ని రాబిన్ బ్లూ మాత్రమే ఇవ్వగలదు. ఓ చిన్న పొట్లం రాబిన్ బ్లూ 100 వస్త్రములకు పైగా ఉపయోగపడును. ఖరీదు అతి స్వల్పం.

నకిలీలు, నకిలీ పాకెట్లు వుంటాయి. జాగ్రత్తగా గమనించండి.

రాబిన్ బ్లూ

మాత్రమే తెల్లని వస్త్రములకు స్వచ్ఛమైన ప్రకాశవంతమైన తెల్లదనాన్ని చేకూర్చగలదు

RCI రెక్కిట్ & కోల్మన్ వారి తయారీ





పెకింగ్ మానవుడు

ఇప్పటి చైనామనిషి గురించికాదు చెప్పేది. పురాతన మానవజాతులలో ఒక జాతికి చెందినవాడు పెకింగ్‌మానవుడు. ఇతడి శిలాజాలు పెకింగ్ సమీపంలో దొరకడంవల్ల ఈ పేరు ఇతనికి సార్థకమయ్యింది. పెకింగ్ దగ్గరగా, చౌకోటీన్ కొండల్లో ఇవి దొరికాయి.

చైనాలో శిలాజాలు, ముఖ్యంగా శిలాజదంతాలు మందుల్లో ఉపయోగిస్తారు. పనిచేస్తాయని వారినమ్మకం. మందుల అంగళ్లలోని శిలాజాల ఆధారంగా కొన్ని పరిశోధనలు ప్రారంభమయ్యాయి. 1927 లో, డా. డేవిడ్ సన్ బ్లాక్ ప్రారంభించిన అన్వేషణ ఫలితంగా ఎన్నో శిలాజాలు దొరికాయి. 1929 లో పూర్తిగా ఉన్న పుర్రె దొరికింది. ఆతరవాత చాలా శరీరభాగాలు దొరికాయి. ఈ కృషిలో జర్మనీ, చైనా, అమెరికా ఇంగ్లండు, ఫ్రాన్స్ ఇలా మొత్తం ఎనిమిది దేశాల శాస్త్రజ్ఞులు పాల్గొన్నారు. ఒక రోజున పెకింగ్‌మానవుణ్ణి —సైనాంత్రోపస్ పెకినెన్సిస్ అంటారు.అవ్వే విశుడుగా పిలిచి (!) ప్రక్కనే ఉన్నట్లుగా భావించి ఈ ఎనిమిదిమంది విందు చేసుకొన్నారు. అతడితోకలిసి తిన్నారు! అంటే ఆ తృప్తి పొందారు.

బ్లాక్ తరవాత, వైడెన్‌రీష్ పరిశోధనలు సాగించాడు. కాని 1941 లో ప్రపంచ సంగ్రామం మూలంగా పరిశోధనలు అసాధ్యమయి, శిలా జాలు వదలి పారి పోవల్సి వచ్చింది. ప్రస్తుతం ఆశిలాజాల స్థితి, ఉనికి తెలియదు.

ఈ మానవుడి లక్షణాలలో వాలిడి (తోకలేని కోతులు) లక్షణాలు కనబడతాయి. నుదురు వల్పంగా వెనక్కి పోతుంది. (అస్సలు బొట్టు పెట్టుకోలేడేమో) కళ్లమీద చింపాజీకిమల్లే ఎత్తైన, బలమైన గోడలుంటాయి. ముక్కు రంధ్రాలను బట్టి చూస్తే ముక్కు వెడల్పుగా వల్పగా ఉండేది అని ఊహించుకోవాలి. ముక్కువుడక ముందుకువస్తుంది అన్న మాట. క్రింది దవడకు గడ్డం (చుబుకం) ఉండదు. కొద్దిగా, కోతికి లాగా ముట్టె ముందుకు వచ్చి ఉంటుంది.

మెదడు సైజు మనకి, వాలిడులకి మధ్యస్థంగా ఉంది. దొరికిన పుర్రెలు చాలా వాటి వెనకాల, పెద్ద రంధ్రం ఉండటంవల్ల, బలంగా దేనితోనో మోదిన గుర్తుండడంవల్ల వీరికి ఘోరమైన అలవాటు ఒకటుందని ఊహించుకోవాలి. అది స్వజాతి భక్షణలక్షణం. శరీరంలోని మిగతా ఎముకలు పగలగొట్టి ఉండడం వల్ల ఈ అనుమానం ఇంకా బలపడుతోంది.

ఇతగాడికి నిప్పు ఉపయోగం తెలిసినట్టు ఉంది. కాలిన పుల్లలు అవీ దొరికాయి. రాతి పనిముట్ల తయారీ కూడా తెలుసుకొన్నాడు. క్వార్ట్జ్ అనే రాతితో తయారయిన పనిముట్లు దొరికాయి.

జంతువులను వేటాడి, చంపగలిగేవాడా అనేది సందేహమే. బహుశా ఇతర జంతువులు సంహరించాక, వాటిని తరిమివేసి, ఆ కళేబరాన్ని గుహలకు ఈడ్చుకొని వచ్చేవారేమో. పైగా నిప్పుకూడా, ఇతర జంతువులను భయపెట్టడానికి ఇతని చేతులో ఉంది. గుర్రాలు, రైనోసిరాస్ జంతువుల ఎముకలు విరివిగా దొరకడం వల్ల, వాటిని తినే వాడని అనుకోవచ్చు

వీరు నివసించిన కాలం సుమారు 5 లక్షల సంవత్సరాల క్రితం. మొహెంజదారో, హరప్పా నాగరికతలు 5, 6 వేల సంవత్సరాల క్రితం వాటివే!

శేషగిరి..

స్టేషన్‌కి వెళ్తే అక్కడ రైలు రాలేదు సరికదా గంటాలస్యం అని చెప్పారు. పెళ్ళవది ఈ విషయం ఇంటిదగ్గరే తెలిస్తే చక్కగా మరో అయిదారు చీరలు కట్టుకుని చూసుకొనును గదా. ఏదో కొంపలంటుకు పోతున్నట్టు కొద్దే చీరలు కట్టుకుని చూసుకుంది. జీవితంలో ఇలాంటి పరిస్థితుల్లో ఇంకో ఆడపిల్ల కనీసం హిస్టీరిక్ అయిపోతుందేమో. వెధవరైళ్ళు. తీరా శేషగిరికి తను నచ్చకపోతే. మరోసారి వెయిటింగ్ రూములోకి వెళ్ళి పౌడరేసుకుంది. అద్దంలో నుదురు మరీ పెద్దదిగా కనిపిస్తే దువ్వుకున్న జుట్టు కొంచెం లేపుకుని రెండు కుంతలాలు శకుంతల నుదిటిమీద పారేసుకుంది.

పుట్టిన ప్రతిజీవి ఎప్పుడో గిట్టకమానదో బయల్దేరిన ప్రతీ రైలు ఎప్పటికో ఒకప్పటికి గమ్యం చేరుతుందన్న సామెత నిజం చేస్తూ రైలు ఏలూరు చేరింది. శకుంతల్ని చూస్తూ శేషగిరి చెయ్యూపాడు. శకుంతల రైలెక్కి శేషగిరి పక్కను కూర్చుంది. శకుంతల్ని చూస్తూనే ఎదురుగా కూర్చున్న ఎర్ర చీరమ్మాయి పమిట నిండుగా కప్పుకుని కూర్చుంది. శేషగిరికి ఏం మాట్లాడాలో తెలియదు. అనవసరంగా స్టేషన్‌కి రమ్మని వ్రాసాను అనుకున్నాడు. ఎడంచేత్తో జుట్టు పైకితోసుకున్నాడు. ఆపైన ఇంకా బాగుండదని 'నీకు పంగవండు చీరలంటే ఇష్టమా?' అని అడిగాడు 'నీకిష్టంలేదా? లేకపోతే ఇంకెప్పుడూ కట్టుకోను గిరీ' అంది. 'ఇష్టమే' అన్నాడు శేషగిరి. మళ్ళీ కాస్సేపు నిశ్శబ్దం ఆవరించింది. మళ్ళీ మాటకలిపే ప్రయత్నంలో 'నువ్వెప్పుడూ చెవులకి రింగులే పెట్టుకుంటావా?' అని శేషగిరి ప్రశ్నిస్తే 'నీకిష్టం లేకపోతే తీసేస్తాను గిరీ' అంది శకుంతల. శేషగిరికి శకుంతల వాలకం చూస్తే అనుమానంవచ్చి 'నీ వాలకం గుండంగా ఉంది' అన్నాడు. 'నీకిష్టం లేకపోతే తీసేస్తాను' అంది అతని కళ్ళల్లోకిచూస్తూ శకుంతల. శేషగిరి నవ్వాడు. 'ఎందుకమ్మా! అలా నవ్వుతావ్' అంది శకుంతల, ఎందుకు నవ్వాడో అర్థం అయ్యాక. అతిథంగా నవ్వులోకి దిగాక కొత్తదనపు బెరుకులుపోయి చిప్పచిప్పటి గిల్లీ, కబుర్లాడా కలిపేసుకున్నారు.

[illegible] నవ్వుతుంటే శకుంతల ముక్కు కారింది. 'ఆనందభాష్పాలా?' అని అడిగాడు శేషగిరి. 'కాదు. రాత్రి నిద్ర లేదు జలుబు చేసింది' అంది. 'మిరియాలకషాయం తాగితేపోతుంది. మా మామ్మ మిరియాల కషాయం బాలా బాగా పెడుతుంది. కాని ఎల్లాగా మామామ్మ బందర్లో వుంది' అని నిట్టూర్చాడు. 'అయితే నేను మీతో బందరొస్తాను. మనం నవరుపేటలో దిగి మా వాళ్ళతో చెప్పి బస్సెక్కి బందరెళ్దాం ఎంచక్క ఏం?' అని కూలిని పిల్చి నవరుపేటలో శేషగిరిని, సామాన్ని దింపించి ఆ పైన తన ఇంటికి తీసుకు వెళ్ళింది.

పెళ్ళవకుండానే కాబోయే పెళ్ళాంతో ఒకే సైకిల్ రిక్షాలో ఎక్కినందుకు శేషగిరికి విమానం ఎక్కినట్టనిపించింది. ఏలూరు వీధి నీటివాసన పన్నీరు వాసనలా అనిపించింది. ఆఖరికి ఆ రోజున ఆంధ్ర రాష్ట్రపు రోడ్లలోను కాంగ్రెసు గవర్నమెంటులోను లోపాలు కనపడలేదు. (ప్రేమ ననుభవించువానికి ప్రపంచము ఆనందమయ మనికదా అనుభవజ్ఞులు నుడువుదురు!) అల్లుడి మర్యాదలు పూర్తయ్యాక శకుంతల్ని తను తనతో బందరు తీసుకెళ్తున్నానని శేషగిరి చెప్పగానే రామాయమ్మగారు 'మాది అట్లాటి ఇట్లాటి వంశం కాదు. పెళ్ళవకుండా దాన్నట్టా వెంటేసుకెళ్ళడం చూడ్డానికి బావుండదు' అంది. క్రితంసారి పెళ్ళిచూపులప్పుడు ఆవిడ మాటలు విన్నప్పుడు శేషగిరికి ఆవిడకు తన మామ్మకు గల ప్రేమానుబంధాలు తెలియవు. కాని ఇప్పుడు తెల్సు. తెలిసిన శేషగిరికి ఆవిడ మాటల్లో అతిశయం కనిపించింది. కాని శేషగిరి ఇంజనీరింగ్ చదువులో, అవమానాలు పడటం నేర్చుకున్నాడు. పాఠాలు చెప్పలేని మేష్టార్లు ఇంజనీరింగ్ కాలేజీల్లో విద్యార్థుల్ని అవమానం చేస్తూ వుండటం రివాజు. అందుకని కోపం వచ్చిన శేషగిరి అందంగా నవ్వి 'మీ కట్టా అయితే భయమేలేదు. అట్లాంటి వంశంలోంచి వచ్చిన శకుంతల ప్రమాదాలకి అవకాశం ఇవ్వదు. మీ బంగారం మంచిది. కంసాలి నుంచి భయంలేదు' అని ఆవిడ మాటలు ఆవిడమీదకే తిప్పాడు. ఆవిడ జవాబు చెప్పలేదు. శకుంతల 'బామ్మా!' అని ఏడుపు మిళితంచేసి దీర్ఘంతీసింది. రామాయమ్మ [illegible]


మా మామ్మ ఈ పెళ్ళి దివ్యంగా జరగనీయదు. మీ అనుమానమే నిజమవుతుంది. పెళ్ళి జరగకపోవచ్చు నన్న అనుమానం చేత కదా మీరు శకుంతల్ని పంపేనంటున్నారు. మంచిది. మా మామ్మే గెల్చింది. మీరోడిపోయారు. నేను వెళ్తున్నాను' అన్నాడు. 'నీమీద నమ్మకం లేక కాదునాయనా! లోకం తీరు చెప్పాను' అన్న రామాయమ్మగారు శేషగిరికి నోట్లో నాలిక ఉండటమేకాకుండా కాస్త గట్టి నాలికలాగా ఉన్నట్టుందంటూ ఆలోచనలో పడ్డారు. బహుశ కొత్తగా మంచి నాలికొచ్చింటుంది!

ఆవిడ తేరుకునే లోపల శేషగిరి శకుంతలా బస్సుస్టాండులో పడ్డారు. ఆ పైన పెట్టాపట్రా లేసుకుని బస్సెక్కారు. బస్సు బయల్దేరి బందరెళ్తుంటే ఆమాట మర్చిపోయి రకరకాల కబుర్లు చెప్పుకున్నారు. శకుంతల చెప్పింది శేషగిరి, అతను చెప్పింది ఆమె, (పెళ్ళయ్యాక ఎలాగూ ఉండదు) వింటూ గాల్లో వెళ్తుంటే శకుంతల 'ఈ ప్రయాణం అనంతంగా జరిగితే బావుండును. ఈనాడు కలిసిన మనచేతులు ఎప్పుడు విడకుండా, ఈనాడు మనం కంటున్న కలలంత మధురంగా జీవితం గడపాలని నా కోరిక' అంటూ శేషగిరి మీదకు జరిగింది. శకుంతల రచయిత్రుల ప్రేమకథలు విడవకుండా చదువుతుంది. ఇల్లాంటి ప్రేమ ఘట్టాలలో చెప్పాల్సిన డైలాగ్సు రకరకాలవి వో పాతిక దాకా వచ్చును. అయితే ప్రపంచం ప్రేమికుల్ని వాళ్ళ మానాన్న వాళ్ళనొదల్దు కదా! 'ఇట్టాంటూరంతా రెండు టిక్కెట్లు కొనడమెందుకో! వొటికొంటే పోలా!' అన్నాడు వెనకాతల కూర్చున్న ముతక ఖద్దరాసామి,

శేషగిరి...

శకుంతల శేషగిర్ని ఉద్దేశించి. ఆయన వో ఊరు పంచాయితీ ప్రెసిడెంటవడంచేత ఆ ఊరారంతా పొగలబడి వచ్చారు. పైదేశాల్లో అబ్బాయిలు అమ్మాయిలు పబ్లిగ్గా ముద్దెట్టుకున్నా అందరూ చూడనట్టెళ్ళి పోతారుట కదా. మరి మన దేశంలో మొగుడూ పెళ్ళాలు కూడా కాస్త దగ్గరగా కూర్చోలేని దవుర్భాగ్యం ఏమిటని శకుంతల విసుక్కుంది. బాధలనేవి అందరికీ ఉంటాయి. అవి సర్వకాల సర్వావస్థలయందు మొహంమీద పులుముకుని, నవ్వటం మహాపాపం అయినట్టు జీవించటం భారతీయుల కెందుకంత ఇష్టమో శేషగిరికి తెలియదు. తనకు మాత్రం బాధలులేవూ? కొద్ది గంటల్లో తను తన మామ్మకి ఎదురుగా నిలబడబోటం లేదూ! తను శకుంతల సాన్నిధ్యంలో అది మరిచిపోడానికి ప్రయత్నించటంలా? అసలు శకుంతల్ని చూస్తేచాలు అన్ని బాధలు మర్చిపోవచ్చును. తన మామ్మ శకుంతల్ని చూడగానే మనస్సు మార్చుకోదూ...? ఏమో! మార్చుకోకపోతే...! ఎల్లా...శేషగిరి దిగులుపెట్టుకుని దిగులు మొహంమీద పులుముకుని శూన్యంలోకి చూస్తూ కూర్చున్నాడు.

తాతముత్తాతల ఇంటి ఇత్తడి బోడిపెల తలుపు తట్టి శేషగిరి చెయ్యి ఊదుకున్నాడు. పుట్టినప్పటినుంచి అదే తప్పు చేస్తున్నాడు. శాంతమ్మగారు 'వచ్చె' అంటూ వచ్చి తలుపుతీసి 'ఓరి నువ్వట్రా! రా! ఆ పిల్లెవరూ?' అని వీధిలోనే అడిగింది. ఆ ప్రశ్న నూహించి శేషగిరి జవాబు సిద్ధం చేసుకున్నాడు.



పరీక్షకెళ్ళే విద్యార్థి ముఖ్యమైన ప్రశ్నలు కొన్ని పరీక్షలో సిద్ధమయ్యేవని నమ్మిన వాటికి జవాబులు కంఠస్థం పెట్టుకొని వెళ్తాడు కదా! అల్లాగే శేషగిరి సిద్ధం చేసుకున్న జవాబు చెప్పాడు. 'అదో పెద్ద గాథ మామ్మా. పూర్వం మనింట్లో రామాయమ్మగారని వో ఆవిడుండేవారుట కదా! ఆవిడకూ నీకు పోలికలేదని ఆవిడను మొదటిసారి చూడగానే అనుకున్నాను. ఆవిడ గయ్యాళి మనిషిలా పేచీకోరులా కనిపించింది. ప్రతిదానికి తన చెయ్యి పైనైనట్టు మాట్లాడుతుంది. ఆవిడ తీరు నచ్చలేదు నాకు. ఆమాటే నాన్నగారితో అంటే, ఆవిడ వరుస మీమామ్మకి నచ్చలేదు అన్నారు. ఆవిడ నెల్లాగైనా ఏడిపించాలని, మనకంటే ఆవిడే విధంగాను గొప్పది కాదని బుజువు చెయ్యాలనీ అనిపించింది. అందుకని వాళ్ళ మనవరాల్ని పెళ్ళి చేసుకోదల్చుకున్నాను. అప్పుడు మన చెయ్యి పైన ఆవిడ చెయ్యి కింద కదా. ఈ శకుంతల నీకు గుర్తుందా? శకుంతలకి కూడా వాళ్ళ బామ్మ వ్యవహారం నచ్చదుట. అందుకే ఆవిడ వద్దంటున్నా 'నేను అమ్మమ్మగార్ని చూడాల్సిందే' అంటూ నాతో వచ్చింది. చాలా మంచిది మామ్మా శకుంతల బంగారపుకొండ. తనకి నేనంటే చాలా ఇష్టం. నాకు నువ్వంటే ఇష్టమని తెలిసినప్పటినుంచి 'అమ్మమ్మగారు' అంటూ నిన్నూ రోజూ పదిసార్లు తల్చుకుంటోంది. అది విని రామాయమ్మగారు ఉడుక్కుంటున్నారు. ఆవిడపని భలే అయింది కదూ' అన్నాడు శేషగిరి మా మామ్మను భలే బుట్టలో పెడుతున్నాను కదా అనుకుని. 'సరేలే లోపలికి రా' అంది శాంతమ్మగారు. 'నువ్వూ రా అమ్మా!' అని మాటవరసకి శకుంతలతో అంది. శేషగిరి నీళ్ళు కారిపోయాడు తన పెళ్ళి వెనకాతల ఇంత గ్రంథం ఉందా అని శకుంతల ఆశ్చర్యపోయింది.

'నిన్ను మీమామ్మ కలిస్తే ఆమాట అంటుందా! పెళ్ళిచేసుకున్న చోట ఇంకేలా అంటుందో చూద్దాం.' అంటూ శేషగిరి వీలు దొరికినప్పుడల్లా పుంజుకున్నాడు. శాంతమ్మగారు కాస్త కరిగారు. ఇదే సందని శేషగిరి 'నీతో మంతాలకొస్తుందా! ఇప్పుడు రమ్మను. ఆవిడ ఏమి చెప్తాం' అన్నాడు. శేషగిరి తను చాలా తెలివిగా మాట్లాడుతున్నా ననుకున్నాడు. — శాంతమ్మగారికి

సంతాళాలు గుర్తులేదు. ఈ మాటతో శేషగిరి, శకుంతల పెళ్ళిగురించి ఇరవై సంవత్సరాల క్రితం తను రామాయమ్మోదితో పెట్టిన పంతం గుర్తొచ్చింది. కరిగిపోయిన శాంతమ్మగారు మళ్ళీ గడ్డకట్టుకుపోయారు. శేషగిరికి చేసిన తప్పర్థమయ్యేసరికి చాలా ఆలస్యం అయిపోయింది. శేషగిరి ఆశ వదిలేసుకున్నాడు.

తన పంతంమాట గుర్తొచ్చిన శాంతమ్మగారు ముభావంగా, గంభీరంగా అయిపోయింది. శకుంతల, శేషగిరినాకేపట్టించుకోకుండా శాంతమ్మగారి చుట్టూ తిరుగుతూ వన్నో సాయంచేసినా ఆవిడ చలించలేదు. సినిమాలో జమునలాగా, సావిత్రిలాగా, వాణిశ్రీలాగా భాగవతం ముందేసుకుని సుశీల కంఠంతో పద్యాలు చదివినా శాంతమ్మగారు చలించలేదు. కాని రాత్రి శకుంతలకి జలుబువల్ల దగ్గొచ్చి, దగ్గువల్ల శాంతమ్మగారు మిరియాల కషాయం బాగా పెడతారని గుర్తొచ్చి, ఆవిడదగ్గరకువెళ్లి 'అమ్మమ్మగారు! రేపొద్దున్న కాస్త మిరియాల కషాయం పెడతారూ జలుబుచేసింది' అని అడిగింది. శాంతమ్మగారు పొంగిపోయింది. కాని ఎందుకైనా మంచిదని 'రేపు డాక్టరుకి చూపిద్దాం' అన్నారు. 'మీరుండగా మరో డాక్టరెందుకమ్మమ్మగారూ!' అంది శకుంతల. పిల్లకి పెద్దలంటే గౌరవంవుందే అని ముచ్చటపడింది శాంతమ్మగారు. అయినా చదువుకున్న పిల్లకదా అని 'కాలేజి అమ్మాయిలు మిరియాల కషాయం తాగుతారా?' అని అడిగింది. 'ఆదేమిటి అమ్మమ్మగారు కాలేజి అమ్మాయిలు మిరియాల కషాయం తాగరాదని మా పుస్తకాల్లో లేదే. ఎవరో కొందరుంటారు. నాజూకుమనుషులు అంతే' అంది శకుంతల. 'అయితే రేపొద్దున్నదాకా ఎందుకు చిటికెలో పెడతాను' అని శాంతమ్మగారు లేచి విస్తుంటించింది.

పెత్తనాలు ముగించుకొచ్చిన శేషగిరితో 'చదువుకున్న పిల్లకి నా మిరియాల కషాయం నచ్చదేమో అనుకున్నాను.' ఆ అమ్మాయి కల్లాంటి నామోషీలు లేవు. నాకు నచ్చిందిరా శకుంతల' అని శాంతమ్మగారు శకుంతలని మెచ్చుకున్నారు. శేషగిరి ఆనందంతో ఉబ్బితబ్బిబై 'అంటే ఒప్పుకున్నావా?' అని అడిగాడు. ఆవిడ 'ఊహ' అన్నారు. **ఆ రాత్రి వెన్నెలలో పొగడ చెట్టు కింద శేషగిరి** నానుకున్న శకుంతలని పంచతంత్రం చదివావా? అని అడిగాడు. ఎందుకని అడిగింది. 'ఏం లేదు అందులో చిన్నయసూరి' పోగాలము దాపురించినవారుమిత్రుని వాక్యము, అరుంధతిని, దీపనిర్వాణగంధము; మిరియాల కషాయము వినరు, కనరు, మూర్కొనరు, త్రావరు అని శాంతమ్మగారు నుడువుదురు అని రాసాడు. నువ్వది తెలిసి కోటలో పాగావేసావేమో అనుకున్నాను' అన్నాడు. శకుంతల అందంగా నవ్వింది 'అమ్మాయి! జలుబు చేసింది కూడాను. ఎక్కువసేపు ఆరు బయట కూచోకు!' అంటూ హెచ్చరించారు లోపలి మంచి మీన్నారువారు.

పెళ్లిలో 'నీ ఒడాయంతా ఏమైంది? నీ పంతం ఏమైంది' అని అడాయికి దిగింది రామాయమ్మోదినమడిగా అన్నం **వడిచి పెట్టి**

'నీ గుంటూరు ఒడాయి నీకేటోరొచ్చినా వదిలింది కాదు. నీ పోలికొచ్చిన నీ మనవరాల్ని నా మనవడికి చేసుకోనన్నాను. చేసుకోలేదు. నీ మనవరాలికి, మా అమ్మాయి లక్ష్మమ్మ పోలికొచ్చింది' అంది అన్నం తింటూ శాంతమ్మగారు.

అయ్యో! అందుకు శేషగిరికి మిరియాల కషాయం మీద అంత అభిమానం.

కృతజ్ఞత:— నేను మరిచిపోయిన బందర్ని గుర్తుచేసిన పోతరాజు వారి అమ్మాయి జయంతికి, వాళ్ళుడు శాయికి కృతజ్ఞుడను. అయితే పాఠకులెవరైనా ఓవయిత బందరు గురించి వ్రాయదంలో తప్పులో కాలేసాడు అంటూ లేకలేస్తూ ఉత్తరాలు వ్రాస్తే ఈ కృతజ్ఞత వెళ్ళి నేరదు.

ముత్యాల వాన

విష్ణు పాదమునుండి ప్రవహించు గంగయూ,
వాసదేవునినోట జాలారు మాటలో,
మంచు దేవత కంటి కరుణాత్మలహరులో
మధుప్రాంగణములోన మంత్రితజలములో

ఆకాశగంగలో ముత్యాలనేరిన
యువతులు జల్లిన తెల్లతుంపురుల పూలో,
మేఘాల పొందులో మెరయు స్వ[illegible]
మేన జారిన స్వేద బిందువుల సరమో,

భూదేవి విరిసే
మధువంటి మనసై
కురిసింది వాన!
ముత్యాల వాన !!

మాటలాడని ప్రకృతి కర్ణమ్ములోన,
చిటపటల రాగమున గుసగుసలు పలికి,
దేవతలు పంపిన సందేశమిచ్చి,
దీనార్తులగువారి కన్నీరు తుడిచి

భగవాను దాక్షిణ్య ధారవై కురిసి,
భాగ్యమ్ము లేయగా ధరణిపై నిలిచి,
మొక్కల్లో జీవమ్ము ముందుగా నిలిపి,
మళ్ళ పూహృదయాల సత్యమ్ము నింపి,

భోగాల నిచ్చే
రాగాల పెంచి,
కురిసింది వాన!
ముత్యాల వాన !!

జగజ్జన ప్రజల [illegible],
జాజి పూమాలల్లె ప్రేమతో [illegible],
అంతరాళమునుండు [illegible],
అమ్మలమ్మల [illegible],

ప్రియమునగాను [illegible]
[illegible]
[illegible]
[illegible],

[illegible],
ప్రేమాంగ లోన,
కురిసింది వాన!
ముత్యాల వాన !!

[illegible],
[illegible],
[illegible] తెరలను [illegible],
[illegible],

[illegible],
[illegible],
[illegible],
[illegible] వసుధ [illegible]

[illegible],
[illegible] కందింప,
కురిసింది వాన!
ముత్యాల వాన !!

[illegible] గోపిదేవి



ఎనిమిదింటిదాకా ఏలాగూ బస్సురాదని తెలుసుకుని రోడ్డుకు అర ఫర్లాంగుదూరంలో వున్న ఓ బండమీదికి వెళ్లాం మేమంతాను. మేమంతా అంటే నేనూ నరసింహం, వాడి స్నేహితులు శేషగిరీ, శంకరయ్యా అన్నమాట. అప్పుడే సైకిలుమీద వెళ్లిన ఓ బడిపిల్లాడు చెప్పిన శుభవార్త ప్రకారం, ఐదు గంటలకు రావలసిన బస్సు ఆపసోపాలుపడి దారిలో ఆగిపోయినట్టు తెలిసింది, మరో బస్సు రావాలంటే ఎనిమిదింటిదాకా వేచివుండక తప్పదు - యింకా రెండు గంటలు...

నేను, యీ వూళ్లో పంతులు గిరీ చేస్తున్న తమ్ముడు నరసింహాన్ని చూసిపోదామని వచ్చిన గాబట్టు. వీడ్కోలివ్వడానికి వచ్చిన తమ్ముడితోపాటూ—వాడి మిత్రులిద్దరూ, నిరాశను ఆశగా ముఖంనిండా పులుముకున్నారు. అది చూసిన నాకు జాలి కలిగింది.

'ఏమయినా కబుర్లు చెప్పండిసార్'—శేషగిరి అన్నాడు.

'అవును సార్. ఎలాగూ ఎనిమిదింటిదాకా కాలక్షేపం చేయాలికదా—' అని వత్తాసు పలికాడు శంకరయ్య.

అక్కడున్న ఒక్క రోజులోనే వాళ్లిద్దరూ నాకు చనువయ్యారు. ఒకరు చిల్లర దుకాణమూ, మరొకరు గ్రామ వైద్యపదవీ నిర్వహిస్తున్నారు.

'ఏం కబుర్లు చెప్పమంటారు, నాపుద్యోగపు కబుర్లు చెప్పనా?'

'అవెందుకు సార్. పుత్తియింజనీరింగ్—బోరింగ్‌గా వుంటాయి'—శేషగిరి వువాచ.

ఇంతలోనే శంకరయ్య అందుకున్నాడు :

'మీరు మధ్య మధ్య కథలుకూడా రాస్తారని నరసింహంగారనేవారు. ఓ మాంచి కథ చెప్పరాదటూ'

'ఏకథ కావాలి? సాంఘికమా, జానపదమా, చారిత్రకమా, పౌరాణికమా'—అన్నాను చిలిపిగా.

'అన్నీ కలిపి తెలుగు — తెలుగు సినిమాల్లాగా' అన్నారు యిద్దరూ.

'ఏదైనా — మంచి ఇంట్రెస్టింగ్‌గా వుండే కథ చెప్పన్నయ్యా'—తమ్ముడుకూడా వుమ్మడిలో చేరాడు.

'సరే—భేతాళ కథలు విన్నారు కదూ'

'విన్నాం. విక్రమార్కుడికి వాడెన్నో చక్కని కథలు చెప్పాడు కదండీ.' అందరి తరఫునా శంకరయ్యే అన్నాడు.

'అయితే ఇది భేతాళుడు చెప్పినట్టు

శ్రద్ధగా వినండి' అనగానే ముగ్గురూ సిద్ధమే అన్నట్టు కూర్చున్నారు. పిండార బోసినట్టున్న వెన్నెలకూడా నన్ను ప్రోత్స హించింది.

*   *   *

అప్పన్నశాస్త్రులు ఆ వూరికి మునసబు గారు. అప్పటికి తల్లిదండ్రులు కాలం చేసినా తండ్రి మిగిల్చిన ఆస్తిని మాత్రం కాలం చేయనీకుండా మరింత పెంపుచేసాడు. అన్నదమ్ముల జంజాటం లేకపోవడంవల్ల అతనిది ఏకచ్ఛత్రాధిపత్యమయిందా వూళ్ళో. ఏదుచెబితే మారు మాట్లాడేవాళ్ళు లేరు.

ఆయన భార్య లక్ష్మీదేవమ్మగారికి గర్భా లన్నీ పదినెలలు నిండకముందే పలాయనం చిత్తగించేవి. యిూళ్ళాలుగుపార్లతో అవీ సరి పెట్టుకున్నాయి. అప్పట్నుంచీ అప్పన్న శాస్త్రిగారికి వొకే చింత పట్టుకుంది, యీ ఆస్తిపాస్తులన్నింటినీ ఎవరి నెత్తిన పెట్టాలా అని. అదే విషయం సతీమణితో అన్నప్పుడల్లా ఎవర్నయినా దత్తత చేసుకుందా మని ప్రక్కన కూచుని వీపు నిమురుతూ చెప్పేది.

రోజులు గడుస్తున్నకొద్దీ అప్పన్న శాస్త్రులుగారికి మరింత చింత కలిగసాగింది. వూళ్ళోవున్న నలుగురు పెద్దలూ—'ఏమంత వయసు పోయింది గనుక, ముద్దుగా మరో పుత్రుడి బొమ్మ పూర్ణమ్మను కట్టుకోరాదు టండీ' అన్నారు.

ఆ మాటలు వాళ్ళన్నంత పనీ చేయక పోయినా ఎలాగయినా పుత్రసంతానం పొందా లనే కోరిక అతనిలో మరింత — అధికం కాసాగింది. సరిగ్గా అలాంటి సమయంలోనే ఆయనకు, స్నేహితుని పెళ్ళికై బెజవాడ ప్రయాణం పడింది. పెళ్ళిసంబంధం ముగి శాక తిరా రేపు స్వగ్రామం బయలుదేరదా మనుకుంటుండగానే ఆ రాత్రి వో నాటకం చూసే అవకాశం కలిగింది. ఆ నాటకమేలా వున్నా కథానాయికే వెలికత్తె వేషంకు అప్పన్న శాస్త్రులు కళ్ళకు దేవతలా కనిపించింది. ఆ రాత్రంతా కళ్ళుతెరిచినా, మూసినా— కథానాయిక వెలికత్తె కళ్ళముందుండేది. కంటికి నిద్రరాకపోయింది. స్నేహితుడు ఆప్యాయంగా అమరింపజేసిన పట్టుపరుపు కూడా అంపశయ్యయింది. ఆమె ప్రక్కన విదూషకునిలా తనను తాను పోల్చుకుని సంతృప్తి చెందేవాడు. కానీ ఆ పోలిక మరు క్షణంలో కరిగిపోయేది. అయినా, పోలికకేం ఖర్మ, జమీందారీ అంత ఆస్తిపాస్తులుండగా, అనిపించింది.

మనిషి మనసుపడాలేగానీ ఆ వస్తువు మీద ఆశపడులుకోవడం అంత సులువుకాదు, అందునా సహజమైన కోరికగల శాస్త్రులు గారికి.

తెల్లవారీ తెల్లవారకముందే, ఆ నాటకాల కంపెనీ వాళ్ళతో మాట్లాడడమేమిటి, ఆ అమ్మాయిని పెళ్ళికి వొప్పించడమేమిటి, గుళ్ళో పెళ్ళిచేసుకోవడ మేమిటీ, స్వగ్రామం ప్రయాణం కావడమేమిటీ అన్నీ క్షణాలమీద జరిగిపోయాయి.

ఆ పిల్లపేరు సీత.

దానిలోకూడా, రాత్రి నాటకంలో అభి నయించిన సిగ్గును ప్రదర్శిస్తుంటే అప్పన్న శాస్త్రులే ఆమెను వో దారికి తెచ్చాడు. దానా దీనా వివరాలన్నీ తెలుసుకున్నాడు ఆమెనుండే...

ఆమెది వో బీద బ్రాహ్మణ కుటుంబమనీ, సంగీతం నేర్పుతూ కడుపు నింపుకునే తండ్రి కాస్తా గుటుక్కుమనడంతో వాళ్ల కుటుంబం వీధిని పడిందనీ, తండ్రిగారి శిష్యవరేణ్యుడి యీ నాటకాల కంపెనీలో సీతకు ప్రాపకం దొరికిందనీ, నాటకాల్లో చేరిన రెండుమూడు నెలల్లోనే కన్నతల్లి కన్నుమూసిందనీ తెలిసింది. కంపెనీ వాళ్ళు చెప్పిన వివరాలకూ, యీ వివరాలకూ బేరీజు వేసుకుని సామ్యం చూసి తృప్తి పడ్డాడు శాస్త్రులు.

స్వగ్రామం చేరుకున్న తరువాత ఒక్క లక్ష్మీదేవమ్మ తప్ప. వూరు వూరంతా ఉత్సవం చేసుకున్నంత పని చేసింది. లక్ష్మీ దేవి కూడా లోలోన సంతోషించక పోలేదు; వొక్క సవతి అనే భావం కలగడం తప్ప. తనకెలాగూ సంతులేకనే పోయె. ఆమెకన్నా పడినిండితే అంతకన్నా కావలసిందేముంది అనుకుంది, అంతకంటే యేమీ చాతకాక.

అప్పన్నశాస్త్రులు చేసినపనే వో పేదింటి వాడుచేస్తే వూరు వూరంతా వచ్చినదాన్నీ, తెచ్చుకున్న వాణ్ణీ తన్ని వూరిబయటి శ్మశానంలో తగిలేసేది. కులంనుంచి వాణ్ణి వెలివేసి వూళ్ళో పుష్పగళ్ళుకూడా పుట్ట నీయక పోయేది. నీతీ, ధర్మం, వేదం, పురాణం పఠించేది. ఏదో భాగోతపు ముందను తెచ్చుకున్నావ్, నీ భాగోతం చెల్లదనేది...కానీ, అపని చేసింది — శ్రోత్రీ పెద్ద దిక్కయిన అప్పన్నశాస్త్రులు ... అందునా అతను దేవుని యెదుట ప్రమాణం చేసి నిజంచెప్పి పరిణయమాడాడు. కానీ ఆ మాటే మరో వుండాకోరంటే నమ్మేదికాదీ లోకం.

జరిగించెలాగో జరిగిపోయింది. సవతు లిద్దరికీ దేవిడీని రెండు భాగాలుచేసి పంచి యిచ్చాడు. వెనకటికి ద్రవుపది ఐదుగురి దగ్గర సంసారం చేసినట్టే — అప్పన్న శాస్త్రులుకూడా యిద్దరి భార్యలదగ్గరా చెరోనెలా వుంటూ ఎవర్నీ నొప్పించక, తానొవ్వక ధన్యుడై తిరిగేవాడు. వచ్చే ఆదాయాన్ని చెరింతా సర్దేవాడు.

కాలమొక్కరీతి నడవదుగదా ... కొన్నా ళ్లకు సీత కడుపు పండింది. పండంటి కొడుకును కన్నది. అప్పన్న శాస్త్రులు పుత్రోత్సాహంతో అడపాదడపా, లక్ష్మీదేవిని నిర్లక్ష్యం చేసేవాడు. లక్ష్మీదేవి కిదంతా ఏవిటో అనిపించింది. వాళ్ళిద్దరూ కలసి తననే తుప్పలో, తంగేళ్ళో పట్టించరు కదా అనుకొనేది.

వాళ్ళింత తీవ్రంగా ఆలోచించక పోయినా, లక్ష్మీదేవి మనసుమాత్రం ఆమె కేదో తీరని అన్యాయం జరిగితీరుతుందని ఘంటా బజాయించి చెప్పేది. అప్పట్నుంచీ శాస్త్రులు తనవద్ద వున్నప్పుడల్లా విభాగాలు చేయమని పోరుతుండేది. ఇలా జరుగుతుందని ఏనాడూ అనుకోలేదు. వాళ్ళిద్దరూ అక్క చెల్లెళ్ళలా కలసిమెలసి వుంటారనుకున్నాడు. ఎవరి కొడుకైతేనేం — మనసంతుకదా అను కుంటారనుకున్నాడు. ఆస్తిపాస్తు లన్నింటికీ వో వారసుడు పుట్టాడుకదా అని కొండెక్కి నంత సంతోషపడ్డాడు.

వీళ్లిద్దరిమధ్యన పాపం శాస్త్రులు వూపిరి పీల్చలేకపోయేవాడు. ఇక తనకు అపైన భగవంతుడూ, క్రిందపుట్టిన కుమార శేఖరుడే దిక్కనుకునేవాడు. రానురాను లక్ష్మీ దేవి ప్రవర్తన మరీ రాక్షసత్వంగా కని పించసాగింది. అందుకే ఎప్పుడో వోసారి చుట్టపు చూపుగా మాత్రం వెళ్లి పరామ ర్శించి వచ్చేవాడు ... అస్తమానమ్మ కొడుకు పద్దే వుండేవాడు.

ఇంత జరుగుతున్నా వూరేం పట్టించుకోలేదీ విషయాలను. చిన్నతనంలో యిల్లు వదిలిపోయి, మిలటరీలోచేరిన తమ్ముణ్ణి [illegible]

భేతాళుడు చెప్పని కథ

పించుకుంది; వాడు ఎదిరిస్తేనన్నా మొగుడు వింటాడేమోనని.

కానీ లక్ష్మీదేవి అనుకున్నట్లు జరుగలేదు. ఇన్నాళ్లూ ఒకరికి చెప్పిన మనసే కనుక, మరొకరితో చెప్పించుకునే స్థితిలో లేదు శాస్త్రులు మనసు. అందునా యిన్నాళ్లు తనతో సంసారంచేసి, ఏదయినా విషయముంటే తన నడగక తట్టాబుట్టా లేని తమ్ముణ్ణి పిలిపించి తనకు బుద్ధి చెప్పించ జూసిందే అని ఒకటే బెంగపడేవాడు. లక్ష్మీదేవి తమ్ముడు సెలవు అయిపోవడంతో అక్క ఎదుటో సావధాన్‌కొట్టి, సలాంపెట్టి వెళ్లిపోయాడు. తమ్ముడిరాక ముందుకంటే వ్యవహారం ముదిరిందే అని కుమిలింది లక్ష్మీదేవి.

ఇన్నాళ్లనుంచీ చప్పుడయినా చేయని సీత కూడా యీ పరిస్థితినిచూసి, విభాగాలు చేస్తేనే మంచిదని చెప్పింది.

తాతముత్తాతల కాలంనుంచి విభాగాల పేరు వినని శాస్త్రులుగారికి యిద్దరు పెళ్లాలూ, యిప్పుడు చెవుల్లో యిల్లుకట్టుకొని విభాగాలో అంటూ—వేదాలు వల్లించడం కర్ణకఠోరమయింది. అతనికి అన్నపానాదులుకూడా సహించకుండా అయ్యాయి.

అహోరాత్రులూ, యీ సమస్య పరిష్కారమెలాగ అని ఆలోచించి అనారోగ్యం పాలయ్యాడు శాస్త్రులుగారు. బలహీనత ఎక్కువయింది. గుండె జబ్బుతో మంచం పట్టాడు. కొడుకు మంచం పక్కనే తన మంచం వేయించుకుని, చివరి రోజులు వెళ్లదీస్తున్నాననేవాడు.

సీత గుళ్లో పెళ్లి చేసుకున్నా శాస్త్రులునే తనపాలిట దేవునిగా భావించింది. తనను కష్టాల్లో ఆదుకున్న శాస్త్రులుగారికిలా జబ్బురావడం సీతనెంతో కలవరపరిచింది...ఎక్కడెక్కడి వైద్యులనో పిలిపించి, తనమీది నగలన్నీ వలిచి వైద్యం చేయించింది. కానీ లాభంలేకపోయింది. దినదినానికీ రోగం ముదరడమేగానీ తగ్గలేదు...

వూళ్లోకూడా ఆ సమయానికి పరిస్థితులు తారుమారయ్యాయి. ఎన్నికల మూలంగా వూళ్లో ఒకరిమీద మరొకరికి కక్షలూ కావేషాలూ పెరిగిపోయాయి. కొంతమందికి శాస్త్రులుగారంటే అరికాలి మంట నెత్తికెక్కినట్టుండేది. శాస్త్రులుగారి గ్రూపుకు పలుకుబడి ఎక్కువ వుండడంవల్ల మిగతా వాళ్లకు కళ్లమంటగా వుండేది.

సీత అహోరాత్రులు శాస్త్రులుగారికి సేవ చేయడంలో మునిగిపోయేది; భర్తకింత యిదిగావున్నా లక్ష్మీదేవిమాత్రం ఒక్కసారి కూడా అతన్ని పరామర్శించడానికి వెళ్లేది కాదు. అంతిమ ఘడియల్లోవున్న శాస్త్రులుగారికి యిదీ మరీ విచారం కలిగించేది.


ఇన్నాళ్లనుంచీ బయటికయినా వెళ్లని లక్ష్మీదేవి వూళ్లో భర్తకు ప్రతికూలంగా వుండేజట్టు వాళ్లని కూడదీసుకుని ఆమెకు అనుకూలంగా మార్చుకుంది. ఒకసారి, నలుగురి పెద్దలను తీసుకుని చావు బ్రతుకుల్లోవున్న శాస్త్రులుగారి దగ్గరికి విభాగాల విషయం అంతుతేలుద్దామని వెళ్లింది. శాస్త్రులుగారు కసురుకోవడంతో ముఖాలింత చేసుకుని బయటపడ్డారు. లక్ష్మీదేవి గురించి ఆ నోటా ఆనోటా శాస్త్రులుగారు వినకూడని మాటలుకూడా వినవచ్చేవి.

ఎన్నాళ్లని ఆ జబ్బుమనిషి శాస్త్రుల్ని అంటిపెట్టుకుని వుంటుంది. అంతుచూసి మరీ వెళ్లిపోయింది. ఇద్దరు పెళ్లాలమధ్య దుక్కిటెద్దులా నలిగిన శాస్త్రులుగారి శరీరంలో గాలి ఖుస్సుమంది, చివరి కెలాగైతేనేం సీతసేవలే అతనికి ఋణమున్నాయి.

నాలుగయిదేళ్ల కొడుకుని ముందరేసుకుని భర్తమీద పడిఏడుస్తున్న—సీతను పరామర్శించే నెపంతో లక్ష్మీదేవి వచ్చింది; ఆమెకనుకూలంగావున్న నలుగురు పెద్దల్నీ తీసుకునివచ్చి శవాన్ని తన వాటాలోకి తీసుకుపోయింది. అక్కడున్న నలుగురూ పెద్దలముందు మూతులు ముడుచుకుని ఆ తరువాత యిదే న్యాయం అని బుగ్గలు నొక్కుకున్నారు. అప్పటికప్పుడు పూర్తి వాతావరణం మారిపోయింది. శాస్త్రులుగారి మరణంతో ప్రతిపక్షం వారిదే మెజారిటీ అయిపోయింది.

తంతివార్త పంపి, తమ్ముణ్ణి పిలిపించి అతనితో దహన సంస్కారాలు జరిపించింది లక్ష్మీదేవి. చివరి రోజులకాడా మనసుదీరా, మగనిమీద పడి ఏడవడానికికూడా నోచుకోలేక పోయింది సీత. మారిమసయిన కొడుకు, అతను లేకపోవడంతో, బెంగ పెట్టుకుని తీవ్రమయిన జ్వరం పాలయ్యాడు...

ఒకరితో అడిగిస్తే అసలు విషయం బయటపడింది. 'సీత నాటకాల నుంచి వచ్చింది కనుక ఏ భోగంపిల్లో అయుం



...ఆ పిల్లను పెండ్లి చేసుకొన్నందుకు...యింటి గుమ్మం త్రొక్కవద్దన్నావుగా...అందుకని జాగ్రత్తగా కిటికీన్ని దాటుకొని...వస్తున్నా...నాన్నా...

టుంది. దాని ముఖానసేతు బ్రాహ్మణ రూపుంటేకదూ’ అందిట లక్ష్మీదేవి. భర్త రోగాన పడివున్నప్పుడు లేని ప్రేమ, ఆయన ప్రాణంపోయిన తర్వాత కాని బయటికి రాలేదు ఆమెకు.

ఈ మాటలువిన్న విన్న సీత నిశ్చేష్ట అయింది. అవును, యిన్నాళ్ళనుంచి శాస్త్రులు గారితో సంసారం చేయడానికీ, సంతు పొందటానికీ, ఆయనకు చివరి రోజుల్లో సేవచేయడానికీ, అవసరం కలగని కులమూ, గోత్రమూ, యీనాడు ఆస్తి పోతుందనే భయంవల్ల అవసరం కలిగాయి. అదే సూత్రంమీద చివరకు కట్టుబట్టలతో, కన్న కొడుకుతో గడప దాటించారు సీతను.

పాపం. ఎక్కడికి వెళ్ళగలదామె. నాటకం కంపెనీలో దివాలాతీసిన తండ్రిగారి శిష్యుని దగ్గరికి వెళ్ళగలదా. సాక్ష్యానికి, పేరైనా తెలియని గుళ్లో పూజారిదగ్గరి కెళ్ళగలదా? కళ్ళుమూసుకునీ, సత్యం తెలిసీ, అసత్యానికీ, అధర్మానికీ చేయూత నిస్తున్న దేవుని దగ్గర కెళ్ళగలదా...

ఎక్కడికీ వెళ్ళలేదు. భోరున యేడుస్తూ వూరి పొలిమేర దాటేంతలో జోరున వర్షం మొదలయింది. సీత కష్టాలకు జలదేవత అనుగ్రహించి ఆశీస్సులు కురిపించింది.

పొలిమేరలోవున్న దయ్యాల మర్రిక్రింద కూచుని. పేలేగిపోతున్న కొడుకు జ్వరాన్ని తగ్గించమని దేవుణ్ణి ప్రార్థించింది సీత. కానీ, తండ్రిలేని తనయుణ్ణి బ్రతికించడం యిష్టంలేక దేవుడా చిన్ని ప్రాణాన్ని కూడా తనలో లీనం చేసుకున్నాడు.

శ్వాస ఆడని చంటివాణ్ణి చూసిన సీత—

భర్తపోయినా చివరి ఆశతో జీవించా లనుకొన్న సీత—

వాణ్ణి పెద్దజేసి నంఘంమీద కసి దీర్చుకోవాలనుకున్న సీత—ఎక్కడో పిడుగు పడ్డ శబ్దం విని గావుకేక వేసింది. అంతే నోరు పోయింది. ఆమె గొంతు పూడి పోయింది. ఎంత ప్రయత్నించినా శబ్దం రాలేదు. నంఘం చేసిన అన్యాయాన్ని నలుగురికీ చెప్పుకోవడానిక్కూడా, అవకాశం లేకుండా దేవుడామెను మూగదాన్ని చేసాడు. అనంతమైన చీకట్లో— గమ్యంలేని పథకు రాలిలా నడిచిపోయింది సీత.

* * *

‘కథ విన్నారుకదూ — పెళ్ళాడిన దగ్గ ర్నుంచీ పతిని దైవం కన్నా యెక్కువగా భావించే సీతకు అన్ని కష్టాలు ఎందుకు కలగాలి? అలాంటి పరిస్థితి రావడానికి కారణం ఎవరు? భర్త అప్పన్నశాస్త్రులా, సవతి లక్ష్మీదేవా, లేక తను నాటకాల కంపెనీనుంచి రావడమా — ఈ ప్రశ్నలకు సమాధానం తెలిసికూడా చెప్పలేక పోయారో...’

‘ఆగండిసార్ — మీరు శపించబోకండి గానీ, మాకు నిజంగా సమాధానం తెలి యదు—’ అన్నాడు శంకరయ్య.

మిగతా యిద్దరి వంకా చూశాను. వాళ్ళూ డిటో ఫేస్ చూపించారు.

భేతాళుడు చెప్పని కథ

'అయితే వినండి. సీతకన్ని కష్టాలు రావడానికి కారణాలు పైన చెప్పినవేవీ కావు. మనం...అంటే మనమంతా కలసిన ఈ సంఘం ... అర్థం, పర్థంలేని కుల, మత, వర్ణ విపక్షతలో అన్యాయాలనూ, అక్రమాలనూ కళ్ళుమూసుకుని చేస్తున్నది మనం. ఆనాటి నలుగురు పెద్దల్లో ఏ వొక్కరికైనా వివేకమనేది వుంటే అలా జరిగేది కాదు. సీత బ్రాహ్మణ కుటుంబానికి చెందింది కావచ్చు -- కాకపోవచ్చు. అన్నాళ్ళు శాస్త్రులు గారితో సంసారం చేసినా, సంతుపొందినా పూ కొట్టిన సమాజం, పుచ్చిపోయిన సమాజం, అతను గుటుక్కుమనగానే ఎందుకు హింకరించింది? అతనున్నప్పుడు భయపడి — అంతేకదూ — ఈ సమాజంలో, కోరలు కనిపించని, గోముఖ వ్యాఘ్రాలున్న ఈ సమసమాజంలో జీవించాలంటే, అదీ, మనిషిగా జీవించాలంటే కండన్నా వుండాలి, కాసన్నా వుండాలి. ఈ రెండింటి అండలేని వాడు కాకులకు గూడా గౌరగాడు. ఇదీ మన సమాజపు స్థితి. ఇలాంటి గౌరవ సమాజంలో మనం సభ్యులం' అన్నాను ఆవేశంతో.

'ఏమిటోనండీ, మీరు చెప్పేదేమీ తలకెక్కడం లేదు' అన్నాడు శంకరయ్య మిగతా యిద్దరూ డిటో ఫేసు చూపించారు.

దూరంనుంచి వస్తున్న బస్సులైటు వెలుగు మామీద పడడంతో నలుగురం ఒకేసారి లేచి బస్సువైపు పరిగెత్తాం. ●

[అంకితం : వర్ణ వ్యవస్థ జీవించడం కన్నా తాను మరణించడం మేలన్న మహాత్ముని మహనీయ స్మృతికే.

—రచయిత.]

ఒక వారం విపరీతం సాక్షుడు

అత్యాధునికమైన పెళ్ళి

ప్రపంచం పురోగమిస్తోందో, లేక అట్టే వుండి పోయిందో అంతగా అర్థంకాని వారికి చెప్పుకో దగ్గ లాంటి ఓ వార్త జపానందించింది. 24 ఏళ్ళ మిచియో యోషిజావా అనే యువకుడు తనకు తగిన పిల్లను ఓ హోటల్లో ఆధునాతన పద్ధతిలో పెళ్ళి చేసుకున్నారట. గ్రామఫోను రికార్డుల వాయిద్యం వింటుండగా పెళ్ళికొడుకు, పెళ్ళికూతురూ చక్కగా చకచకలాడుతూ శుద్ధసస్తంగా విప్పేశారట. ప్రతికా విలేఖరులంతా కూడా బాగా పెళ్ళికి ఆహూతులట. గుండెకాయ ఆకారంలో కత్తిరించిన కాగితాలవంటివి మాత్రం వారు తమ మర్మావయవాల మీదవేసుకొని అతికించుకున్నారట. తత్ సంబంధంగా పెళ్ళి కొడుకు విలేఖరులతో మాట్లాడుతూ, మా వివాహం పవిత్రాతిపవిత్రమైన పద్ధతిలో చేసుకుంటున్నాం. అడ్డుకోకండి. అంటూ పెళ్ళికూతుర్ని కూడా అడిగి ఒప్పించానన్నాడట. సంపాదించి తను పెళ్ళిని ప్రపంచంలో నమోదు చేయించదల్చుకున్నట్లు ఆ పెళ్ళి దంపతులు విలేఖరుల వెల్లడించారట— ఆహా... హిప్ హిప్ హుర్రే!!

పెళ్ళయిన గంటకి విడాకులు

1968 నవంబరు 2వ తేదీన బోస్టన్‌లో ఎడ్వర్డ్ అనే ఆయన, రాస్కల్ అనే ఆమె తమ సంప్రదాయం ప్రకారం పెళ్ళిచేసుకుని, ఆనక హాయిగా విందు చేసుకున్నారట. హనీమూన్ (పెళ్ళయిన కొత్తలో భార్యాభర్తలిద్దరూ కొన్నాళ్ళైనా ఆనందించాలని ఇతరులకి దూరంగావెళ్ళి కొన్ని రోజులుండి రావడం) ఎక్కడ పెట్టుకుందాం అన్న మీమాంస వచ్చిందట. న్యూయార్క్ అని పెళ్ళికొడుకంటే, కాదుకాదు ఫ్లోరిడా అని అన్నాయాపడినవారన్నారట. దాంతో అది ముదిరి, చివరకు గొడవై, కోపంతో పెళ్ళికుమారుడుగారు పెళ్ళికూతుర్ని పాపిని లెంపకాయ కొట్టారట. దాంతో ఆమె తనతప్పుని గ్రహించి, చట్టాన్ని వెళ్ళి, ఆట్టే భర్త నుంచి త్వరగా విడాకులు అనుగ్రహించమని కోర్టువారిని కోరిందట. పెళ్ళయిన 60 నిముషాలలో (ఒక్క గంట) వారు విడాకులు పొందారట. ఆహా! దీనీజా సింప్లి ఎక్సెంట్రిక్!!

పెళ్ళాయిన మరుక్షణమే
అలా చెంప్ప జేస్తుంటే
ఏ ఆడది సహిస్తుందండీ!

స్త్రీ సాహసం

ఢక్కా ఆడవారి కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న రోష్నారాబేగం అనే ఒకామె తన రెండు స్తనాలమధ్య ఒక బాంబువంటిది పెట్టుకుని పాకిస్తాన్ టాంకర్ మీదకు దూకిందట. టాంకర్ టాంకర్ ఆమె ఊహాప్రకారం చిన్నాభిన్నమయిందట. ఆమె కూడా టాంకరుతోపాటు చిన్నాభిన్నమయిందట.

ముందుజాగ్రత్త

తూర్పుపాకిస్తాన్ విప్లవకారుల మీద టాంకు కాల్పులు జరుపమని జనరల్ తిక్కాఖాన్ షంషుద్దీన్ అనే అసిస్టెంటు కల్నల్‌ని ఆజ్ఞాపించాడట. షంషుద్దీన్ ఆయన ఆజ్ఞను పాటించక, అంతటి పెద్ద ప్రయోగం అవసరం లేదని చెప్పాడట. మిలటరీ క్రమపద్ధతి ప్రకారం చెప్పినట్లు చేయమని తిక్కాఖాన్ హెచ్చరించినా ఆయన వినలేదట. దాంతో తిక్కాఖాన్ నర్రున రివాల్వరు తీసేసరికి, అంతకు ముందే జాగ్రత్తపడ్డ షంషుద్దీన్ తన రివాల్వర్‌తో తిక్కాఖాన్‌ని కాల్చాడట. —దట్సిట్.

రైలు దోపిడి

ముఖాలకి ముసుగులు వేసుకున్న ఓ 60 మంది వ్యక్తులు రాంచి—అస్సన్‌సోల్ ప్యాసింజరు బండిని మోహారాదా అనే ఊరి ప్రాంతంలో ఆపి, కత్తులతో, తుపాకులతో ప్రయాణీకులను భయపెట్టి నిరాక్షణా వారివద్ద గుంజుకున్నారట.

ఇదుగో, మనం
ప్రయాణం చెయ్యబోయ్యేది
రైల్లో!! గుర్తుంచుకో!!!

బావిలోపడి బాలుని మరణం

బెంగళూరు జయనగర్‌లో 12 ఏళ్ళ మునికృష్ణన్ అనే కుర్రాడు స్నానం చేస్తూ బావిలోజారి పడి, చనిపోయాడట.

* * *

పళవందాంగల్ అనే ఊరుకు చెందిన 22 ఏళ్ళ మురుగేశన్ అనే డి.యం.కె. వ్యక్తికి, కొంతమంది సిండికేటు వ్యక్తులకూ మధ్య వున్న వైరం పెరిగి, చివరికొకనాడు మురుగేశన్ ఒంటరిగా ఓ కొట్టు ముందుగా కూర్చుని వుండగా అక్కడికి వారిలో ఓ నలుగురైదుగురు వెళ్ళి, ఏదో పోట్లాట ప్రారంభించి నర్రున పొడిచి చంపేసేవరకూ తెచ్చిందట. మురుగేశన్ అక్కడే చనిపోయాడట. ఇది నటుడు యం. జి. రామచంద్రన్, ఎన్నికైన ప్రదేశానికి చెందిన ఊరట— డెన్... వాటీజిట్ డూయింగ్... ఎన్నా... ఎన్న విశ్రారు!!

స్థలాభావమా!

బెంగుళూరు లక్ష్మీపురం ప్రాంతంలో 11 ఏళ్ళ నాగరాజు, 8 ఏళ్ళ హనుమంతఅనే కుర్రాళ్ళు 12 గొర్రెలు మేపుతుండగా ఓ నల్లటి కారులో ఇద్దరు వ్యక్తులు వచ్చి 11 ఏళ్ళ నాగరాజునూ, 11 గొర్రెలనూ ఎత్తుకుపోయారట.... ఓ గొర్రెను ఓ వ్యక్తిని వారెందుకుంచినట్లు!! దీనిబావ...

క్షుత్తి భావం
ఆనారుబా ఆగార్ర్రైక్ ఆ
వ్యక్తిక్ బాబ్బుతోడుని!!

లైట్సు ఆఫ్!

ఉత్తర కలకత్తాలో నక్సలైటు గుంపు ఓ పోలీసు శిబిరంమీద పడి, రివాల్వరులెత్తుకు పోవడానికి ప్రయత్నం చేసేసరికి పోలీసులు జరిపిన కాల్పుల్లో ఒక నక్సలైటు వ్యక్తి చనిపోయాడట.

* * *

కలకత్తాలో తన ఆఫీసులో కూర్చుని, ఎవరితోనో మాట్లాడుతున్న కాంగ్రెసు యం. యల్. ఏ. మిస్టర్ నేపాల్‌రాయ్‌ని ఎవరో వచ్చి, కాల్చిచంపి, పారిపోయారట. ఇది 30వ తేదీ మధ్యాహ్నం జరిగిం



కె. ఎస్. పి, హైదరాబాదు

'నువ్వే నా ప్రాణం. నా సర్వస్వం' అంటారు. కాని పెళ్లి మాట మాత్రం ఎత్తరు. నిజంగా షూట్ చెయ్యాలని పిస్తోంది.

తప్పు. అనవసరంగా నిజం చెప్తున్న వ్యక్తులని షూట్ చేయడం ఎందుకు? మీరు రక్షింపబడ్డారని సంతోషించాలిగాని. స్నేహం ప్రేమ ఒకటి కాదు. స్నేహితులు క్రమక్రమంగా ప్రేమికులైతే— వారి స్నేహంతో పుష్పించి పెరిగి పెద్దదై కలిసి జీవించాలన్న కోరిక పెరిగి 'పెళ్లి చేసుకుందాం' అని నిర్ణయించు కుంటారు. ఒకసారి కాఫీ యిప్పించి, రెండోసారి సినిమాకి పిలిచి మూడోసారికి 'నీవే నా ప్రాణం' అంటే నమ్మే అమాయకురాళ్లు యింకా యీ రోజుల్లో వున్నారంటే నేను నమ్మను.

జి. ఎన్, జుక్కల్

మీరు మగవారిపై పగసాధించడం ఎన్ని రోజులు మా మగజాతి నచ్చకపోవడానికి కారణం ఏమిటి?

నే నెక్కడ చేశానలాంటి యుద్ధ ప్రకటన?! మగవారిపై నాకు ఏయిటి పగ. అంతేకాని శత్రుత్వం కాదే. మగజాతి నచ్చక పోవడ మేమిటండీ, పాపం. గోపురాల్లాంటి వాళ్లు. వాళ్లేం చేస్తారనీ!... అయినా మరీ ఆడపిల్లలా అంత భయపడిపోవడం ఏమిటి? బాగాలేదు.

బి. ఎల్, బరంపురం

రామలక్ష్మి గారూ వరకట్న నిషేధం, మద్యపాన నిషేధం పై మీ అమూల్యమైన అభిప్రాయం ఏమిటి?

రెండిటినీ ఒక త్రాసులో పెట్టిన నిన్ను అభినందించాలి చిట్టితల్లీ. వరకట్నం కూడా మద్యపానం లాగే అలవాటైతే వదలని దుర్గుణం. కాని ఈరెండూ రూపుమాసిపోవాలంటే— శాసనాలు చేయడంకాదు పద్ధతి. మనుష్యులలో సహజంగా రావాలి మార్పు. వద్దన్నది విధిగా చేయాలనిపించడం మానవసహజం కదా— ఆ సహజగుణం పూర్తిగా నిరూపితం అవుతొంది రెండింటి విషయంలో. దొంగతనంగా తాగడం ఎలా మానలేదో, పేరు చెప్పకుండా కట్నం పుచ్చుకోవడం అలాగే మానలేదు.

ఎస్. ఎస్. ఎన్, యానాం

మీరు స్వార్థపరులంటాను. ఏమంటారు?

చిత్తం. అవునంటాను.

ఎ. సి. హెచ్. ఆర్, తక్కెళ్ళపాడు

రామలక్ష్మిగారూ ఒక అనుమానం. కవులు, రచయితలు ఆలోచనలు వచ్చి నవలలు వ్రాయవలయునన్న కొందరు సిగరెట్లు కొందరు మద్యపానం మొదలైన మత్తు పదార్థాలు సేవిస్తారు. మరి రచయిత్రులు ఆలోచనలు వచ్చుటకు ఏమి సేవిస్తారు?

ఆడవారికి మత్తుపదార్థాలంత అవసరం లేదు సోదరిగారూ, వారి జీవితాలు చాలు— ఆలోచనలు రేకెత్తించడానికి.

ఆర్. ఎల్, అల్లిపురం

తెలిసిన దానికంటే తెలుసుకోవలసినదే ఎంతో వుందని గ్రహించిననాడే మనిషి విలువ పెరుగుతుందని ఎందుకు ఆలోచించరు?

ఎవరు?!

రఘునాథ్, కోనరాజుపల్లి

నేను ఏ స్త్రీని నమ్మలేను. జీవితంలో నేర్చుకున్న పాఠం ఇది.

బ్రతికారు. పాఠం మరిచి పోకండి.

చీకటిలో వెలుగుని చూశాను. వెలుగులో చీకటిని చూశాను మరి...

ఏం లాభం? జీవితం చీకటి వెలుగుల కలయిక అయినప్పుడు!

జి. కె. ఆర్, బొబ్బిలి

తెలుగు చిత్రరంగంలో మీ అభిమానాన్ని చూరగొన్న నటీ నటు లెవరు?

దానికే.... గుమ్మడి. పిరిద్దరినీ ఆరాధిస్తాను. మిగిలిన వారి చిత్రాలు సరదాగా చూస్తాను.

ఆర్. ఎన్. పి, చీరాల

ఒక మంచివాడు చెడు పని చేసినా, ఒక చెడ్డవాడు మంచి పని చేసినా లోకం గుర్తించదెందుకని?

తాటికింద నిలబడి, పాలుతాగితే నమ్మదుకదా లోకం. ఇదీ అంతే— చెడ్డవాడు చెడుపనులు, మంచివాడు మంచిపనులు చేస్తారనే నమ్మకంలో పోతుంది.

వి. డి. రాజు, హైదరాబాదు

రామలక్ష్మిగారూ, మీరు ఈ మధ్య విప్లవ కవుల గురించి నక్సలైట్లు అనబడే నిజమైన కమ్యూనిస్టులను గురించి, విప్లవం గురించి చెడుగా సమాధానములు యిస్తున్నారు. మీరు ఒకసారి కమ్యూనిస్టు అని వ్రాశారు. అయితే మీరు రివిజనిస్టు కమ్యూనిస్టు అయివుండాలి. అంటే, రివిజనిస్టులకు విప్లవం అంటే భయం, దేవుడంటే నమ్మకం, గాంధీని లెనిన్‌తో పోల్చుట, కాంగ్రెసుకు తోకగా వ్యవహరించుట మొదలగు గుణములు కలవారు. వీళ్ళ మూలంగా నిజమైన కమ్యూనిస్టులకు చెడ్డ పేరు వస్తోంది. ఈ ప్రశ్నకు సమాధానం యివ్వడానికి తప్పించుకుంటారేమోనని అనుమానంగా ఉంది. అట్లా చెయ్యకుండా ధైర్యంగా సమాధానం చెప్పండి?

ఇంతకీ మీ ప్రశ్న ఏమిటి? మీరేం ఒట్టి అన్నట్లు మీరేం కమ్యూనిస్టులు?!

ఐ. పి. పొడిచేడు

అనాథలుగా గురి అవడానికి కారణం?

కన్నవారు చెయికదుల్చుకోవడమే.

మానవునికి ముఖ్యంగా కావలసినదేమిటి?

తిండి, బట్ట, చేతి కర్చుకి డబ్బు. విశ్రాంతి. చాలా?

కె. జె. ఆర్. తెనాలి

ఒకమ్మాయి రూపంలో రంభకి ఏమాత్రం తీసిపోదు. డబ్బులో కుబేరుని కుమార్తె. చదువులో సరస్వతి చెల్లెలు గుణములో సతీ అనసూయకి అక్క. ఇన్ని లక్షణాలున్న అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకోవచ్చా?

ఇంతకీ ఈ రంభాదులందరినీ ఎప్పుడు వెళ్లి చూసివచ్చావయ్యా?!

సి. హెచ్. బి. కె. మిర్యాలగూడ

రామలక్ష్మిగారూ, మానవునిలో స్వార్థం ఎందుకుంది?

బ్రతకడానికి.

ఎస్. వి. హైదరాబాదు

అనుకూలుడైన భర్త, ముచ్చటైన పిల్లలు, చక్కని సంసారం కల మీరు జీవితాన్ని సరదాగా గడిపేయడంలో ఆశ్చర్యం లేదు. జీవితంలో కనీసావసరాలకి సైతం నోచుకోనివారికి మీ సలహా?

మీరు చెప్పిన పైవన్నీ ఎలా వచ్చాయనుకుంటారు? కనీసపు అవసరాలంటూ గొంతెమ్మ కోర్కెలకి విస్తరలు వేయకపోవడమే— వాటికి నాంది. రడీమేడ్‌గా ఈ జీవితం ఎవరికీ సుఖశాంతులని పంచదు పోదరీ, కొందరు వచ్చిన అవకాశాలని సద్వినియోగం చేసుకుంటూ మెట్టు మెట్టుగా పైకివస్తారు. కొందరు దగ్గిరదార్లు వెతుకుతూ కాలం వృథా చేస్తారు. ఈ చక్కని సంసారం రూపొందడానికి ఈ పదిహేను సంవత్సరాలూ, ఇదిలాగే సాగాలంటే ఒక జీవిత కాలమూ కృషి చేస్తూనే ఉండాలి. ●

మిస్ ఫెమినా—హెలిన్ కర్టిస్‌గా ఎన్నికైన కుమారి అమలా ప్రియదర్శినిని, ఆమె శిరస్సుపై కిరీటాన్ని అలంకరిస్తున్న శ్రీమతి జంగియానీని చిత్రంలో చూడవచ్చు.

మదరాసులో అందాల పోటీ

మహిళల ఆంగ్ల మాసపత్రిక ఫెమినా నిర్వాహకులు, అలంకరణ సాధనాల ఉత్పత్తిదారులైన జె. కె. హెలిన్ కర్టిస్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న మిస్ ఇండియా పోటీలో ప్రాంతీయ సుందరీమణుల ఎన్నికలు మదరాసులో ఏప్రిల్ 6 వ తేదీన మ్యూజిక్ థియేటర్‌లో ప్రారంభం అయినాయి. ఈ ప్రాంతీయ ఎన్నికలు సికింద్రాబాదు, బొంబాయి, ఢిల్లీ, చండీఘర్ నగరాల్లో కూడా జరుగుతాయి. ప్రాంతీయంగా జరిగే అందాల పోటీలలో ఎన్నికైన మిస్ ఫెమినా హెలిన్ కర్టిస్ అందగత్తెలు మే 28 న బొంబాయిలో అఖిల భారత స్థాయిలో జరిగే మిస్ ఇండియా పోటీలో పాల్గొంటారు. మిస్ ఇండియాగా ఎన్నికైన సుందరి జూలైలో ఫ్లోరిడాలోని మియామిలో జరిగే విశ్వసుందరి పోటీకి భారతదేశం తరఫున పోటీ చేయడానికి పంపబడుతుంది.

మదరాసులో జరిగిన అందాల పోటీతోపాటు ఇండియాలోని ప్రముఖ వస్త్ర తయారీ సంస్థలు తమ ఉత్పత్తులని ప్రదర్శించే ఫ్యాషన్ ప్రదర్శనని ఏర్పాటు చేశాయి. అందాల పోటీతోపాటు ఫ్యాషన్ల ప్రదర్శన కూడా ఉండటం చూపరులకి ఆసక్తితో పాటు ఆనందాన్ని కూడా కలిగించింది. ఈ ఫ్యాషన్ ప్రదర్శనలు ప్రాంతీయ అందాలపోటీ నిర్వహించే అన్ని నగరాలలో ఏర్పాటు చేస్తారు. ప్రముఖ వస్త్ర తయారీ సంస్థలైన ఫాస్ట్రీ కార్పొరేషన్ లిమిటెడ్, ఫిన్లే డైయింగ్ అండ్ ప్రింటింగ్ వర్క్స్, ది గ్వాలియర్ మిల్స్, గ్రేవ్స్, సెంచరీ రేయాన్, సెంచరీ ఎన్కా, కమలామిల్స్ లిమిటెడ్, బట్వా మెకంజీ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ లిమిటెడ్, లక్ష్మీమిల్స్ లిమిటెడ్, ముఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్స్, వెస్ట్రన్ ఇండియా స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ, సింప్లెక్స్ ఉలెన్ మిల్స్ లిమిటెడ్, టాటా టెక్స్‌టైల్స్. ఈ ఫ్యాషన్ ప్రదర్శనలో పాల్గొన్నాయి.

మద్రాసులో జరిగిన అందాల పోటీలో కుమారి అమలా ప్రియదర్శిని, మిస్ ఫెమినా హెలిన్ కర్టిస్‌గా ఎన్నికైంది. ఈమెకి ఫెమినావారు రు. 500 నగదు బహుమతిని జె. కె. హెలిన్ కర్టిస్‌వారు బహుమతి పాకెట్ని అందజేశారు. శ్రీమతి జంగియానీ ఆమె శిరస్సుపై అందాలరాణి కిరీటాన్ని అలంకరించారు.

మొదటి రన్నర్ అప్‌గా కుమారి [illegible], రెండవ రన్నర్‌అప్‌గా కుమారి ఇబ్రాహీం ఎన్నికైనారు. వీరికి వరుసగా ఫెమినా వారు రు. 250, రు. 150 నగదు బహుమతులని, జె. కె. హెలిన్ కర్టిస్‌వారు బహుమతి పాకెట్లని అందజేశారు.

ఈ అందాల పోటీలో న్యాయనిర్ణేతలుగా శ్రీయుతులు సుందర్‌లాల్ నహతా, కుదూసియా, జంగియానీ, శ్రీమతి చౌధరీ, శ్రీమతి కపూర్, శ్రీమతి జె. హిరణ్మయి వ్యవహరించారు. [ఆ. వి.]

వివాహాలు

ఆంధ్రపత్రిక అసిస్టెంట్ ఎడిటర్ శ్రీ వి. వి. నరసింహారావు కుమారుడు చి|| సుబ్రహ్మణ్యేశ్వరరావుకు, శ్రీ బోయపాటి వెంకటకృష్ణారావు కుమార్తె చి|| సౌ|| విజయలక్ష్మికి, శ్రీ వి. వి. నరసింహారావు కుమార్తె చి|| సౌ|| స్వరాజ్యలక్ష్మికి శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య కుమారుడు చి|| వెంకటరత్న ప్రసాద్‌కి ఏప్రిల్ 9 వ తేది రాత్రి ఘంటసాలలో వైభవంగా వివాహమహోత్సవాలు జరిగాయి. ఈ వివాహాలకి శాసనమండలి మాజీ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య ప్రభృతులు తదితర ప్రముఖులు, పలువురు పత్రికా రచయితలు హాజరై వధూవరులని ఆశీర్వదించారు.

అవీ.. ఇవీ:

బరంపురంలో ఉగాది పండుగనాడు మహేంద్ర సాహితీ సంస్కృతి సంవేదిక సాహితీ సంస్థ సభ్యులచే రచించబడి శ్రీ ఆవసరాల రామకృష్ణారావు గారిచే సంకలించబడిన మనం మన బరంపురం— అనే కథా సంపుటిని ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్టసభ్యులైన శ్రీ పురిపండా అప్పలస్వామి గారు ఆవిష్కరించారు. [ఆ. వి.]

* * *

విజయనగరం [illegible] భవనంలో ఉగాదినాడు 'మహాత్మ స్మరణ' గ్రంథాన్ని కౌముదీ పరిషత్ తరఫున అధ్యక్షులు శ్రీ వసంత రావు వేంకటరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంలో శ్రీ పుట్టి అప్పల నరసయ్య, శ్రీ [illegible] సుదర్శనరావు, శ్రీ [illegible] స్వామిగార్లకి సన్మానం జరిగింది. [ఆ. వి.]

* * *

ఉగాది సందర్భంగా బొంబాయి ప్రాంత ఆంధ్ర సంఘము, గోరేగాం, బొంబాయి—62 ఆధ్వర్యమున శ్రీ అద్దంకి శ్రీరామాచార్య హరికథాగాన ప్రవచనము జరిగింది. [ఆ. వి.]

సినిమా

అక్కినేని-వాణిశ్రీల విలాసయాత్ర

మద్రాసులో మండుటెండల తాకిడికి జనం తట్టుకోలేక పోతున్నారు. అందుకే స్టుడియోల్లో షూటింగులు మందకొడిగా సాగుతున్నాయి. ప్రముఖ నటీనటులు చాలా మంది 'సమ్మర్‌రిసార్ట్స్‌కు' బయల్దేరారు.

హీరో నాగేశ్వరరావు హైద్రాబాదు నుండి మద్రాసుకు వచ్చారు. ఇక్కడి ఎండ తీవ్రతను చూచారు. ఊటీకి వెళ్ళారు. ఆయనవెంట రామానాయుడు, వెంకటరత్నం, కే. ఎస్. ప్రకాశరావు నటి వాణిశ్రీలు వెళ్ళారు. ఊటీలో రెస్టుకోసం అనుకునేరు సుమా! రెస్టుకు అక్కినేనికి బద్ధవిరోధం యేర్పడింది యిటీవల కాలంలో. మరి యెందుకు? సురేష్ మూవీస్‌వారి కలర్ 'ప్రేమనగర్' అవుట్‌డోర్ షూటింగు కోసమే. అక్కినేని వాణిశ్రీలు ఆనందోత్సాహాలతో పరవశించిపాడే ప్రణయ గీతాలను ఊటీలోని సుందర ప్రదేశాల్లో దర్శకుడు ప్రకాశరావు, ఛాయా గ్రాహకుడు వెంకటరత్నం సహాయంతో చిత్రీకరించారు.

చంద్రకళ బొంబాయి ప్రయాణం

దసరాబుల్లోడు నిర్మల పాత్రలో ప్రశంసనీయమయిన నటన్ను అగుపరచిన చంద్రకళ ప్రస్తుతం అనేకచిత్రాల్లో కథా నాయికగా నటిస్తూవుంది. మద్రాసులోని ఏస్టుడియోకు వెళ్లినా, చంద్రకళను యేదేని ఒకసెట్టులో చూడవచ్చు. ప్రతిరోజూ 10 గంటలసేపు షూటింగు కార్యక్రమాలకే సరిపోతూవుంది చంద్రకళకు. ఇప్పుడు మద్రాసులో మాత్రమే బిజీగావున్న చంద్రకళ 1972 లో బొంబాయిలోకూడా నెలకు పదిరోజులు వుండ వలసి వస్తుందేమో. బొంబాయిలో ఏమిటి విశేషం? అని మీరడగొచ్చు. ఏమ్మో! మరేం లేదు, చంద్రకళకు హిందీ మార్కెట్టు వస్తుందనే నమ్మకమే శ్రీదేవి ఫేం టి. ఎస్. నారాయణ ఫూల్—గులాబ్—కా హిందీచిత్రాన్ని డైరెక్టు చేస్తున్నారు. ఈ హిందీ వెర్షన్‌లో నాయికపాత్రను చంద్రకళ ధరిస్తూంది. ఈమె నటించిన మొదటి తెలుగుచిత్రం విశాలహృదయాలు చిత్రాన్ని కూడా టి. ఎస్. నారాయణే డైరెక్టు చేసారు.

ఒకవారం మకాం

నటి చంద్రకళ. దర్శకుడు టి. ఎస్. నారాయణ సహాయదర్శకుడు ధనకోటేశ్వరరావు ఏప్రిల్ 14న బొంబాయికిబయల్దేర్నారు. అక్కడ ఒకవారం షూటింగులో పాల్గొని ఏప్రిల్ 23 న మద్రాసుకు చేరుకుంటారు. ఫూల్‌గులాబ్‌కా లో దేవిక ముఖ్యనటి. రతన్ ప్రో॥ నాయకుడు తెలుగులో హిట్‌అయిన శ్రీదేవికూడా హిందీ ప్రేక్షకుల మన్ననలు కోరుతూ వస్తున్నట్టు తెలుస్తూంది.



'పట్టుకుంటే లక్ష'లో ఉదయచంద్రిక

సినిమా డైరీ

● శుభాషిణి ఆర్ట్స్ పిక్చర్స్ అదృష్ట జాతకుడు షూటింగు ఏప్రిల్ 6 నుండి 11 వరకు ప్రసాద్ స్టుడియోలో జరిగింది పద్మనాభం, అల్లు రామలింగయ్య సాక్షి రంగారావు పాల్గొన్న ప్రసాద్ పాల్గొన్న కామెడి సన్నివేశాలను హేమాంబధరరావు చిత్రీకరించారు.

● రవీంద్రా ఆర్ట్స్ పిక్చర్స్ నిర్మిస్తున్న చిట్టిబాబు షూటింగు ఏప్రిల్ 2 నుండి 9 వరకు ప్రసాద్ స్టుడియోలో జరిగింది శోభన్, శారద, సూర్యకాంతం, రాజబాబు, మాస్టర్ ప్రభాకర్ పాల్గొన్న దృశ్యాలను అప్పారావు సంజీవి చిత్రీకరించారు

● గోల్డెన్ పిక్చర్స్ అత్తను దిద్దిన కోడలు షూటింగు ఏప్రిల్ 4 నుండి 9 వరకు వాహినిలో జరిగింది. జమున, నాగనాద్, గుమ్మడి. విజయలక్ష్మి, రాజబాబు పాల్గొన్న దృశ్యాలను టి ఎస్ నారాయణ చిత్రీకరించారు.

● పద్మశ్రీ పిక్చర్స్‌వారి పవిత్ర దాంపత్యం ఏప్రిల్ 16న నవయుగా ద్వారా విడుదలవుతుంది. పి. చిన్నపరెడ్డి నిర్మించిన యీ చిత్రానికి పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు

● అన్నపూర్ణా కంబైన్స్‌వారి రెండవ పాట రికార్డింగు ఏప్రిల్ 13న జెమినిలో జరిగింది. సత్యం సంగీత సారధి, జి. రామినీడు దర్శకుడు.

● మాధవీ కంబైన్స్‌వారి సుపుత్రుడు లక్ష్మీ ఫిలింస్ ద్వారా మే 7న విడుదలవుతుంది. తాతినేని రామారావు దర్శకుడు

హిందీలో దసరాబుల్లోడు

తెలుగుచిత్ర పరిశ్రమలో సంచలనాన్ని సృష్టించిన దసరాబుల్లోడు, హిందీభాషలో విరవిహారం చెయ్యడానికి సంసిద్ధమవుతున్నాడు. మది మనిషికి మంచిరోజు లొస్తాయి అనేది నానుడి వి. బి. రాజేంద్రప్రసాద్‌కు పూర్తిన్యాయం చేకూరింది. దసరాబుల్లోడు 22 కేంద్రాల్లో నూరు రోజులు ప్రదర్శింపబడ్డది.

ఈచిత్ర విజయాన్ని పురస్కరించుకుని దర్శక నిర్మాత శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్ మరొక మంచిపని చేసారు.

దసరాబుల్లోడు చిత్రానికి వచ్చే ఒకరోజు కలెక్షన్ను పేదవిద్యార్థుల ఉపకార వేతనానికి యివ్వడానికి నిర్ణయించడమే మున్ముందు ఈ సత్కార్యాన్ని ప్రాక్టీసుగా పెట్టదలచినట్టు శ్రీ ప్రసాద్ వెల్లడించారు.

* * *

విజయలలితను హీరోయిన్ లిస్టులో చేర్పించింది రవ్వడీరాణి చిత్రం. ఆమె విజయానికి కారకులెవరు? నిర్మాత పూర్ణచంద్రరావు ధైర్యం, దర్శకుడు కె. ఎస్. ఆర్. దాస్ హస్తలాఘవం, విజయలలిత తపస్సు— ఆదరించిన ప్రేక్షక జనావళి. నటిగా లలితకు ఎంతగొప్పపేరు వచ్చిందో, దర్శకుడిగా దాసుకు అంతేపేరు వచ్చింది. రవ్వడీరాణి చిత్రం ఈస్ట్‌మన్ కలర్‌లో హిందీలో నిర్మింపబడుతూంది. హిందీ వర్షన్‌కు జహీదా కథానాయిక. లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీత సారధులు; దర్శకుడు కె. ఎస్. ఆర్. దాస్; మద్రాసు నిర్మాత (ప్రముఖ సినిమా డాక్టరు) హిందీ రవ్వడీ రాణికి కర్త. షూటింగు ఏప్రిల్ 21 నుండి వుంటుంది.

ఏప్రిల్ 1 న వాహినీ మూడవ ఫ్లోర్‌లో చిత్రకళా ఫిలిమ్స్‌వారి కలర్ క్రయిమ్ చిత్రం షూటింగు ప్రారంభమైంది ఈ ప్రారంభోత్సవానికి తెలుగుచిత్ర అతిరథ మహారథులందరూ విచ్చేసారు. నిర్మాత నందమూరి సాంబశివరావును, కొత్త దర్శకుడు ఎస్. రమేష్‌ను ఆశీర్వదించారు. ఉదయం గం. 8—40 లకు షూటింగు స్టార్టు అయింది. డాక్టరు వుప్పలపాటి రామవర్మ, ఎం. బి. బి. ఎస్, స్విచ్ ఆన్ చెయ్యగా, గుడివాడ నాస్తవ్యులు పి. సత్యనారాయణ క్లాప్ కొట్టారు. ఏప్రిల్ 1 నుండి 4 వరకు జరిగిన మొదటి షెడ్యూలులో శోభన్‌బాబు. చంద్రకళ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు. ఒకపాట, కొన్ని సన్నివేశాలను రమేష్ చిత్రీకరించారు. ఈ కలర్ క్రయిమ్‌కు ఎస్. వెంకటరత్నం పెద్ద యస్సెట్ అని చెప్పొచ్చు. మహారధి మాటలను, సత్యంరావు సంగీతాన్ని, ఎస్. కృష్ణారావు శిల్పాన్ని, చిన్ని—సంపత్ నృత్యాన్ని నిర్వహిస్తున్నారు. జయలక్ష్మి విడుదల. వీరి తర్వాతచిత్రం 'ఎంకి—నాయుడుబావ' భారీ ఎత్తున కలర్‌లో నిర్మింప బడుతుంది.

* * *

ఒకనాడు ఉత్తమ నటిగా వెలుగొందింది కృష్ణకుమారి. నిర్మాతలకు యెలాంటి యిబ్బందిని, ప్రెషర్‌ను యివ్వకుండా 'మోస్ట్ కో— ఆపరేటివ్ ఆర్టిస్టు' అనే

పేరుకూడా సరిపోయించింది. 'కాంతకారంగా కృష్ణకుమారి పరిశ్రమకు దూరమైంది. మళ్లీ యిప్పుడు మంచి సంస్థలో, మంచి పాత్రలో, మంచి యూనిట్‌లో, వుత్తమ నటుడి సరసన నటించే అవకాశం కృష్ణకుమారికి లభించింది. ఆ సంస్థ ప్రేక్షకుల అభిమానధనాన్ని ఆర్జించిన ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సంస్థే. చక్కటి గృహిణి పాత్రను పోషిస్తూంది; తాతినేని రామారావు దర్శకత్వం, వెంకటరత్నం ఛాయాగ్రహణం, మహదేవన్ సంగీతం. ఆచార్య ఆత్రేయ సంభాషణలు అంటే తక్కువ యూనిట్టా చెప్పండి? ఎవరి పక్కనో తెలుసా? చిరంజీవి అక్కినేని నాగేశ్వరరావుతోనే, నాయిక ఎవరనుకుంటున్నారు? జయలలితే పిల్లందరూ మీకు రంగులో కనిపించాలని ప్రయత్నిస్తున్నారు. ఈ యజ్ఞాన్ని తల పెట్టినవారు శ్రీ అనుమోలు వెంకట సుబ్బారావు.

బీదలపాట్లు తారాగణం

ప్రముఖ నిర్మాత, దర్శకుడు శ్రీ విఠలాచార్య నిర్మించే ప్రెస్టిజి పిక్చర్ యిది.

సినివహా

విక్టర్‌హ్యూగో వ్రాసిన 'లేమిసరబుల్స్' కథను ఆధారంగా తీసుకుని, డి. వి. నరస రాజు గారిచే 'బీదలపాట్లు' చిత్రకథను. మాటలను వ్రాయించారు. అన్నపూర్ణా ఫిలిమ్స్‌ద్వారా యీ చిత్రం విడుదల అవుతుంది. షూటింగు జూన్‌నుండి రెగ్యులర్‌గా వుంటుంది. జీనీవాల్‌జీన్ పాత్ర మ (నాయకుడు) అక్కినేని నాగేశ్వరరావు, జావర్ భూమికను గుమ్మడి పోషిస్తారు. సంగీత సారధ్యాన్ని కె. వి. మహదేవన్, దర్శకత్వాన్ని విఠలాచార్య నిర్వహించే యీ చిత్రంలోని సహాయ భూమికలను దేవిక, చంద్రకళ, విజయలలిత, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, రావుగోపాలరావు, చంద్రమోహన్ ధరిస్తారు.

చిరంజీవిచిత్ర ఓపెనింగ్

రేఖా అండ్ మురళీ ఆఫీసులో తెలుగు సంవత్సరాది రోజున చిరంజీవి చిత్ర 'పెంకి పిల్ల' చిత్రానికి ప్రారంభపూజ జరిగింది. ఈ సంస్థకు హరనాథ్ తమ్ముడు చిరంజీవి అధినేత; ప్రముఖ హాస్యనటుడు పద్మనాభం దర్శకుడు; నాయిక జమున, నాయకుడు హరనాథ్; కథ, మాటలు భమిడిపాటి; సంగీతం మాష్టర్ వేణు.

మైసూరులో హరనాథ్

విశ్వజ్యోతి పిక్చర్స్ నిర్మిస్తున్న చిత్రంలో సరోజాదేవి—హరనాథ్ ప్రేమికులుగా మొదటి సారిగా నటిస్తున్నారు. సావిత్రి తనయుడిగా నటించే హరనాథ్, గొప్పింటిపిల్ల సరోజాదేవిని ప్రేమిస్తాడు. ప్రేమికులిద్దరూ మైసూరు బృందావన్ గార్డెన్స్‌కు వెళ్ళి, మదివిప్పి మాటాడుకుంటారు. మద్రాసు నుండి ఏప్రిల్ 9 న బయల్దేరారు హరనాథ్ మైసూరుకి; అతనివెంట నిర్మాతలు రాజేంద్రకుమార్, సత్యనారాయణ, దర్శకుడు మానాపురం, కెమరామెన్ స్వామి కూడా వెళ్లారు. ఈ చిత్రానికి రాజశ్రీ రచయిత; పెండ్యాల సంగీత సారధి. చంద్రమోహన్ ఒక ముఖ్యపాత్రను పోషిస్తున్నాడు.

* * *

మీకు తెలుసా?


నటి మనోరమ సినిమా రంగంలో మొట్టమొదట తల్లి వేషం వేసింది.

ప్రముఖ దర్శకుడు వి. శాంతారాంకు 70 సంవత్సరాలు నిండాయి. ఈయన లాగా త్వరగా యిప్పటికీ యెవ్వరూ నడవలేరట.

నటుడు శివాజీ సిండికేటు కాంగ్రెసు ప్రచార సభల్లో (1800 సభలు) పాల్గొన్నారు. 1200 గ్రామాలకు వెళ్లారు.

నటి లక్ష్మికి ఈనెల సీమంతం జరిగింది. త్వరలో ఆమె అమ్మ కాబోతూంది.

విఠలాచార్య కుమారుడు బి. వి. శ్రీనివాస్ ఆయన భార్యతో ప్రయాణం చేస్తున్న కారు మైసూరులో లారీతో ఢీకొని యాక్సిడెంటుకు గురి అయింది. శ్రీనివాస్, వారి భార్య తప్పించుకున్నారు. అదృష్టవశాత్తు దెబ్బలు ఏమీ తగలలేదు.



ఏమిటి విశేషం? 'పట్టిందల్లా బంగారం'లో వాణిశ్రీ, చలం.



'మా ఇలవేల్పు'లో కొత్తనటి
జయభారతి

రామినీడు డైరెక్టు చేసే కొత్త చిత్రం

'మూగప్రేమ' చిత్రాన్ని అద్భుతంగా చిత్రీకరించిన గుత్తా రామినీడు యిప్పుడు అన్నపూర్ణా కంబైన్స్ వారి మొదటి చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నారు. ఈ చిత్రానికి బొల్లిముంత శివరామకృష్ణయ్య మాటల రచయిత; చక్రవర్తి సంగీతాన్ని, జి. కె. రాము ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తున్నారు. ముఖ్యపాత్రలను శోభన్, జగ్గయ్య, రాజబాబు, సావిత్రి, కాంచన పోషిస్తున్నారు. ఎ. క్రాంతికుమార్ నిర్మించే యీ చిత్రం యొక్క షూటింగు యీ నెల 21 న ప్రారంభమవుతుంది.

రామాలయంలో జమున

నటి జమునకు దైవభక్తి ఎక్కువ: ఆమె ఏవూరు వెళ్లినా అక్కడ వెలసి వున్న దేవాలయానికి వెళ్లి పూజా పునస్కారాలు చెయ్యడం అలవాటు. జమున రామాలయంలోకి ప్రవేశించింది. ఎక్కడ? ఎప్పుడు? అని మీకు తెలియాలిగా. మద్రాసులో; ఏప్రిల్ 5 న. నిజంగా దేవాలయం అనుకునేరు సుమా? కాదు. కాదు. రామవిజేతా పిక్చర్స్ నిర్మించనున్న చిత్రానికి 'రామాలయం' అని పేరు పెట్టారు. ఆ చిత్రంలో నాయికగా జమున ప్రవేశించింది. అంతే. కె. ఎ. ప్రభాకర్ నిర్మాతగా, కె. బాబురావు దర్శకుడిగా యిదివరకు రెండు చిత్రాలను అందించియున్నారు. నిర్మించిన రెండూ మంచి లాభాలను, పేరును తెచ్చిపెట్టాయి. 'రామాలయం' వీరి మూడవ చిత్రం. ఈ చిత్రానికి దర్శకుడు బాబురావు కథకుడు. సినారె, పాటలను, ఘంటసాల సంగీతాన్ని, బుల్ బులే ఛాయను నిర్వహిస్తారు. షూటింగు యీ నెల 30 న ప్రారంభమవుతుంది. ప్రధాన పాత్రలను శోభన్‌బాబు, జగ్గయ్య, జమున, రాజబాబు, అల్లు రామలింగయ్య, ప్రభాకరరెడ్డి, లకసం పోషిస్తారు. జ్యోతి విడుదల.

* * *

1971 లో జమున నటించిన మూడు చిత్రాలు విడుదల అయ్యాయి. 'మనసు—మాంగల్యం' — 'శ్రీకృష్ణ విజయము'— 'మట్టిలో మాణిక్యం' చిత్రాల్లో విభిన్న మనస్తత్వాలు కలిగిన మూడు పాత్రలను జమున పోషించింది. ప్రస్తుతం ఆర్. ఆర్. పిక్చర్స్, విశ్వభారతి ప్రొడక్షన్స్ వారి చిత్రాలు విడుదలయ్యే ఘట్టంలో వున్నాయి. ఇవి గాక జమున కొత్తగా అయిదారు చిత్రాలను అంగీకరించారు. విశ్వభారతి పిక్చర్స్, శ్రీ విజయ వెంకటేశ్వర పిక్చర్స్‌లో ఎన్టీ ఆర్‌తో నాయికగా జమున నటిస్తూంది. సత్యచిత్రలో శోభన్‌తో, గోల్డెన్ పిక్చర్స్‌లో హరనాథ్‌తోనూ, సతీ అనసూయలో కాంతారావుతోనూ నటిస్తూంది. జమున ఒప్పుకున్న చిత్రాలన్నింటిలోనూ వైవిధ్య స్వభావాలు కలిగిన పాత్రలనే నిర్వహించనున్నట్టు తెలుస్తూంది. జమున కన్నడంలో రాజకుమార్‌తో ఒక చిత్రంలో నటిస్తూంది. ప్రతి నెలా మద్రాసు, హైదరాబాదు, మైసూరుకు తన షూటింగు కాల్‌షీట్లను జమున సర్దుతుందన్న మాటేగా. ఎందుకో మరి? జమునలో యిప్పుడు కొత్త అందం కొట్టవచ్చినట్టు కనిపిస్తూ వుంది. ఆమె పాత చిత్రాల అందం మళ్లీ యిటీవల కనిపిస్తూ వుంది?

* * *

విశ్వభారతి ప్రొడక్షన్స్ నిర్మించిన 'శ్రీమంతుడు' చిత్రాన్ని చూసే అవకాశం

ప్రముఖ దర్శకుని మరణం!

ప్రముఖ సినీదర్శకుడు శ్రీ కె. సుబ్రహ్మణ్యం ఏప్రిల్ 7 న అడయారులోని తమ ఇంట్లో మరణించారు. చనిపోయినప్పుడు, వీరి వయస్సు 67 సంవత్సరాలు. మూకీయుగంనుండి పరిశ్రమలో పెద్ద డైరెక్టరుగా వినుతికెక్కిన ఈయన ద్వారానే త్యాగరాజ భాగవతార్, ఎస్. డి. సుబ్బులక్ష్మి, టి. ఆర్. రాజకుమారి వెండితెరకు పరిచయమయ్యారు. 1938 లో హిందీ చిత్రం 'ప్రేమ్‌సాగర్'ను నిర్మించిన మొదటి దక్షిణాది వ్యక్తి శ్రీ సుబ్రహ్మణ్యమే. వీరు నిర్మించిన చిత్రాల్లో 'త్యాగభూమి'కి ప్రత్యేక ప్రశంసలు లభించాయి.

కళైవాణర్ ఎన్. ఎస్. కృష్ణన్ గ్రూపుతో సుబ్రహ్మణ్యం రష్యాకు వెళ్లారు. అమెరికా, ఇంగ్లాండు దేశాలను కూడా పర్యటించి గౌరవపట్టాన్ని పొందారు. ఈయన డైరెక్టు చేసిన ఆఖరిచిత్రం 'పాండిదేవన్'. వీరికి పట్టమ్మాళ్ అనేది భార్య, నలుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు వున్నారు. ఏప్రిల్ 8 న జరిగిన అంత్యక్రియలలో దక్షిణ భారత ఫిలిమ్ ప్రముఖులందరూ పాల్గొని తమ శ్రద్ధాంజలిని సమర్పించారు.

— టి ఆర్. ఎస్.

శ్రీ లలితకళా నికేతన్ (నెల్లూరు) ప్రారంభసమయంలో కె. వి. మహాదేవన్‌కు సన్మానపత్రం సమర్పిస్తున్న ఎస్. పి. బాలసుబ్రమణ్యం.

కలిగింది. చిత్రం ఆదినుండి అంతంవరకు ఆసక్తికరంగా, ఉత్సాహకరంగా వుండే విధంగా దర్శకుడు ప్రత్యగాత్మ ప్రతి సన్నివేశాన్ని చిత్రీకరించారు. కథ చిక్కటిది; మాటలు చక్కగా అమరినాయి. ప్రతిపాట

సినిమా

హిట్ అయ్యేట్లు చలపతిరావు బాణీలు కూర్చారు. చిత్రానికి జీవం అక్కినేని హుందా రయిన నటన అని ఘంటాపథంగా చెప్పొచ్చు. 'శ్రీమంతుడు' చిత్రంలోని ఒక రసవత్తర ఘట్టాన్ని మీకు తెలియ చేస్తాను.

హీరో నాగేశ్వరరావు పాడుతుండగా, అందమయిన అమ్మాయిలందరూ జల్సాగా ఆట పాటల్లో తేలియాడుతుంటే, నడుమనడుమ తనలో ఏదో దుఃఖాన్ని దిగమింగు తున్నట్లు నటించిన దృశ్యం ప్రేక్షకులు ఏన్నటికీ మరచిపోలేరు. దాశరథి కలం చిందించిన ఆ పాటకు, చలపతిరావు అందించిన ట్యూను, ఆ పాటకు అక్కినేని నటనా పటిమ నవరదీయుగా ఉన్నాయని చెప్పాలి. అంత గొప్ప దయిన పాటను మీకు తెలపకపోతే ఎలా?

'ఎంతో చిన్నది జీవితం
ఇంకా చిన్నది యవ్వనం'—

ఈ పాటను ఘంటసాల ఎలుగెత్తి పాడారు. జి. రామకృష్ణమూర్తి నిర్మించిన 'శ్రీమంతుడు' చిత్రం అన్నివర్గాలవారి అభిరుచికి తగినట్లు, పండని రస్ నూసిన నారి అభిప్రాయం.

—శ్రీనివాస్

రాజధాని కబుర్లు

(7వ పేజీ తరువాయి)

సంగీతోత్సవం ఏర్పాటుచేశారు. అలాగే ఈనాటి స్థానిక యువ ఆర్టిస్టులు కె. లక్ష్మిగౌడ్, సి. దేవ. రాజాగార్ల ప్రింట్ల ప్రదర్శనాన్ని ఏర్పాటుచేశారు. ప్రింట్ మేకింగ్ అనేది చిత్రకళలో కొత్తగా అంటే ఒక అర్ధ శతాబ్దం నుంచి కళాకారులు వాడుతున్న పద్ధతి. శ్రీ గౌడ్, దేవరాజు ఇదివరకు హైదరాబాదులోని ప్రభుత్వ లలిత కళల కళాశాలలో శిక్షణ పొందిన వారు. ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ వార్షిక ప్రదర్శనలో బంగారు.. ఎం. ఎస్. విశ్వ విద్యాలయంలో ప్రత్యేక శిక్షణ పొందారు. ప్రధ్దరూ (ప్రింట్స్) అద్భుతంగా సాధించారు. వీరి ప్రింట్లు ఆకర్షణీయంగాను ఆలోచింపజేసేవిగాను ఉంటాయి. ... వీరి ప్రత్యేకత.


—వి. నాగేశ్వరరావు

జమున వెయ్యబోయే టెలిఫోన్ నెంబరు 100 అయి ఉంటుందా?
'శ్రీమంతుడు' చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావుతో.


Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

పవిత్ర ప్రేమనే అనుమానించిన వాడు
తాళిగట్టిన భర్తే కాలదన్నిన వాడు
నిలువనీడ లేకుండా చేసిన వాడు
ఆ యువతి ఏం చేయాలి?
ఏం చేయగలదు?
నిస్సహాయురాలైన
ఒక యువతి గాథ!







విచిత్ర దాంపత్యం

నిర్మాత: పి. చిన్నపరెడ్డి M.A.
దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి B.A.